www.jagritiweekly.com
సంపుటి : 74 సంచిక : 47 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ భాద్రపద బహుళ నవమి
19-25 సెప్టెంబర్ 2022
వెల : ₹15/-



## అలల మీద ఆత్మనిర్భర భారత్ ఆవిష్కారం

# ఐఎన్ఎస్ విక్రాంత్

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక








come.
Ramachari, Ramakrishna Rao, Pannalal Pittie, Ranga Reddy and Dhoot were also introduced to him by me and they had a long private talk with him in the course of which they



**భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో రజాకార్ల అరాచకాలను, వాస్తవ పరిస్థితిని సర్దార్ వల్లభాయిపటేల్ గారికి వివరించి, సెప్టెంబర్ 17 అత్యవసర పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ విమోచనకు ముఖ్య కారకులు, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ వైతాళికుడు**

# శ్రీ కొండా వెంకట రంగారెడ్డి గారు



భారతదేశానికి విశ్వగురువుగా పునర్వైభవం తీసుకు
రావాలని సంకల్పం బూనిన భారతమాత ముద్దుబిడ్డ
గౌ॥ ప్రధాని నరేంద్రమోదీ గారికి
72వ జన్మదిన
మరియు
తెలంగాణ విమోచన దినోత్సవ
సెప్టెంబర్ 17
శుభాకాంక్షలు
కొండా విశ్వేశ్వర రెడ్డి
మాజీ పార్లమెంట్ సభ్యులు-చేవెళ్ల

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- ✦ అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- ✦ తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- ✦ పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- ✦ చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- ✦ రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ✦ ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- ✦ మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

✦ **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

✦ చెక్కు, డిడిపై Jagriti Prakashan Trust అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి అసోసియేట్ ఎడిటర్
కె. హరీష్ సబ్ ఎడిటర్ 9959991304

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

**భా**రత వ్యతిరేకత అనే జబ్బు కాంగ్రెస్‌లో రోజురోజుకూ పెరిగిపోతోంది. భారతీయ జనతా పార్టీని వ్యతిరేకించడానికీ, భారత జాతీయతనీ, భారతీయతనీ ద్వేషించడానికి మధ్య ఉన్న తేడాను ఆ పార్టీ పూర్తిగా వదిలేసి చిరకాలంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నది. భారత్ జోడో యాత్ర పేరుతో ఆ జబ్బును దేశానికంతకి అంటించాలని ఇప్పుడు రాహుల్ గాంధీ ప్రయత్నం చేస్తున్నట్టే ఉంది. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు దేశంలో వర్గాల మధ్య తెచ్చిన వైషమ్యాన్ని తగ్గించి, ఏకం చేయడానికి భారత్ జోడో యాత్ర చేపట్టినట్టు పైకి చెబుతున్నా, నిజానికి అది భారత్‌లో జ్వాలలు రగిలించే ఉద్దేశంతోనే జరుగుతున్నది. ఈ యాత్రలో కనిపించేది హిందూ ద్వేషం. స్పష్టంగా కనిపిస్తున్నది అధికార దాహం. హింసాద్వేషాలు పరిష్కారం కాదని ధర్మపన్నాలు చెబుతూనే, విధ్వంసాన్ని, విద్వేషాన్నీ సృష్టించే వాతావరణాన్ని నిర్మించడానికే ఈ యాత్రను రాహుల్ ప్రారంభించారు.

భారతమాతను, హిందూధర్మాన్ని బాహాటంగా నిందించే పాస్టర్ జార్జి పొన్నయ్యను కలసి, జీసస్ ఒక్కడే దేవుడు, శక్తి కాదు అంటూ అతడి నోటి నుంచి మరొకసారి హిందూధర్మాన్ని కించపరిచేటట్టు ఈ యాత్ర ద్వారా చేశారు రాహుల్. తాజాగా ఆర్‌ఎస్‌ఎస్ ఒకప్పటి యూనిఫారమ్‌లోని నిక్కర్‌కు నిప్పు పెట్టినట్టు చూపే ఫోటోను రాహుల్ గాంధీ పార్టీగా చెప్పే మూకకి సెప్టెంబర్ 12న ట్వీట్ చేసింది. ఇది ముమ్మాటికీ తుంటరితనమే. హద్దులు మీరిన తెంపరితనమే. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలతో కలిగిన నష్టాన్ని అంచెలంచెలుగా నివారిస్తాం, అందుకు ఇక 145 రోజులు మిగిలి ఉంది అంటూ ఒక వ్యాఖ్యానూ జత చేశారు. ఇది ఆ రెండు సంస్థల మీద హింసను ప్రేరేపించడం కాదా? ఆర్‌ఎస్‌ఎస్ సహ సర్ కార్యవాహ్ మన్‌మోహన్ వైద్య, బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా కూడా ఈ దుశ్చర్యను ఖండించారు. విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారానే కాంగ్రెస్ భారతీయులను కలపాలని అనుకుంటున్నదని వైద్య అన్నారు. తమ సంస్థల మీదకు ఉగ్రవాదులను ఉసిగొల్పడమే ధ్యేయంగా కాంగ్రెస్ జోడో యాత్రను ప్రారంభించిందని సంబిత్

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ భాద్రపద బహుళ నవమి**

## లోపలి పేజీలలో...


6లో
ముఖపత్ర కథనం
**ఐఎన్ఎస్ విక్రాంత్**

జాతీయం
**బీజేపీకి ప్రత్యామ్నాయం మిథ్యేనా?**

12లో


20లో
ధారావాహిక నవల
**ఆనందమఠం**
- బంకించంద్ర చటర్జీ

# జాగృతి

## సంపాదకీయం

పాత్రా గట్టి విమర్శ చేశారు. వైద్య చెప్పినట్టు కాంగ్రెస్, దాని తైనాతీలు, కమ్యూనిస్టులు, భారత వ్యతిరేకశక్తులు ఆర్ఎస్ఎస్ మీద ఎంత విషం కక్కుతున్నా హిందూత్వకు ఆదరణ పెరుగుతూనే ఉంది. కాంగ్రెస్ తదితర విద్రోహ శక్తులు ఎంత అరచి గీపెట్టినా ఆర్ఎస్ఎస్ ప్రాధాన్యం ఇనుమడిస్తూనే ఉంది.

భారతదేశానికీ, హిందూత్వకూ పచ్చి వ్యతిరేకి జార్జి పొన్నయ్యను కేరళలో కలుసుకున్న రాహుల్‌కు ఇద్దరు స్వాతంత్ర్య సమరయోధుల కోసం నిర్మించిన స్మారక చిహ్నాన్ని ఆవిష్కరించడానికి మాత్రం కొద్ది సమయం దొరకలేదు. ఆ యాత్రలో భాగంగానే ఆవిష్కరణ కార్యకమం ఏర్పాటు చేశారు. ఖిలాఫత్ ఉద్యమం

## జోడో యాత్రా? జ్వాలా యాత్రా?

పేరుతో మోప్లా హింసాకాండలో హిందువుల రక్తం పారిన నేల అది. మోప్లా నూరేళ్ల సందర్భాన్ని ఘనంగా జరుపుకున్న నేల కూడా అదే. అక్కడ ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పాటు పడిన వారిని గౌరవిస్తే ముస్లింలకు కోపం రాదా? అది అందరి కంటే బాగా పసిగడుతున్నవాడు రాహుల్ గాంధీయే. అందుకే దేశభక్తి ప్రపూరితమైన ఒక మంచి కార్యక్రమానికి మొహం చాటేశారు. ఈకే మెమ్మన్, పి. గోపీనాథ్ నాయర్ అనే స్వాతంత్ర్య సమరయోధుల సేవలకు గుర్తుగా నిర్మించిన స్మారక చిహ్నాన్ని ఆ దారిలో వెళుతూ కూడా రాహుల్ గాంధీ పట్టించుకోలేదని స్టేట్స్‌మన్ న్యూస్ సర్వీస్ సెప్టెంబర్ 12న వెల్లడించింది. ఈ స్మారక చిహ్నాన్ని రాహుల్ ఆవిష్కరిస్తారని ముందుగా ప్రకటించారు కూడా. ఆ ఇద్దరు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, కేరళ పీసీసీ అధ్యక్షుడు కె. సుధాకరన్, ఎంపీ శశిథరూర్ వంటి వారంతా రాహుల్ రాక కోసం ఎదురు చూస్తుండగానే ఆ స్మారక చిహ్నానికి దగ్గరగా ఉన్న రోడ్డు మీద నుంచే రాహుల్, ఆయన వెనుక జోడో యాత్ర సాగిపోయింది. ఇలాంటి చర్యలు విశ్వసనీయతను దెబ్బ తీస్తాయని శశి థరూర్ వ్యాఖ్యానించవలసి వచ్చింది. జరిగిన దానికి కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులకు క్షమాపణ చెప్పుకున్నారు కూడా. ఇది దేనికి నిదర్శనం? మన దేశ స్వాతంత్ర్య పోరాటం మీద, దేశభక్తుల మీద రాహుల్‌కు ఆవగింజంత గౌరవం లేదు. ఉండదు.

ఆర్ఎస్ఎస్, ఆ మహా సంస్థ ఔన్నత్యం, భారతీయ సమాజానికి అందిస్తున్న సేవ, ఆ సంస్థ ప్రవచించే జాతీయవాదం, అందులోని ప్రయోజనం రాహుల్, ఆయన ముఠాకి తల్లకిందులుగా తపస్సు చేసినా అర్థం కావు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో సంఘ్ వేల సంఖ్యలో పాఠశాలలు నిర్వహిస్తున్నది. వందల సంఖ్యలో అనాథాశ్రమాలను నెలకొల్పింది. ఆర్ఎస్ఎస్ అంటే హిందూధర్మ చింతన పునాదిగా నిర్మితమైన జాతీయవాద సౌధం. ఇవాళ్టి హిందువులకు ప్రేరణ. ఒక భరోసా. వారి గుండెచప్పుడు. దేశభక్తి దాని ఆత్మ. సేవాభావం, ధర్మరక్షణ రెండు కళ్లు. గాంధీజీ హత్య సహా, ఏ మత ఘర్షణ ఆరోపణ, ఎన్నో అల్లర్లకు సంబంధించి ఆర్ఎస్ఎస్ మీద వచ్చిన ఏ ఒక్క ఆరోపణ న్యాయస్థానాలు ధ్రువీకరించకలేకపోయాయి. ఆర్ఎస్ఎస్ తాత్త్వికతలో ద్వేషం ఎక్కడిది? ఉంటే రాహుల్, ఉన్మాద మౌల్వీలు, విద్రోహ ఫాదర్లు ఇలా బరితెగించి మాట్లాడగలిగేవారేనా?

అధికారాన్నీ, ప్రాబల్యాన్నీ కోల్పోతున్న కొద్దీ కాంగ్రెస్‌లో పిచ్చి ధోరణులు ముదిరిపోతున్నాయి. నేషనల్ హెరాల్డ్ కేసుతో అది మరింత ముదిరింది. భారత్ ఒక దేశమే కాదని విదేశీ విశ్వవిద్యాలయాలలో కారుకూతలు కూసిన రాహుల్ నడతలో, నడకలో, మాటలో ఇంతకు మించి ఆశించలేం. దేశాన్నీ, దేశ సమైక్యతనీ ఎక్కడికి తీసుకుపోతాయో ఆలోచించకుండా యాత్రంతా జ్వాలలు రగులుస్తూ పోతే ఏం జరుగుతుందో ఆలోచించే ఇంగిత జ్ఞానం రాహుల్‌కు కరవైంది. అదే విషాదం.

★

19 సెప్టెంబర్ 2022, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్



ప్రత్యేక వ్యాసం

**సప్త శైలేశుడికి బ్రహ్మోత్సవ అంజలి**

26లో



నివాళి

**పురాణాలకీ, పురావస్తు శాస్త్రానికీ వారధి**

38లో



కథ

**అన్నం పరబ్రహ్మ స్వరూపం**

- నామని సుజనాదేవి

32లో



సినిమా

**సినీ రారాజు... ప్రజాబంధు కృష్ణంరాజు**

45లో


| | |
|---|---|
| నిమజ్జనానికి ఏటా విఘ్నాలేనా? (తెలంగాణ) | - 14 |
| వీధి సమావేశాల ద్వారా వినూత్న ఉద్యమం (ఆంధ్రప్రదేశ్) | - 16 |
| ఆధ్యాత్మికం | - 18 |
| ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ (ఆర్థికం) | - 23 |
| కొత్త ప్రధాని.. సరికొత్త సవాళ్లు! (అంతర్జాతీయం) | - 24 |
| ఇదిగో భద్రాద్రి ప్రస్థానం... (నిజాం విముక్త అమృతోత్సవాలు) | - 28 |
| అవీ ఇవీ | - 30 |
| శ్రీలంక టైటిల్ జోరు.. భారత్ రికార్డుల హోరు.. (క్రీడ) | - 35 |
| భారతీయతను నడిపించేది భారతమే! (సంస్కృతి) | - 36 |
| మన కోహినూర్ మాటేమిటి? (నివాళి) | - 41 |
| కార్టూన్ కళ వర్ధిల్లాలి! (కార్టూన్ పోటీ ఫలితాలు) | - 42 |
| బాలజాగృతి | - 46 |
| వారఫలాలు | - 48 |
| పదరసం | - 49 |

# అలల మీద ఆత్మనిర్భర ఐఎన్ఎస్



సెప్టెంబర్ 2, 2022. స్వతంత్ర భారత నౌకాదళ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని ఆవిష్కరించింది. కేరళ తీరంలో ప్రతి భారతీయుడు ఈ రోజు సరికొత్త భవితవ్యాన్ని సూచిస్తున్న సూర్యోదయాన్ని దర్శించాడని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించడంలోని అంతరార్థం ఇదే. ఐఎన్ఎస్ విక్రాంత్ నౌకాదళంలోకి చేరిన చరిత్రాత్మక ఘడియలు అవి. ఐఎన్ఎస్ విక్రాంత్ అంటే అలల మీద రూపు కట్టిన ఆత్మనిర్భర భారత్ ఆశయం. నేటి భారతావనికి ఏ సవాలు అధిగమించలేనిది కానేకాదన్న వాస్తవాన్ని ప్రకటించేదని కూడా మోదీ సగర్వంగా ప్రకటించారు. నిజంగా అదొక చరిత్రాత్మక సందర్భమే. సర్వశక్తిమంతమైన, దృఢమైన భారత్ కోసం మన స్వరాజ్య సమరయోధులు కన్న కల ఇవాళ, ఆజాదీ కా అమృత్ మహోత్సవాల వేళ నెరవేరిందని ఆయన ఉద్విగ్న భరితంగా చెప్పడం కూడా అందుకే. ఐఎన్ఎస్ విక్రాంత్ సేవలు మొదలు కావడమంటేనే బానిసత్వ భావన నుంచి, బానిసత్వం బరువు నుంచి కూడా విముక్తం కావడమేనని అన్నారు. అందుకు మరొక గొప్ప నిదర్శనం– ఈ సెప్టెంబర్ 2 నుంచి భారతీయ నౌకాదళం కొత్త పతాకాన్ని అలంకరించుకుంది. అది ఛత్రపతి శివాజీ కాలం నాటి గుర్తుతో ఉన్న జెండా కావడం మరొక అద్భుతం. ఈ పతాకం స్ఫూర్తి నిస్సందేహంగా అంబరచుంబితమే.

## భారత్ ఆవిష్కారం

# విక్రాంత్



ఆజాదీకా అమృతోత్సవ్‌లోని అమృతవే ఐఎన్ఎస్ విక్రాంత్‌గా రూపు కట్టిందని కూడా ప్రధాని చెప్పారు. పూర్తి దేశీయ పరిజ్ఞానంతో తయారైన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ భారత నౌకాదళ అమ్ములపొదిలో ఆ రోజే చేరింది. ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కమిషనింగ్ చేయడం ద్వారా స్వంతంగా విమాన వాహక యుద్ధ నౌకలను తయారుచేయగల ఎలీట్ గ్రూపు దేశాలలో భారత్ ఒకటిగా చేరింది. దిగంతాలకు ఆవల ఉన్న లక్ష్యాలను చేరుకోవడానికి, సుదూర తీరాల ప్రయాణాలకి, అనంతమైన సాగరాల సవాళ్లకి భారత్ ఇస్తున్న సమాధానం ఐఎన్ఎస్ విక్రాంత్ అని ప్రధాని చెప్పారు. అయితే భారత్ శక్తిమంతం కావడం కేవలం ప్రపంచంలో శాంతికి మార్గం ఏర్పరచడానికీ, ప్రపంచం క్షేమంగా ఉండడానికేనని ప్రధాని స్పష్టం చేయడం స్వాగతించదగినది.

భారత్ స్వయం సమృద్ధమవుతున్నదన్న అద్భుత వాస్తవం ఐఎన్ఎస్ విక్రాంత్‌లో ప్రతిఫలిస్తున్నదని కూడా ప్రధాని చాటారు. అంతేకాదు, ఇంతటి శక్తి సంపన్న నౌకలో స్త్రీలకు కూడా సమున్నత స్థానం కల్పించారు. ఇందులో మహిళా సైనికులు కూడా ఉంటారు. ఈ సాగరపు అలల మాదిరిగానే మన దేశ సోదరీమణుల శక్తికి కూడా అవధులు లేవని ఆయన శ్లాఘించారు. వచ్చే పాతికేళ్లలో భారత్ రక్షణ విషయంలో తమ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా చెప్పారు. ఆత్మ నిర్భర భారత్ విధానంలో ప్రభుత్వం ఎలాంటి వెనకంజ వేయదని ఐఎన్ఎస్ విక్రాంత్ నిర్మాణమే చాటి చెప్పిందని కూడా రక్షణ మంత్రి వ్యాఖ్యానించారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, వాణిజ్యం, రవాణా, సమాచార వ్యవస్థలలో తీసుకువచ్చినట్టే రక్షణ రంగంలోను భారత్ సమూల మార్పులు తీసుకువచ్చిందని ఆయన గుర్తు చేశారు.

దేశీయంగా ఇంతటి అత్యాధునిక సదుపాయాలతో అతిపెద్ద విమానవాహక నౌకను తయారు చేయడం ఇదే ప్రథమం. భారత నేవీకి చెందిన "వార్ షిప్ డిజైన్ బ్యూరో" (డబ్ల్యుడీబీ) ఈ నౌకను డిజైన్ చేయగా, ప్రభుత్వ రంగ సంస్థ కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ దీన్ని నిర్మించింది. ఈ షిప్‌యార్డ్ కేంద్ర పోర్ట్స్, షిప్పింగ్, వాటర్‌వేస్ మంత్రిత్వ శాఖ ఆధీనంలో పనిచేస్తుంది. మన దేశానికి చెందిన మొట్టమొదటి విమానవాహక యుద్ధ నౌక "విక్రాంత్" పేరునే దీనికి కూడా పెట్టారు. 1971 పాక్ యుద్ధంలో ఐఎన్ఎస్ విక్రాంత్ ఎంతో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుత విక్రాంత్ తయారీలో దేశీయంగా అనేక పరిశ్రమలు ప్రముఖ పాత్ర పోషించాయి. ముఖ్యంగా వందకు పైగా ఎంఎస్ఎంఈలు విక్రాంత్ నిర్మాణంలో భాగస్వాములయ్యాయి.

నిజానికి నౌకా నిర్మాణం, సముద్ర వ్యాపారం భారతదేశానికి కొత్తేమీ కాదు. ఎటొచ్చీ ఆ చారిత్రక వాస్తవాన్ని మనం విస్మరిస్తున్నాం. ఈ సంగతిని కూడా ప్రధాని గుర్తు చేశారు. గుర్తు చేయడం అవసరం కూడా. సముద్రయానం, తీర ప్రాంత రక్షణను ఛత్రపతి శివాజీ మహరాజ్ గొప్పగా గుర్తించారని ప్రధాని అన్నారు. ఆయన నౌకాబలంతోనే శత్రువుల వెన్నులో వణుకు పుట్టిందని గుర్తు చేశారు. ఆంగ్లేయులు మాత్రం మన నౌకాదళ ప్రతిభా సామర్థ్యాలకు భయపడి, ఆ వ్యవస్థను నాశనం చేసేశారని కూడా ప్రధాని చెప్పారు. భారతీయుల నౌకా నిర్మాణం మీద, నౌకల ప్రయాణాల మీద, వాణిజ్య నౌకల మీద బ్రిటిష్ పార్లమెంట్ ఎన్ని ఆంక్షలు విధించిందో గుర్తు చేసుకోవలసిన అవసరం కూడా ఉందని ప్రధాని అన్నారు. అలాంటి అవరోధాలను అధిగమించడానికి ఏడున్నర దశాబ్దాలు పట్టింది.

ఐఎన్ఎస్ విక్రాంత్ దేశానికి సరికొత్త స్థయిర్యాన్ని ప్రసాదించిందని ప్రధాని వ్యాఖ్యానించడం వెనుక



గొప్ప నేపథ్యమే ఉన్నది. ఇది నౌకాదళంలో ప్రవేశించడంతో భారత్‌కు ప్రస్తుతం రెండు విమాన వాహక యుద్ధనౌకలు సమకూరినట్లయింది. మొదటిది ఐఎన్ఎస్ విక్రమాదిత్య కాగా రెండవది ఐఎన్ఎస్ విక్రాంత్. ఈ నౌక తయారీకి మొత్తం రూ.20,000 కోట్లు ఖర్చు కాగా, చిట్టచివరి నాల్గవ సముద్ర ట్రైల్స్‌ను ఆగస్టు నెలలో పూర్తి చేసుకుంది. ఐఎన్ఎస్ విక్రాంత్‌లో మొత్తం 2300కు పైగా కంపార్ట్‌మెంట్‌లున్నాయి. 1700 మంది సిబ్బంది ఇందులో పనిచేయవచ్చు. వీరిలో 160 మంది అధికార్లు, 1400 మంది నావికులు ఉంటారు. ముఖ్యంగా మహిళా ఆఫీసర్లకు ప్రత్యేక కేబిన్‌లను ఏర్పాటు చేయడం విశేషం. ఐఎన్ఎస్ విక్రాంత్‌లో రెండు మెడికల్ కాంప్లెక్స్‌లు పూర్తిస్థాయిలో పని చేస్తున్నాయి. పూర్తి సదుపాయాలతో కూడిన రెండు ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి. మొత్తం రెండువేల మంది సిబ్బందికి సరిపడా భోజన సదుపాయం ఉంది. విక్రాంత్ గరిష్ఠ వేగం 28 నాట్‌లు (గంటకు 50 కిలోమీటర్లకు పైగా) కాగా సాధారణ వేగం 18 నాట్‌లు. 7500 నాటికల్ మైళ్లదూరం ప్రయాణించగలదు. ఈ విమాన వాహక నౌక పొడవు 262 మీటర్లు కాగా, వెడల్పు 62 మీటర్లు, ఎత్తు 59 మీటర్లు. దీన్ని వెన్నుపలక (keel)ను 2009లో ఏర్పాటుచేశారు.

ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మొత్తం 35 యుద్ధ విమానాలను నిలుపవచ్చు. అయితే బోయింగ్ కంపెనీ తయారీ ఎఫ్-18 సూపర్ హార్నెట్ లేదా దసాల్ట్ తయారీ రఫేల్ యుద్ధ విమానాల మధ్య ఇందుకు గట్టి పోటీ ఉంది. అయితే ప్రస్తుతానికి రష్యా తయారీ మిగ్-29 యుద్ధ విమానాలను వినియోగించనున్నారు. రష్యా తయారీ నేవెల్ వర్షన్ మిగ్-29 యుద్ధ విమానాలనే 'బ్లాక్ పాంథర్' అని వ్యవహరిస్తారు. మిగ్-29 కె/కెయుబి రకం 45 యుద్ధ విమానాలను ఇప్పటికే రష్యా మన దేశానికి రెండు బ్యాచ్‌లుగా సరఫరా చేసింది. మొదటి బ్యాచ్‌లో 16 విమానాలు 2011లో, రెండో బ్యాచ్ కింద 29 విమానాలు 2016లో రష్యా మనదేశానికి సరఫరా చేసింది. మిగ్-29 యుద్ధ విమానం నేవెల్ వర్షన్‌ను మిగ్-29కె అని కూడా వ్యవహరిస్తారు. ఇవి యాంటీ ఎయిర్, యాంటీ-సర్ఫేస్ , భూతల దాడులకు ఉపయోగపడగలవు. ఈ విమానాలు శబ్దవేగం కంటే రెండు రెట్లు వేగంతో (2మ్యాచ్ స్పీడ్) ప్రయాణించగలవు. గాలిలో ఇంధనం నింపుకునే సదుపాయం ఉండటంవల్ల సుదూర ప్రాంతాల్లో కూడా దాడులు నిర్వహించే సామర్థ్యం వీటి సొంతం. ఇవి భూమ్యాకర్షణ కంటే ఎనిమిది రెట్లు అధిక శక్తితో ముందుకు దూసుకెళ్లి, 65వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలవు. మిగ్ 29కె స్క్వాడ్రన్‌కు "ఐఎన్ఏఎస్ 303" అని పేరు పెట్టారు. 'బ్లాక్ పాంథర్' అంటే ఇవే. గాలి నుంచి గాల్లో మిషన్లను నిర్వహించే మిగ్-29బికి ఇవి భిన్నం. మిగ్-29కె యుద్ధ విమానాలతో పాటు కమోవ్-31 హెలికాప్టర్లు, అమెరికా తయారీ ఎంహెచ్-60ఆర్ మల్టీ రోల్ హెలికాప్టర్లు, దేశీయ తయారీ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు, లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్(తేజస్)లు కూడా ఐఎన్ఎస్ విక్రాంత్‌పై వినియోగిస్తారు.

**రెండు ఫుట్‌బాల్ మైదానాల పరిమాణం**

"ఐఎన్ఎస్ విక్రాంత్ అతిపెద్దది. ఇది యుద్ధనౌక మాత్రమే కాదు. 21వ శతాబ్దంలో భారత్ ప్రదర్శించిన నిబద్ధతకు, పడిన కష్టానికి, చూపిన ప్రతిభకు, దేశీయ రక్షణరంగం స్వయం సమృద్ధి సాధిస్తున్నదనడానికి గొప్ప ఉదాహరణ", సెప్టెంబర్ 2న ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కొచ్చిన్ (కేరళ)లో ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అన్న మాటలివి. పరిమాణపరంగా విక్రాంత్ రెండు ఫుట్‌బాల్ మైదానాలంత పెద్దది. ఇందులో ఉపయోగించిన కేబుళ్ల పొడవు "కొచ్చిన్ నుంచి కాశి" వరకు దూరంతో సమానం. ఐఎన్ఎస్ విక్రాంత్ నిర్మాణంలో ఉపయోగించిన స్టీల్‌తో మూడు ఈఫిల్ టవర్లను నిర్మించవచ్చు!! ఇందులో ఉపయోగించే విద్యుత్ ఐదువేల ఇళ్లను ప్రకాశమానం చేయగలదు. సగం కొచ్చిన్ నగరానికి విద్యుత్ సరఫరా చేయవచ్చు కూడా! అంతేకాదు ఇందులో ఉపయోగించిన ఉక్కు మొత్తం స్వదేశీయంగా తయారైందే. ఒక్కమాటలో



చెప్పాలంటే ఐఎన్ఎస్ విక్రాంత్ ఒక "తేలియాడే వైమానిక స్థావరం!". దీని బరువు 40,000 టన్నులు. ఐఎన్ఎస్ విక్రాంత్‌ను ఒకప్పుడు అతిపెద్ద నౌకాదళాన్ని నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహరాజ్‌కి, ప్రధాని అంకితమిచ్చారు.



**రెండువేల మందికి ప్రత్యక్ష ఉపాధి**

ఐఎన్ఎస్ విక్రాంత్‌పై ప్రత్యక్షంగా రెండువేల మందికి ఉపాధి లభిస్తుండగా, మరో 40వేల మందికి పరోక్ష ఉపాధి లభిస్తోంది. ఐఎన్ఎస్ విక్రాంత్‌లో ఉపయోగించే 76శాతం మెటీరియల్ దేశీయమే. ఇందులో దేశీయంగా తయారుచేసిన స్పెషల్ గ్రేడ్ స్టీల్ 21,500 టన్నులు. దీన్ని దేశీయ యుద్ధ నౌకలో ఉపయోగించడం ఇదే ప్రథమం. ఒక్కమాటలో చెప్పాలంటే ఐఎన్ఎస్ విక్రాంత్ మన దేశానికి కలికితురాయి వంటిది. ఎందుకంటే, ఈవిధంగా విమానవాహక యుద్ధ నౌకలను నిర్మించే సామర్థ్యం ప్రపంచంలో కేవలం ఐదారు దేశాలకే ఉంది. వీటిల్లో మన దేశం ఒకటి!!

**2009లో నిర్మాణం ప్రారంభం**

భారత్ నిర్మించాలనుకుంటున్న రెండు 'విక్రాంత్ క్లాస్'కు చెందిన ఉపరితల యుద్ధ నౌకల్లో ఈ విక్రాంత్ ఒకటి. ఐఎన్ఎస్ విక్రాంత్ నిర్మాణం 2009లో కొచ్చిన్ (కేరళ) షిప్‌యార్డులో ప్రారంభమైంది. దేశంలోని 50 తయారీ పరిశ్రమలు ప్రత్యక్షంగా ఐఎన్ఎస్ విక్రాంత్ నిర్మాణంలో పాలు పంచుకున్నాయి. దేశీయంగా నిర్మించిన అత్యంత క్లిష్టమైన యుద్ధనౌక కూడా ఇదే. ప్రస్తుతం దీన్ని ఐఏసీ-1 (దేశీయ విమానవాహక యుద్ధనౌక-1) అనే కోడ్ పేరుతో వ్యవహరించి, భారత నేవీలో ప్రవేశం తర్వాత దీన్ని ఐఎన్ఎస్ విక్రాంత్ పేరుతో పిలుస్తున్నారు. ఐఎన్ఎస్ విక్రాంత్ సముద్రంలో ఒంటరిగా ప్రయాణించదు. దీనికి ఫ్రిగేట్లు, డిస్ట్రాయర్లు, జలాంతర్గాములు రక్షణగా నిలిచి దాడులనుంచి ఎప్పటికప్పుడు కాపాడతాయి. ఐఎన్ఎస్ విక్రాంత్ సముద్ర జలాల్లోకి ప్రవేశం భారత నేవీని 'బ్లూ వాటర్ ఫోర్స్'గా వ్యవస్థీకృతం చేసింది. అంటే ఇకనుంచి భారత్ సుదూర సముద్రాల్లో కూడా తన సామర్థ్యాన్ని ప్రదర్శించగలదు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో భద్రతను కల్పించే దేశంగా భారత్ తనను తాను రూపుదిద్దుకుంటోంది. ముఖ్యంగా ఈ ప్రాంతంలో చైనా తన ఆధిపత్యం కోసం దూకుడుగా వ్యవహరించడమే కాదు, ఇందుకోసం ఇప్పటికే రెండు విమానవాహక యుద్ధనౌకలను సముద్ర జలాల్లోకి ప్రవేశపెట్టింది కూడా. మూడోదాన్ని నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలో మన దేశ సామర్థ్యాన్ని ఇనుమడింపజేసుకోవడానికి విమానవాహక యుద్ధనౌకలు చాలా అవసరం. భారత్‌కు మరిన్ని జలాంతర్గాములు, విమానవాహక యుద్ధ నౌకలు అవసరమన్న దానిపై తీవ్రస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికి భారత్ వద్ద 15 సంప్రదాయిక జలాంతర్గాములు, ఒక బాలిస్టిక్ మిస్సైల్ సబ్ మెరైన్, ఐఎన్ఎస్ అరిహంత్ ఉన్నాయి. ఇప్పుడు మూడో విమానవాహక యుద్ధ నౌక అవసరమన్నది గట్టిగా వినిపిస్తున్న మాట. ముఖ్యంగా ఉన్న రెండింటిలో ఒకటి మెయింటెనెన్స్‌కు వెళ్లితే, అప్పుడు ఈ మూడోది రంగంలో ఉండటం వల్ల రెండు ఎయిర్ క్రాఫ్ట్ కెరీర్‌లు విధుల్లో ఉంటాయన్నది ఈ వాదన సారాంశం. ఐఎన్ఎస్ విశాల్ పేరుతో దీన్ని తయారుచేయాలన్నది నేవీ అభిప్రాయం.

**కొత్తవాటికి పాతపేర్లు**

తండ్రులు తాతల పేర్లు తమ కింది తరాలవారికి పెట్టుకోవడమనేది అన్ని సంస్కృతుల్లో సర్వ సాధారణం. ఉదాహరణకు మన దేశంలో విక్రమాదిత్యుడి పేరును ఆయన అనంతరం పాలించిన రాజులు చాలామంది పెట్టుకున్నారు. పశ్చిమ దేశాల సంస్కృతిలో కూడా కనిపించే ఈ ప్రవృత్తి, ప్రపంచ వ్యాప్తంగా సైనిక దళాల్లో ముఖ్యంగా నౌకాదళాలలో అనుసరిస్తుండటం కద్దు. ఉదాహరణకు యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన తర్వాతి తరాలకు చెందిన నౌకలకు కూడా హెచ్ ఎంఎస్ ఆర్క్ రాయల్ పేరు పెట్టుకున్నారు. అదేవిధంగా అమెరికా నౌకలకు కూడా ఎంటర్‌ప్రైజెస్, కొలంబియా వంటి పేర్లు తర్వాతి కాలంలో నిర్మించిన నౌకలకు కూడా పెట్టడం కనిపిస్తుంది. అంతరిక్ష నౌకలకు కూడా పాత పేర్లు పెట్టుకునే సంస్కృతి వాడుకలో ఉన్నదే.

మన దేశంలోను సోవియట్ యూనియన్‌లో నిర్మించి తెచ్చిన ఐఎన్ఎస్ కల్వరి, ఐఎన్ఎస్ కాంధారి, ఐఎన్ఎస్ కరంజ్ వంటి జలాంతర్గాములను 1967 నుంచి 1969 మధ్యకాలంలో నేవీలోకి ప్రవేశపెట్టారు. ఇవన్నీ 1996, 2003 మధ్య కాలంలో డికమిషన్ అయ్యాయి. ఫ్రాన్స్ సహకారంతో తర్వాత నిర్మించిన మూడు జలాంతర్గాములకు ఇవే పేర్లు పెట్టడం గమనార్హం. ప్రస్తుతం ఇవి సేవలు అందిస్తున్నాయి. అదేవిధంగా సోవియట్ యూనియన్ కాలం నాటి ఐఎన్ఎస్ వేలా, ఐఎన్ఎస్ వగిర్, ఐఎన్ఎస్ వాగ్‌షీర్‌లు 1973-75 మధ్యకాలంలో కమిషనింగ్ అయ్యాయి. ఇవి 1997-2010 మధ్య డికమిషనింగ్ చేశారు. తర్వాతి తరంలో తయారు చేసిన మరో మూడు జలాంతర్గాములకు ఇవే పేర్లు పెట్టారు. ఇప్పుడు తాజాగా ఇందుకు ఉదాహరణ ఐఎన్ఎస్ విక్రాంత్!

ఐఎన్ఎస్ విక్రాంత్ 1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో కీలకపాత్ర పోషించడమే కాదు, బంగ్లాదేశ్ ఏర్పాటుకు దోహదం చేసింది. ఈ విక్రాంత్ యుద్ధనౌకను అప్పట్లో భారత్ బంగాళాఖాతంలో మోహరించింది. ఇది పోర్టులు, వాణిజ్యనౌకలు వంటి వాటిపై దాడులు జరపడం ద్వారా పాక్ సైన్యాలు సముద్ర మార్గాల ద్వారా తప్పించుకుపోకుండా కట్టడి చేసింది. 1971లో ఐఎన్ఎస్ విక్రాంత్‌కు స్వరాజ్ పర్కష్ కెప్టెన్‌గా వ్యవహరించారు. దీనిపై మూడు ఎయిర్ స్క్వాడ్రన్లుండేవి. వీటికి వరుసగా లెఫ్టినెంట్ కమాండర్ సంతోష్‌కుమార్ 'గిరి' గుప్తా, లెఫ్టినెంట్ కమాండర్ రవీంద్రదాస్ 'రవి' ధీర్, లెఫ్టినెంట్ కమాండర్ వి. రవీంద్రనాథ్‌లు నేతృత్వం వహించేవారు. దురదృష్టమేమంటే, అందుబాటులో ఉన్న ఆయుధాలతో ప్రాణాలకు తెగించి విజయాన్ని సమకూర్చిన నాటి సైనికులపై నాటి మీడియా పెద్దగా దృష్టిపెట్టక పోవడం. కేవలం మనవద్ద ఉన్న సాయుధ సంపత్తిపైనే అవి దృష్టి కేంద్రీకరించాయి. నిజం చెప్పాలంటే అప్పట్లో ఐఎన్ఎస్ విక్రాంత్ అత్యంత ప్రమాదకరమైన జలాల్లో తన కార్యకలాపాలు నిర్వహించింది. కెప్టెన్ స్వరాజ్ పర్కష్, ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కంటికి రెప్పలా కాపాడటానికి నిద్రలేని రాత్రులే గడిపారు. లెఫ్టినెంట్ కమాండర్ సంతోష్‌కుమార్ 'గిరి' గుప్తా పదకొండు మిషన్లను విజయవంతంగా పూర్తిచేశారు. లెఫ్టినెంట్ కమాండర్ వి. రవీంద్రనాథ్ అన్ని రకాల భద్రతను కల్పించారు.



# కొత్త 'నిషాన్'

భారత ప్రధాని నరేంద్రమోదీ, ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జలప్రవేశ కార్యక్రమంతోపాటు, నేవీకి కొత్త పతాకాన్ని 'నిషాన్' పేరుతో ఆవిష్కరించారు. గొప్ప మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్‌కు నివాళిగా ఈ నిషాన్ గుర్తును నేవీ పతాకంలో ఏర్పాటుచేశారు. దీని అడుగు భాగంలో 'శం నో వరుణః' అని ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా నేవీ పతాకానికి తెలుపు బ్యాక్ గ్రౌండ్‌తో కూడిన 'రెడ్ క్రాస్' గుర్తు ఉండేది. ఈ క్రాస్‌కు ఒక మూలన భారత త్రివర్ణ పతాకం, క్రాస్ మధ్యలో మూడు సింహాల గుర్తుతో అశోక స్తంభం ఉండేవి. బ్రిటిష్ మిషనరీ యుద్ధవీరుడు సెయిట్ జార్జ్ యుద్ధాల్లో సాధించిన విజయాలకు ఈ 'క్రాస్' గుర్తుగా ఉండేది. పవిత్ర యుద్ధాలలోని మూడో దానికి (క్రూసేడ్) బ్రిటిష్‌కు చెందిన సెయింట్ జార్జ్ నాయకత్వం వహించాడని చెబుతారు. ఈ క్రాస్‌ను రాయల్ నేవీ ఉపయోగించింది. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనవరి 20, 1950న దీనికి సంబంధించిన దేశీయ గుర్తును వాడేవరకు ఈ క్రాస్ కొనసాగింది. భారతీయ కొత్త వర్షన్ ప్రకారం నేవీ పతాకంపై ఉన్న బ్రిటన్‌కు చెందిన 'యూనియన్ జాక్'ను తొలగించి దాని స్థానంలో త్రివర్ణ పతాకాన్ని ఉంచారు. సెయింట్ జార్జ్ క్రాస్‌ను యథాతథంగా కొనసాగించారు. అయితే 2001లో ఈ క్రాస్‌ను తొలగించి దాని స్థానంలో 'నేవీ క్రెస్ట్'ను ప్రవేశపెట్టారు. 2004లో యూపీఏ అధికారంలోకి వచ్చాక నేవీ క్రెస్ట్ స్థానంలో యథావిధిగా సెయింట్ జార్జ్ క్రాస్‌ను ఉపయోగించడం మొదలైంది. 2014లో మళ్లీ నేవెల్ పతాకం మధ్యభాగంలో జాతీయ చిహ్నాన్ని–అశోక స్తంభం, సత్యమేవ జయతే–ప్రవేశపెట్టారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, పాకిస్తాన్, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, కామన్‌వెల్త్ దేశాలు ఈ సెయింట్ జార్జ్ క్రాస్ గుర్తును ఎప్పుడో తొలగించాయి. ఈ వలసవాద గుర్తును తొలగించాలని ఎప్పటినుంచో కొనసాగుతున్న డిమాండ్. అది ఇప్పటికి, బీజేపీ నేతృత్వంలో నెరవేరింది. ★



అప్పట్లో ఐఎన్ఎస్ విక్రాంత్ సిబ్బందిలోని వారికి రెండు మహా వీరచక్రలు, 12 వీరచక్రలు లభించాయి. తొలి ఐఎన్ఎస్ విక్రాంత్‌కు ఇంతటి ఘనచరిత్ర ఉంది. 1961 మార్చి 4న కమిషనింగ్ అయిన ఐఎన్ఎస్ విక్రాంత్ 1997, జనవరి 31న డికమిషనింగ్ అయింది. 2014లో ఇంతటి గొప్ప యుద్ధ నౌకను భారత ప్రభుత్వం తుక్కు కింద అమ్మేసినప్పుడు, ఎంతోమంది హృదయాలు బాధతో బరువెక్కాయి. కానీ ఇప్పుడు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన మరో విమాన వాహక యుద్ధ నౌక, ఐఎన్ఎస్ విక్రాంత్ పేరుతో కొత్త అవతారంతో మన ముందుకు వచ్చింది. నాటి జ్ఞాపకాలను కనుమరుగు కానివ్వకుండా తన వీరోచిత సేవలతో సజీవంగా నిలిపేందుకు సముద్ర జలాల్లోకి సగర్వంగా ప్రవేశించింది.

### తొలినాటి యుద్ధ నౌకలు

భారత్‌కు చెందిన తొలినాళ్ల యుద్ధ నౌకలు ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విరాట్‌లు నిజానికి బ్రిటన్‌లో నిర్మితమైన హెచ్ఎంఎస్–హెర్క్యులస్, హెచ్ఎంఎస్– హెర్మ్స్ నౌకలు. ఈ రెండు విమాన వాహక యుద్ధనౌకలను భారత్‌లో 1961, 1987లో మన నేవీలో ప్రవేశపెట్టారు. 1997లో ఐఎన్ఎస్ విక్రాంత్, 2017లో ఐఎన్ఎస్ విరాట్‌లు డీకమిషనింగ్ అయ్యాయి. ఐఎన్ఎస్ విక్రమాదిత్యను 2013లో భారత్ నేవీలో ప్రవేశపెట్టడానికి ముందు ఐఎన్ఎస్ విరాట్ మనకు ఫ్లాగ్‌షిప్‌గా ఉండేది. ఐఎన్ఎస్ విక్రమాదిత్య ఒకప్పటి యుఎస్ఎస్ఆర్‌కు 'అడ్మిరల్ గోర్‌ష్కోవ్' పేరుతో సేవలందించింది. ఐఎన్ఎస్ విక్రాంత్ కమిషనింగ్ కార్యక్రమానికి ఎంతోమంది విదేశీ ప్రతినిధులు హాజరయ్యారు.





# కదలాడే నగరం మీద నుంచి వీక్షణం.. ఐఎన్ఎస్ విక్రాంత్.. మహా నిర్మాణం

మోదీ తనదైన శైలిలో ఐఎన్ఎస్ విక్రాంత్ నిర్మాణంలో భాగస్వాములైన నౌకాదళ అధికారులను, సిబ్బందిని, కొచ్చిన్ నౌకా నిర్మాణ సంస్థలో పనిచేసే శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, మరీ ముఖ్యంగా కార్మికులను వేనోళ్ల అభినందించారు. అటు ఓనమ్ పండుగ, ఇటు ఐఎన్ఎస్ విక్రాంత్ సేవలు ప్రారంభం కావడం ఒకేసారి జరిగాయని అన్నారు.

పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో విమానవాహక యుద్ధ నౌకను నిర్మించడం ద్వారా భారత్ గ్లోబల్ పవర్‌గా ఎదుగుతోందంటూ ప్రశంసల వర్షం కురిపించారు. రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్, ఫ్రాన్స్ రాయబారి ఎమాన్యువల్ లెనైన్, ఇజ్రాయెల్ రాయబారి నోర్ గిలోన్, భారత్‌లో బ్రిటిష్ హై కమిషనర్ ఎలెక్స్ ఇల్లిస్, భారత్‌లో ఆస్ట్రేలియా హైకమిషనర్ బార్రీ ఓ ఫెర్రెల్‌లు భారత్ స్వయం సమృద్ధి సాధిస్తున్నదంటూ, ప్రశంసించడం వెనుక, ప్రపంచానికి ఇబ్బందికరంగా తయారైన చైనాను దీటుగా ఎదుర్కొనే సత్తా భారత్ సంతరించుకోవడం వాటికి చాలా అవసరం! తన నయా ఆర్థిక వలసవాద విధానాలతో అంతర్జాతీయ యవనికపై చైనా క్రమంగా ఏకాకిగా మిగిలిపోతుండటం, దుష్టదేశంగా పేరు తెచ్చుకొంటుండటం, భారత్‌కు కలిసొచ్చే అంశాలు.

**చైనాకు ఎందుకు భయం?**

ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సముద్ర జలాల్లో ప్రవేశపెట్టడం పశ్చిమ దేశాలకు ఒకింత ఆనందం కలిగిస్తే, చైనాకు మాత్రం ఆందోళన కారక అంశం. ఎందుకంటే ఇండో–పసిఫిక్ ప్రాంతంలో తన విస్తరణ కాంక్షకు ఐఎన్ఎస్ విక్రాంత్ చెక్ పెడుతుందని చైనా భయపడుతోంది. ఇప్పటికే మూడో విమాన వాహక యుద్ధ నౌక తయారీకి భారత్ అడుగులు ముందుకేస్తోంది. ముఖ్యంగా చైనా, పాకిస్తాన్‌ల గుంటనక్క విధానాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు భారత్ "పోరాట సన్నద్ధత" వాటిని కలవరపాటుకు గురిచేస్తున్నది. ఇప్పటికే విధులు నిర్వర్తిస్తున్న ఐఎన్ఎస్ విక్రమాదిత్యకు ఐఎన్ఎస్ విక్రాంత్ తోడు కావడంతో ప్రాంతీయ సముద్ర జలాల భద్రతకు సంబంధించి భారత్ మరింత బలోపేతం కాగలదు. నిజం చెప్పాలంటే ఐఎన్ఎస్ విక్రాంత్ ఒక గేమ్ ఛేంజర్. ఇప్పటికే లద్దాఖ్, అరుణాచల్ ప్రదేశ్‌ల వద్ద భారత సరిహద్దు ప్రాంతాల్లో చైనా దురుసుగా వ్యవహరిస్తోంది. దీనికితోడు హిందూ మహా సముద్ర ప్రాంతాన్ని తన గుప్పిట్లోకి తీసుకోవాలన్న కుయుక్తులతో మన దేశాన్ని అష్ట దిగ్బంధం చేయాలని చూస్తోంది. ఇందులో భాగంగానే దిగ్బౌటీ వద్ద నేవెల్ ఔట్‌పోస్ట్‌ను ఏర్పాటుచేసింది. పాక్‌లోని గ్వదార్ పోర్టును తన గుప్పిట్లో పెట్టుకుంది. తన నౌకలకు ఈ రెండు పోర్టుల ద్వారా చైనా మద్దతు ఇవ్వగలుగుతుంది.

ఇటీవలే చైనా తన మూడో విమానవాహక యుద్ధనౌక 'ఫ్యుజియన్'ను ప్రవేశపెట్టింది. మరో రెండు విమానవాహక నౌకలను నిర్మిస్తోంది. ఈ మూడో యుద్ధనౌక 320 మీటర్ల పొడవు, 80 మీటర్ల వెడల్పు ఉన్నట్లు చెబుతున్నారు. సముద్ర తీర ప్రాంత దేశాలకు భద్రత కల్పించే దేశంగా భారత్ రూపుదిద్దుకుంటున్నప్పటికీ, ఆగ్నేయాసియా దేశాలకు చైనా మాదిరి స్థాయికి ఇంకా చేరుకోవాల్సి ఉంది. మరి చైనా హిందూ మహాసముద్రంపై పట్టుకోసం ప్రయత్నించడానికి ప్రధాన కారణం మలక్కా, హర్ముజ్ జలసంధుల ద్వారా ప్రయాణించే తన వాణిజ్య నౌకలకు భద్రత కల్పించడం. చైనా చమురు దిగుమతుల్లో 82% మలక్కా జలసంధి గుండానే జరుగుతాయి. 'మలక్కా–హర్ముజ్ డైలమా'గా ప్రాచుర్యం పొందిన ఈ సందిగ్ధత కారణంగానే చైనా, భారత్‌ను అష్టదిగ్బంధం చేస్తోంది. ఇందుకోసమే చుట్టుపక్కల దేశాల్లో తన నౌకాస్థావరాల నిర్మాణం చేపడుతోంది. ప్రస్తుతం ఇవి చైనా ప్రధాన భూభాగం నుంచి, హార్న్ ఆఫ్రికాలోని పోర్ట్ సూడాన్ వరకు విస్తరించిఉన్నాయి. 'స్ట్రింగ్ ఆఫ్ పెర్ల్స్' పేరుతో చైనా ఏర్పాటుచేస్తున్న ఈ నెట్‌వర్క్ మలక్కా జలసంధి, హర్ముజ్ జలసంధి, మండెబ్ జలసంధి, పాకిస్తాన్‌లోని గ్వదార్ పోర్టు, శ్రీలంకలోని హంబన్ తోట పోర్టుల గుండా విస్తరించి ఉంది. తన వాణిజ్య నౌకల భద్రత కోసం ఇండో–పసిఫిక్ ప్రాంతంలో తన పట్టు కొనసాగాలని చైనా భావిస్తోంది. సరిగ్గా ఇదే సమయంలో భారత్ ప్రవేశపెట్టిన 'ఐఎన్ఎస్ విక్రాంత్'కు చైనా స్ట్రింగ్ పెర్ల్స్ వ్యూహానికి గండికొట్టే సామర్థ్యం కలిగివుండటం, చైనాకు మింగుడు పడని అంశం.

మోదీ తనదైన శైలిలో ఐఎన్ఎస్ విక్రాంత్ నిర్మాణంలో భాగస్వాములైన నౌకాదళ అధికారులను, సిబ్బందిని, కొచ్చిన్ నౌకా నిర్మాణ సంస్థలో పనిచేసే శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, మరీ ముఖ్యంగా కార్మికులను వేనోళ్ల అభినందించారు. అటు ఓనమ్ పండుగ, ఇటు ఐఎన్ఎస్ విక్రాంత్ సేవలు ప్రారంభం కావడం ఒకేసారి జరిగాయని, ఇది మరింత శుభ ప్రదమని కూడా ఆయన అన్నారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌లోని ప్రతి భాగం మన సొంతమని ప్రధాని గుర్తు చేశారు. దాని శక్తి, ప్రయాణం అన్నీ కూడా విశిష్టమేనని, అసలు ఈ నౌక దేశీయమైన పరిజ్ఞానానికి ప్రతిబింబమని ఆయన చెప్పారు. ఏది ఏమైనా ఇరుగు పొరుగు దేశాల కుట్రలకు, కుయుక్తులకు ఐఎన్ఎస్ విక్రాంత్ సరైన సమాధానం. ★



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్



# బీజేపీకి ప్రత్యామ్నాయం

ఊరు కాలదు.. పీరు లేవదని ఓ సామెత. ప్రతిపక్షాల ప్రత్యామ్నాయ ప్రగల్భాలు గమనిస్తుంటే ఇదే గుర్తుకు వస్తుంది. కాంగ్రెస్–బీజేపీయేతర ఫ్రంట్ అని ఒక టెంట్. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్‌నూ కలుపుకోవాలంటారు మరొకరు. ప్రతిపక్షాలు ఏకమై, బీజేపీ ఓడితే నాయకత్వం సునాయాసంగా తనకే దక్కుతుందని కాంగ్రెస్ దింపుడు కళ్లం ఆశతో చూస్తోంది. కానీ చరిత్ర ఏం చెబుతోంది? 2019 సహా, గతంలో ఇలా జరిగిన విపక్ష ప్రయత్నాలన్నీ బెడిసికొట్టాయి. కాబట్టి 2024లోనూ ఈ కలగూర గంప సాధించేదేమీ లేదు. మరీ హంగామా ఎందుకు? ఇవన్నీ సర్వ భ్రష్టమైన ఈ పార్టీలు అస్థిత్వం కోసం చేస్తున్న విన్యాసాలే.

సార్వత్రిక ఎన్నికలకు ఏడాదిన్నర సమయమే ఉంది. కాబట్టి జాతీయ స్థాయిలో విపక్షాల ఐక్యత మరోసారి తెరపైకి వచ్చింది. అవి ఏకం కావడం, కూటమి కట్టడం కొత్తేం కాదు. గతంలో ఎన్నో ఏర్పడ్డాయి. ఒకవేళ ప్రజలు అధికారం ఇచ్చినా నిలుపుకోలేక కుప్పకూలాయి. అప్పట్లో ఏదో ఒక జాతీయ పార్టీ అండ ఉండేది. ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ బలహీనపడటం విపక్షాల ఐక్యతకు సవాలే. కేంద్రంలో బీజేపీకి ప్రజాదరణ చెక్కుచెదరలేదని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే సంపూర్ణ మెజారిటీతో మళ్లీ అధికారం చేపట్టడం ఖాయమని కొన్ని విశ్వసనీయ సర్వేలు చెప్పేశాయి. ఎన్నికల నాటికి పరిస్థితి మారుతుందని ఎవరైనా భావిస్తే అదొక పగటికల మాత్రమేననీ అర్థమై పోతోంది. సంస్థాగత బలహీనతలతో కాంగ్రెస్‌కు చేవచచ్చింది. పార్టీ అస్థిత్వం ఎలా నిలుపుకోవాలో అర్థం కాకే రాహుల్ భారత్ జోడో అంటూ బయలు దేరారు. కానీ రాహుల్ సహా సందు దొరికితే ప్రధాన మంత్రి పీఠం మీద కూర్చుందామని మమతా బెనర్జీ, శరద్‌పవార్, నితీశ్‌కుమార్, కేజ్రీవాల్ చివరకు కేసీఆర్ కూడా ఆశపడుతున్నారు. ఇంతవరకు తప్పేమీకాదు. కానీ ఆ ప్రయత్నాలు ఎంత వరకూ సఫలీకృతం అవుతాయన్నదే ప్రశ్న. ప్రతిపక్షాలను ఏకతాటిపై నడిపే నాయకుడెవరనే ప్రశ్నకు సమాధానం లేదు. విపక్షాలు ఒక్కటైతే తప్ప బీజేపీని, మోదీని అడ్డుకోలేమని అర్థమైపోయినా, అందుకు తగ్గ ప్రణాళిక మాత్రం ఎవరి దగ్గరా లేదు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు లాగే, తాజాగా నితీశ్ కుమార్ అవే భ్రమల్లో ఉన్నారు.

**రాహులే గుదిబండ**

భారత్ జోడో యాత్ర ప్రతిపక్షాల ఐక్యతకు తోడ్పడుతుందని రాహుల్ ఆశ. ప్రజలను నేరుగా కలిసి, వారి కష్టాలు తెలుసుకోవడం, తన సందేశాన్ని అందచేయడమే యాత్ర లక్ష్యమని చెబుతున్నారు. విపక్ష ఐక్యత బాధ్యత కాంగ్రెస్ ఒక్కదానిదే కాదని, అన్ని పార్టీలకు ఉందని అంటున్నారు. అసలు రాహుల్ నాయకత్వాన్ని ప్రతిపక్షాలు ఒప్పుకుంటాయా? కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలే వద్దన్న రాహుల్ కూటమి బాధ్యతలు తీసుకుంటారా? అనుమానమే. రాహుల్ పరిపక్వతపై ఆ పార్టీ సీనియర్లకే నమ్మకం లేక దూరమైపోతున్నారు. మోదీ, బీజేపీ, ఆరెస్సెస్‌ల మీద ఆయన చేసే విమర్శల్లో వాస్తవాలు ఉండవు. కోటరీని నమ్ముకొని నిండా మునిగారు. అయినా రాహుల్ తీరులో మార్పేమీ లేదు. భారత్ జోడో యాత్రలో ఆయన ప్రసంగాలు ఇదే చెబుతున్నాయి. ఈ ప్రచారం ఓట్లు తెచ్చే మాటేమో కానీ, బీజేపీకి అస్త్రంగా మారి సెల్ఫ్‌గోల్ అవుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు ఆయన మీద ఆశలు పెట్టుకోవడం లేదు.

**మమత విఫల యత్నాలు!**

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అధికారం కోసం బీజేపీ గట్టిగా పోరాడుతున్నది పశ్చిమ బెంగాల్‌లోనే. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో అక్కడ బీజేపీ అత్యధిక సీట్లు సాధించి తృణమూల్ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నిలిచే సరికి సీఎం మమతా బెనర్జీ బెంబేలెత్తి పోయారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు హత్యలు అక్కడ సర్వసాధారణమైపోయాయి. తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీతో పాటు ఇతర నాయకుల అవినీతి వెలుగుచూడటంతో సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేసి దాడులు మొదలు పెట్టడంతో దీదీకి భయం పట్టుకుంది. ఈ దశలో బీజేపిని రాష్ట్రంలో ఎదుర్కోవడం కన్నా జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలను కలుపుకొని పని చేయాలని మమత భావించారు. విపక్ష కూటమిలో అంతో ఇంతో బలమైన పార్టీ తృణమూలే కావడంతో ప్రధాని పదవీ దక్కించుకోవాలని మమత భావిస్తున్నారు. అయితే ఆమె ప్రయత్నాలు ఎండమావులయ్యాయి. ఆమె ఏకపక్ష నిర్ణయాలను విపక్షాలు అనుమానంగా చూస్తున్నాయి. రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో ఎవరితోనూ సంప్రదించకుండా యశ్వంత్ సిన్హాను అభ్యర్థిగా నిర్ణయించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలోను అభిప్రాయ భేదాలు తేటతెల్లమయ్యాయి. మమత వలెనే కాంగ్రెస్ పార్టీ కూడా మార్గరెట్ అల్వాను ఏకపక్షంగా ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలిపింది. తృణమూల్ తటస్థంగా ఉండిపోయింది. పైగా ఈ రెండు ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ విపక్ష కూటమికి మింగుడు పడలేదు. తాజాగా నితీశ్‌కుమార్, కేసీఆర్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు పలుకుతున్నారు.

**దేశానికి కేసీఆరే దిక్కా?**

కొత్త బిచ్చగాడు పొద్దెరగడంటారు. కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఏకపక్ష, నియంతృత్వ ధోరణికి తోడు అవినీతి బయటపడుతోంది. కేసీఆర్ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవడం ద్వారా ఇక్కడ బీజేపీ బలపడుతోంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 4 సీట్లు సాధించిన బీజేపీ, 2024లో ఇంతకు మూడు రెట్ల సీట్లను లక్ష్యంగా పెట్టుకుంది. దుబ్బాక, హుజూరాబాద్ ఉపఎన్నికల్లో, జీహెచ్ఎంసీలో విశ్వరూపం చూపించేసరికి కేసీఆర్‌లో ఆందోళన మొదలైంది. 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను ఢీ కొట్టే పార్టీ బీజేపీ అని తేలిపోయింది. ఈ భయంతో కేసీఆర్ బీజేపీ హఠావ్, బీజేపీ ముక్త భారత్ అంటున్నారు. బీజేపీని దెబ్బ తీయడమే లక్ష్యంగా జాతీయ పార్టీని పెడతానని ప్రకటించారు కేసీఆర్. రాష్ట్రంలో సమస్యలను వదిలేసి ఇతర రాష్ట్రాల పర్యటనలు చేపట్టారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు, కష్టాలను పట్టించుకోకుండా వేరే రాష్ట్రాల రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నారు. తాను ఏర్పాటు చేస్తున్న పార్టీ గుణాత్మక మార్పులు తెస్తుందని ప్రకటించారు. సొంత రాష్ట్రంలో తేలేని మార్పులు దేశవ్యాప్తంగా తెస్తారనే నమ్మకం ఏమిటని విమర్శకుల ప్రశ్న. కేసీఆర్ ఇప్పటి వరకూ పర్యటించిన రాష్ట్రాల్లో ఆయా నాయకుల నుంచి ఆశించినంత స్పందన లేదు. ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన బిహార్ ముఖ్యమంత్రితో చర్చించేందుకు పాట్నా వెళ్లిన కేసీఆర్‌కు ఎదురైన అవమానాన్ని జాతీయ



# మిథ్యేనా?

మీడియా చూపించింది. విలేకరుల సమావేశంలో కేసీఆర్ సుదీర్ఘ ప్రసంగాలు, ప్రగల్భాలను చూసి నితీష్ విసిగిపోయారు. విపక్ష కూటమికి ప్రధాని అభ్యర్థి ఎవరు అని విలేకరులు వేసిన ప్రశ్నను నితీశ్ కుమార్‌ను దాటవేసినా, కేసీఆర్ ఏదేదో చెప్పడం ఆయనకు ఆగ్రహం తెప్పించింది. నితీశ్ ప్రెస్‌మీట్ నుంచి అర్థాంతరంగా లేచి వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తే, కూర్చోమని కేసీఆర్ ఆయన్ని బ్రతిమిలాడటం దేశ ప్రజలకు చక్కని వినోదాన్ని పంచింది. 2024లో విపక్షాల ప్రధాని అభ్యర్థిగా నితీశ్ కుమార్ పేరుపై అభిప్రాయాన్ని చెప్పాలని కేసీఆర్‌ను మీడియా ప్రతినిధులు అడగ్గా.. దీనిపై స్పందించిన ఆయన 'ఇది చెప్పడానికి నేను ఎవరు? నేను సమాధానం ఇస్తే ఇతర పక్షాలు అభ్యంతరం చెప్పొచ్చు. మీరెందుకు ఇంత హడావుడి చేస్తున్నారు?' అని బదులు ఇచ్చారు. ఇది నితీశ్‌కుమార్‌ను ఇబ్బంది పెట్టిందని చెబుతున్నారు. కేసీఆర్ దేశానికి తానే దిక్కని చాటుకోవడం జాతీయ స్థాయి విపక్షాలకు నచ్చడం లేదు. నిజానికి కేసీఆర్ తెలంగాణలో తప్ప పొరుగు తెలుగు రాష్ట్రంలో కూడా ప్రభావం చూపలేరు. స్వరాష్ట్రంలో బీజేపీతో కష్టకాలం మొదలైంది.

కేసీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకున్నారేమో, నితీశ్ కూడా దేశ పర్యటన మొదలుపెట్టారు. ఢిల్లీలో మకాం వేసి రాహుల్ గాంధీ, ఎన్సీపీ నేత శరద్‌పవార్, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఐఎన్ఎల్‌డీ అధినేత ఓపీ చౌతాలా, సమాజ్‌వాదీ అగ్రనేత ములాయంసింగ్ యాదవ్, ఆయన తనయుడు, మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్, సీపీఐ(ఎంఎల్) నేత దీపాంకర్ భట్టాచార్య తదితరులతో వరస భేటీలు నిర్వహించారు. బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యం అంటున్నారు నితీశ్. అయితే, 2024 ఎన్నికల్లో ఈ కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారనేది తర్వాత చూస్తాం అంటున్నారు. బీజేపీయేతర పార్టీలన్నీ ఏకమైతే తమది థర్డ్ ఫ్రంట్ కాదు.. మెయిన్ ఫ్రంట్ అని ప్రకటించారు కూడా. ప్రధానమంత్రి పదవి కోసం తాపత్రయపడే ఆలోచన తనకు లేదని మరోసారి తేల్చిచెప్పారు. అంతా బాగానే ఉన్నా నితీశ్‌ను నమ్మడం ఎలా అంటున్నారు ఆయన పూర్వ రాజకీయ సలహాదారు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్. ఇంతకాలం ముఖ్యమంత్రిగా ఉండి నితీష్ బీహార్‌కు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారాయన. అంతేకాదు, ఢిల్లీ వెళ్లి నలుగురినీ కలిస్తే ప్రధాని పదవి రాదని కూడా పీకే తేల్చి చెప్పారు.

**శరద్ పవార్ ముందుకొస్తారా?**

బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలను ఏకం చేసే శక్తి అంతో ఇంతో ఉందంటే అది ఎన్సీపీ నేత శరద్ పవార్‌కు మాత్రమే. గతంలో మమతా బెనర్జీ నిర్వహించిన విపక్షాల భేటీకి 21 రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. తమ కూటమికి అధినేతగా అందరూ సూచించిన ఒకేఒక్క పేరు ఆయనదే. కానీ ప్రస్తుతం పవార్ అనారోగ్య సమస్యలు, వయోభారంతో బాధ పడుతున్నారు. విపక్షాల ఐక్యతలో ఆయన మార్గదర్శకత్వం చేయగలరేమో కానీ నాయకత్వం వహించే స్థితిలో లేరు. మరోవైపు ఆయన పార్టీలో అంతర్గత కలహాలు మొదలయ్యాయి. ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి పవార్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశాల వేదిక నుంచి మాజీ సీఎం, పవార్ సోదరుడి కుమారుడు అజిత్ పవార్ నిష్క్రమించడం పలు అనుమానాలకు తావిచ్చింది.

**కేజ్రీవాల్‌ది మరోదారి!**

ఊరంతా ఒక దారైతే ఉలిపికట్టెది ఇంకోదారి అన్నట్లుంది ఆమ్ ఆద్మీ పార్టీ తీరు. ఇటీవల పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఉచ్చిన ఊపుతో దేశమంతా సొంతంగా విస్తరించాలని భావిస్తున్నారాయన. త్వరలో గుజరాత్‌లో ఎన్నికలు జరగనున్నందున అక్కడ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా పునాదులు కోల్పోయినందున, ఆ పార్టీ స్థానాన్ని భర్తీ చేయవచ్చని ఆశపడుతున్నారు. ఢిల్లీ తరహాలోనే అమలుకు సాధ్యం కాని హామీలను ఇస్తున్నారు. ఆయన రాబట్టుకునేది కాంగ్రెస్ ఓటు బ్యాంకునే. గుజరాత్‌లో కేజ్రీవాల్ ప్రయత్నాలు బీజేపీ కన్నా కాంగ్రెస్‌కే ఎక్కువ నష్టం కలిగిస్తాయంటున్నారు. ఆప్ నిజాయితీకి మారుపేరని కేజ్రీవాల్ గొప్పలకు పోతారు. కానీ ఢిల్లీలో అబ్కారీ అవినీతి, లోఫ్లోర్ బస్సుల కొనుగోలులో అవినీతి బయట పడేసరికి ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇప్పటికే ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాను దర్యాప్తు సంస్థలు ప్రశ్నించడం జీర్ణించుకోలేకపోతున్నారు. బీజేపీ కార్యకర్తలు ఆ పార్టీలోనే ఉంటూ డబ్బులు తీసుకోవాలని, ఎన్నికల వేళ ఆప్‌కి పని చేయాలని సూరత్‌లో ఏర్పాటుచేసిన ఓ సభలో పిలుపునిచ్చారు. కేజ్రీవాల్ గుంటనక్క స్వభావంపై ఆయన రాజకీయ గురువు అన్నాహజారే తీవ్ర విమర్శలు చేయడాన్ని గమనించాలి.

**కాంగ్రెస్‌తో కుస్తీనా? దోస్తీనా?**

జాతీయస్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో కలిసి పని చేయాలా? తృతీయ పక్షంగా పోరాడాలా? అనే విషయంలో విపక్షాల్లో ఏకాభిప్రాయం లేదు. ఈ పార్టీలన్నీ కాంగ్రెస్‌తో సంబంధాల విషయంలో దోబూచులాడుతున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా పనిచేయాలని ఉబలాట పడుతున్న వామపక్షాలు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో దోస్తీ, కేరళ, బెంగాల్, త్రిపురల్లో మాత్రం కుస్తీ అంటాయి. బీజేపీకి ముక్త్ భారత్ పిలుపు ఇచ్చిన కేసీఆర్ కూడా ఇలాంటి ఇరకాట పరిస్థితుల్లో ఉన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తే, రాష్ట్రంలో ప్రమాదం పొంచి ఉంది. బీజేపీ తెలంగాణలో బలమైన పక్షంగా ఆవిర్భవించి కాంగ్రెస్ మూడో స్థానానికి పడిపోయింది. ఈ పరిస్థితుల్లో జాతీయ స్థాయిలో టీఆర్ఎస్‌ను కలుపుకొని పనిచేయడం కాంగ్రెస్‌కూ నష్టమే. టీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లు అన్నీ బీజేపీకి పడతాయి. కాంగ్రెస్ వ్యతిరేకులు టీఆర్ఎస్ బదులు బీజేపీకే ఓటేస్తారు. ఈ రెండు పార్టీలకు ఇప్పుడు ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్నట్లుగా ఉంది. దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులో ఇటీవల బీజేపీ పుంజుకోవడం డీఎంకెకి మింగుడు పడటంలేదు. జయలలిత మరణం తర్వాత ఉనికిని కోల్పోతున్న అన్నా డీఎంకే ఓటు బ్యాంకు క్రమంగా బీజేపీకి మరలే అవకాశం ఉంది. సీఎం స్టాలిన్ హిందూ వ్యతిరేక ద్రవిడ రాజకీయాలు మింగుడు పడని వర్గాలన్నీ బీజేపీకి దగ్గరవుతున్నాయి. దీంతో స్టాలిన్ కాంగ్రెస్‌తో పొత్తుకే మొగ్గుతున్నారు. ఒడిశాలో బీజేపీతో నవీన్ పట్నాయక్ సఖ్యతతో ఉన్నందున అక్కడ థర్డ్ ఫ్రంట్ రాజకీయాలు పని చేయవు. కర్ణాటకలో కాస్త బలంగా ఉన్న దేవెగౌడ, కుమారస్వామిల పార్టీ పూర్తిగా సబ్ రీజియన్ పార్టీగా మారింది.

జాతీయ రాజకీయాలను విశ్లేషిస్తే దేశ ప్రజలంతా బీజేపీ పాలనపై సంతృప్తితో ఉన్నారని అన్ని సర్వేలూ చెబుతున్నాయి. నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒక్క అవినీతి సంఘటన వెలుగుచూడలేదు. భారత్‌ను ప్రపంచ శక్తిగా, బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నాలను ప్రజలు స్వాగతిస్తున్నారు. కరోనా కారణంగా ఏర్పడ్డ ద్రవ్యోల్బణం, పెట్రోల్, డీజిల్ ధరలతో దేశ ప్రజలు తాత్కాలికంగా ఇబ్బంది పడ్డా, విపక్షాల చేతికి అధికారం వస్తే దేశ భవిష్యత్తుకే ప్రమాదం. ఈ పరిణామాలను గమనిస్తే బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడే కూటమి నిలబడే అవకాశం కనిపించడంలేదు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

వినాయక చవితి.. దేశమంతటా అత్యంత ఆర్భాటంగా, ఘనంగా జరుపుకునే ప్రధాన పండుగ. ఊరూ వాడా ఏకమవుతుంది. గల్లీ గల్లీలో గణనాథుని ప్రతిష్టిస్తారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేకంగా పూజలు చేస్తారు. ఆ తర్వాత గంగమ్మ చెంతకు గణేశున్ని మందీ మార్బలంతో, డప్పు చప్పుళ్లతో, డీజే మోతలతో తీసుకెళ్తారు. భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న విఘ్నేశ్వరుడిని అంతే భక్తిభావంతో నిమజ్జనం చేస్తారు. ఈ కోలాహలం, సందడి ప్రతి సంవత్సరం ఉండేదే.



# నిమజ్జనానికి ఏటా

కానీ ఈ ఏడాది తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం వినాయక నవరాత్రుల వేడుకల వేళ వ్యవహరించిన తీరు, న్యాయస్థానాల ఆదేశాలను కూడా పట్టించుకోని వైనం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ముఖ్యంగా ప్రజల మనోభావాలను దెబ్బతీసింది. ఉత్సవాల్లో మమేకమైన జనాలకు, గణనాథున్ని కొలుస్తున్న భక్తులకు ఆటంకం కలిగించింది. ఒక రకంగా ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించింది. గణేశ్ ఉత్సవ సమితిని రోడ్డుమీదకు లాగింది. చివరకు ఆమరణ నిరాహార దీక్షకు ఉసిగొల్పింది. నిరసనలు, ఆందోళనలకు కారణమయింది. తమ మనోభావాలు దెబ్బ తీయొద్దంటూ, వినాయకుడి నిమజ్జనానికి ఆటంకాలు కలిగించొ ద్దంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాజకీయ పార్టీలు డిమాండ్లు చేసినట్లు హిందూ సంఘాలు రోడ్డెక్కి నిరసనలు చేపట్టాల్సిన పరిస్థితి తలెత్తింది. దీనంతటికీ తాను అసలైన హిందువునని బాహాటంగా, అవసరం వచ్చినప్పుడల్లా చెప్పుకునే కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యమే కారణం.

వినాయక నవరాత్రుల పూజల అంశం పక్కన బెట్టి నిమజ్జనం ఎలా చేయాలో, ఎక్కడ చేయాలో తెలియని పరిస్థితులు తలచుకొని భక్తులు దిగులు చెందారు. వినాయక చవితి తొలి నాలుగు రోజులు అందరూ ఎప్పటిలాగే సాఫీగానే పూజల్లో నిమగ్నం అయ్యారు. కానీ, నిమజ్జనోత్సవం దగ్గర పడుతున్న కొద్దీ గణనాథున్ని ఎక్కడ నిమజ్జనం చేయాలో తెలియక అందరూ తలలు పట్టుకున్నారు. ప్రభుత్వం కనీసం ఏర్పాట్లు చేయకపోవడం, ఏ ప్రయత్నాలూ మొదలు పెట్టకపోవడం, పోలీసుల 'అతి' కలగలిపి రాష్ట్రంలో సందిగ్ధకర పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రతియేటా భాద్రపద మాసంలో నిర్వహించే వినాయక నవరాత్రోత్సవాలకు హైదరాబాద్ పెట్టింది పేరు. ఈ వేడుకల పేరు చెబితే దేశ ఆర్థిక రాజధాని ముంబైతో పాటు, హైదరాబాద్ గుర్తొస్తాయి. దేశంలో ఎక్కడా జరపని రీతిలో ఈ నగరాల్లో వినాయక చవితి, నిమజ్జనోత్సవం జరుగుతాయి. తమ ఇంట్లో శుభకార్యం జరుగుతున్నట్లు, తమ వాడలో సంబరాలు సాగుతున్నట్లు, తమ ఊళ్లో జాతర కొనసాగుతున్నట్లు ప్రతి ఒక్కరూ ఈ వినాయక నవరాత్రోత్సవాల్లో పాలు పంచుకుంటారు. యేడాది పాటు గుర్తుంచుకునే రీతిలో, ఆ మధుర స్మృతులు వెంటాడే తరహాలో అత్యంత కోలాహలంగా ఈ ఉత్సవాలను జరుపుకుంటారు. చివరి రోజు బొజ్జ గణపయ్యను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేస్తారు. హైదరాబాద్‌లో నిమజ్జనోత్సవం చూసేందుకు ఎక్కడెక్కడి నుంచో భక్తజనం తండోపతండాలుగా తరలివస్తారు. అలాంటి వినాయక నిమజ్జనంపై తెలంగాణ ప్రభుత్వం ఈసారి శీతకన్ను వేసింది. వాస్తవానికి వినాయక చవితి రోజు ప్రతిష్ఠించిన గణేశుడి నిమజ్జనం మూడోరోజు నుంచే ప్రారంభమవుతుంది. సమీపంలోని చెరువులు,



సుజాత గోపగోని, 6302164068



# విఘ్నాలేనా?

నదులు, వాగుల్లో గణపతిని నిమజ్జనం చేస్తారు. హైదరాబాద్‌లో అయితే ప్రధానంగా హుస్సేన్ సాగర్‌తో పాటు.. సరూర్‌నగర్ చెరువుల్లో ప్రభుత్వం అధికారిక ఏర్పాట్లు చేస్తుంది. వీటితోపాటు ఆయా ప్రాంతాల్లోని చెరువులు, కుంటల్లోనూ అవసరమైన సదుపాయాలు కల్పిస్తుంది. కానీ, ఈ యేడాది ఐదురోజులు గడిచినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి కనీసం నెలరోజుల ముందు నుంచే కార్యాచరణ ప్రకటించి, సంబంధిత అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ గణేశ్ ఉత్సవ సమితి తోడ్పాటుతో నిర్విఘ్నంగా వేడుకలు నిర్వహించాల్సి ఉండగా.. ఆ అంశాన్ని అసలు పట్టించుకోలేదు. చివరకు గణేశ్ ఉత్సవ సమితి ఆమరణ నిరాహార దీక్షకు దిగితే గానీ ప్రభుత్వం దిగిరాలేదు. ఈ పరిణామాలు సర్కారు బాధ్యతను మరోసారి గుర్తు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాయి. అడిగితే తప్ప ఏదీ చేయబోమని, డిమాండ్లు చేసి.. నిరసనలు, దీక్షలకు దిగితే గానీ తమ తప్పేంటో తెలుసుకోలేమన్న స్థితిలో ప్రభుత్వం ఉందన్న సంకేతాలు వచ్చాయి. తప్పనిసరిగా చేయాల్సిన కర్తవ్యాన్ని కూడా మరుగున పడేస్తుందన్న భయంకర వాస్తవం తెలిసొచ్చింది.

గణేశ్ ఉత్సవ సమితి హుస్సేన్ సాగర్ సహా.. చెరువులు, తాత్కాలిక పాండ్లలో ఏర్పాట్లపై పరిశీలన చేపట్టింది. కానీ, ప్రభుత్వ అధికారులు, పోలీసులు వాటి పరిసరాల్లోకి ఎవరినీ అనుమతించలేదు. దీంతో, ఉత్సవ సమితి అనుమానం వ్యక్తం చేసింది. సర్కారు దిగొచ్చే దాకా సమరమే అంటూ రంగంలోకి దిగింది. గణపతి నవరాత్రోత్సవాలు నిర్విఘ్నంగా సాగేలా, మంటపాల నిర్వాహకులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం, ప్రభుత్వ శాఖలకు, విఘ్నేశ్వరుని భక్తులకు మధ్య గౌరవప్రదంగా, హుందాగా వేడుకలను నిర్వర్తించాల్సిన గణేశ ఉత్సవ సమితికి సర్కారు ఈసారి అదనపు పని కల్పించింది. డిమాండ్లు, ఆందోళనలు, నిరసనలు, బైఠాయింపులు, బైక్ ర్యాలీలు, దీక్షలు, ఆమరణ దీక్షలకు దిగేలా పరిస్థితులను కల్పించింది. దీంతో, అనివార్యంగా ఉత్సవ సమితి పోరుబాట పట్టక తప్పలేదు. హుస్సేన్‌సాగర్ చుట్టూ బైక్‌ర్యాలీలతో సాగరహారం నిర్వహించాలని తలచింది. అయితే,



వారిని మొదట్లోనే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో, వందలమంది రోడ్డుపైనే బైఠాయించారు. చివరకు పోలీసులు ఈ కార్యక్రమాన్ని అణచివేసే క్రమంలో ఉత్సవ సమితి నాయకులను, పెద్ద సంఖ్యలో కార్యకర్తలను అరెస్టు చేశారు. నగరంలోని పలు పోలీస్ స్టేషన్లకు వాళ్లను తరలించారు.

ప్రభుత్వం ఏర్పాట్లపై స్పష్టమైన హామీ ఇచ్చే వరకూ ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నామని ఉత్సవ సమితి ప్రకటించింది. అరెస్టయిన నాయకులు పోలీస్ స్టేషన్‌లోనే ఆమరణ దీక్ష ప్రారంభించారు. దీంతో, పోలీసులు ఝలక్ తిన్నారు. సాయంత్రం వాళ్లందరినీ బలవంతంగా ఉత్సవ సమితి కార్యాలయం బహేతి భవన్‌లో వదిలేసి వెళ్లారు. అక్కడే ఆమరణ నిరాహార దీక్షను కొనసాగించారు. హిందూ ధార్మిక హక్కును కాపాడటానికి ఉత్సవ సమితి చేస్తున్న ఉద్యమానికి హిందూ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయాలకు అతీతంగా యావత్ హిందూ సమాజం సంఘీభావం పలికి ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చింది. ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై అన్ని వర్గాల నుంచి నిరసన వ్యక్తమయ్యింది. భారతీయ జనతాపార్టీ గణేశ్ ఉత్సవ సమితికి సంఘీభావం ప్రకటించింది. తీవ్రస్థాయిలో స్పందించింది. తక్షణమే గణేశ్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే హైదరాబాద్‌లో లక్షల సంఖ్యలో ప్రతిష్ఠించిన వినాయక ప్రతిమలను ప్రగతి భవన్‌కు తీసుకొస్తామని, కేసీఆర్ ఎలా అడ్డుకుంటారో చూస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈ నినాదం గణేశ్ ఉత్సవ సమితికి, గణపతి భక్తులకు ఓ టానిక్‌లా పనిచేసింది. నిరసనలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. చివరకు ప్రభుత్వం దిగొచ్చింది. నిమజ్జన ఏర్పాట్లకు సిద్ధమైంది. హుటాహుటిన భారీ క్రేన్లను ఏర్పాటు చేసింది. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మొత్తం 10 క్రేన్లను ఏర్పాటు చేసింది. ఎన్టీఆర్ మార్గ్‌తో పాటు ట్యాంక్ బండ్ వైపు కూడా గణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు.

వాస్తవానికి ఖైరతాబాద్ మహాగణపతి మినహా ఇతర ప్రతిమలను ట్యాంక్ బండ్‌లో నిమజ్జనం చేయకూడదని కేసీఆర్ ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ప్రతిమలన్నింటినీ ప్రత్యేకంగా నిర్మించిన బేబీ పాండ్లకే పరిమితం చేయాలని అనుకున్నట్లు చెబుతున్నారు. అన్ని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు బేబీ పాండ్లు సరిపోవు. కానీ, ప్రభుత్వం ఈ చిన్న లాజిక్ కూడా మరచింది. గత యేడాది కూడా ఇలాగే గణపతి నిమజ్జనం సమయంలోనే వివాదం నెలకొంది. అప్పుడు కూడా చివరి సమయం దాకా ప్రభుత్వం వేచి చూసింది. ఈసారి కూడా అదే పరిస్థితి నెలకొనడం అందరినీ ఆవేదనకు గురిచేసింది. వాస్తవానికి కాలుష్యం, పర్యావరణం అనే అంశాలతో గతేడాది న్యాయస్థానానికి చేరిన వివాదం ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించింది. అయితే, ప్రభుత్వమే ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని, ఉత్సవాలకు ముందే సరైన కార్యాచరణ రూపొందిస్తే ఎవరికీ ఇబ్బంది లేకుండా, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా ఉత్సవాలు సజావుగా సాగిపోయేవి. కానీ, సర్కారు ఆ అంశాన్ని గాలికొదిలేసింది. ప్రతిసారీ ఇలాంటి వివాదాలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేకంగా మార్గదర్శకాలను రూపొందించాలని న్యాయస్థానం సలహా కూడా ఇచ్చింది. అయినా టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**




# వీధి సమావేశాలతో విను

**భారతీయ జనతా పార్టీ విన్నూత్నమైన ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. వైకాపా ప్రభుత్వం మూడేళ్లుగా చేస్తున్న అరాచక, అవినీతి, అసమర్థ పాలన, ప్రభుత్వ వైఫల్యాలు, హామీలను అమలు చేయకపోవడంపై సమరశంఖం పూరించింది. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో బట్టబయలు చేసి ప్రజల్లో మార్పు తీసుకురావాలని సంకల్పించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో 5 వేల వరకు వీధి సమావేశాలు నిర్వహించనుంది. ఈ సమావేశాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా చేసి ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు బీజేపీ ప్రయత్నం చేయనుంది. ఈనెల (సెప్టెంబరు) 18 నుంచి అక్టోబరు 2 వరకు ఈ సభలు జరుగుతాయి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ 25 నుంచి 30కి పైగా సభలు నిర్వహిస్తారు.**

ప్రజా వ్యతిరేకవిధానాలను ఎత్తి చూపడంతో పాటు నరేంద్రమోదీ ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న సాయం కనీసం 50 లక్షల మందికి చేరేలా బీజేపీ ప్రణాళిక రచించింది. మొత్తం రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గంలో 14 రోజుల పాటు రోజుకు 2 నుంచి 3 చొప్పున మొత్తం 5 వేల వరకు వీధి సమావేశాలు జరుగుతాయి. పాటలు, కరపత్రాలతో ప్రచారం, రాష్ట్ర జాతీయ నాయకుల ప్రసంగాలు ఉంటాయి. జనసంచారం ఎక్కువగా ఉండే మార్కెట్లు, చౌరాస్తాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈ సమావేశాలు నిర్వహిస్తారు. ప్రతి సమావేశంలో కనీసం 1000 మంది ప్రజలు పాల్గొనేలా, వినేలా, చూసేలా సమావేశాలు నిర్వహించాలనేది లక్ష్యం. ఈ 5 వేల సమావేశాల్లో 50 లక్షల మందిని చైతన్యవంతుల్ని చేస్తారు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

వీధి సమావేశాలు చిన్నగా కనిపించినా ఫలితాల సాధనలో మాత్రం మెరుగ్గా ఉంటాయి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాలను ఈ సమావేశాలు కవర్ చేస్తాయి. మండలాలకు నిత్యం వచ్చే గ్రామీణులకు ఈ సమావేశాలు దగ్గరౌతాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ నేతలు వివరించడం వల్ల గ్రామీణుల్లో పార్టీ పట్ల సానుకూల దృక్పథం పెరిగి పార్టీని బలపరుస్తారు. ఈ విధానాన్ని నమ్మిన బీజేపీ ప్రజల వద్దకు వెళ్లి వారిని చైతన్య పరచడానికి నిర్ణయించడం కొత్తవరవడి.

## దేనిపై ప్రచారం...

ఈ వీధి సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలు, ఆస్తి, చెత్త పన్నుల విధింపు, కరెంటు, బస్సు ఛార్జీల పెంపు, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించక పోవడం, నిత్యావసర వస్తువుల ధరల పెరగుదల వంటి వాటితో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియచేస్తారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను పట్టించుకోకపోవడాన్ని ప్రశ్నిస్తారు. గనులు, వనరుల దోపిడీ, వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధుల అవినీతిని ఎండగడతారు. వీటిని ప్రశ్నించిన బీజేపీ కార్యకర్తలు, ప్రజలపై వైకాపా నాయకుల దాడులు, పోలీసులతో అక్రమ కేసులు పెట్టడాన్ని కూడా ఎత్తిచూపుతారు. హిందూ వ్యతిరేక కార్యక్రమాలు, హిందూమతంపై ఈ ప్రభుత్వం చూపుతున్న వివక్ష, మత మార్పిడులు, హిందూ ఆలయాలపై దాడులు, వీటిని ప్రశ్నిస్తే పోలీసుల ద్వారా అక్రమ కేసులు పెట్టించడం వంటివాటిని కూడా ప్రజలకు గుర్తుచేస్తారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నుంచి అందే నిధుల నిధులను ప్రభుత్వం దారి మళ్లింపు, పథకాలను సద్వినియోగం చేసుకోకపోవడం తదితర వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు నేతృత్వంలో కమిటీని రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో పార్టీ నాయకులు పాక వెంకట సత్యనారాయణ, సుధీష్ రాంభొట్ల, లంకా దినకర్, సాయి లోకేష్, వెంగమాంబ శ్రీనివాస్, డా. వినీషా రెడ్డి, వంశీకృష్ణ, శశాంక్ మోహన్ సభ్యులుగా ఉంటారు. వీధి సమావేశాలు జరిపే కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి నేతృత్వం వహిస్తారు. ఈ కమిటీలో పరశురాం రాజు, కోలా ఆనంద్, తపన్‌చౌదరి, నతల సురేష్ ప్రాంతీయ ఇన్‌చార్జిలుగా ఉంటారు. వీరు ఆయా ప్రాంతాల్లో సభల నిర్వహణ, ఏర్పాట్లు పర్యవేక్షిస్తారు.

## విస్తృతంగా ప్రజల్లోకి

వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై బీజేపీ ఇప్పటికే ప్రజా పోరాటాలు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసి వాటి పరిష్కారానికి దారి చూపింది. ప్రభుత్వ అవినీతిని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ, ప్రతిఘటిస్తోంది. తమపై వచ్చిన ఆరోపణలపై సమాధానం చెప్పలేని వైకాపా ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు దిగారు. పోలీసు అక్రమ కేసులు పెట్టారు. వీటన్నిటికీ గట్టిగా సమాధానం




# ...త్న ఉద్యమం

చెప్పి, కార్యకర్తలను రక్షించుకుంటూ, వారిలో ధైర్యాన్ని నింపి మరింత పట్టుదల పెంచింది. పార్టీని బలోపేతం చేసుకుంది. కుటుంబ రాజకీయాలు చేసే తెదేపా ఇటీవల జరిగిన తిరుపతి, బద్వేలు, ఆత్మకూరు ఉపఎన్నికల్లో అభ్యర్థిని నిలపకున్నా, వారసత్వ రాజకీయాలు నమ్మని బీజేపీ తన అభ్యర్థులను నిలిపి అసలైన ప్రతిపక్షంగా ఎదిగి గణనీయమైన ఓట్లు సాధించింది. రెండేళ్లుగా పార్టీ చేస్తున్న కార్యక్రమాలతో పలు పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో భారీగా చేరుతున్నారు.

**ఉద్యమాల ద్వారా పరిష్కారం**

వైకాపా మూడేళ్ల పాలనలోని వైఫల్యాలు, ప్రజా, హిందూ వ్యతిరేక విధానాలపై బీజేపీ ఉద్యమాలు, పోరాటం చేసి వీలైనంత వరకు సమస్యలు పరిష్కరించగలిగింది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలనే డిమాండ్‌తో నిపుణులతో చర్చ కార్యక్రమాలు, ఉత్తరాంధ్ర జలపోరు యాత్ర, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం రణభేరి సభలు నిర్వహించింది. రాష్ట్రంలోని దేవాలయాల్లో జరుగుతున్న అక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ హిందూ ధర్మ వ్యతిరేక చర్యలను నిరసిస్తూ కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కడప జిల్లాల వరకు వున్న ప్రముఖ ఆలయాలను సందర్శిస్తూ, దేవాలయాల పరిరక్షణ యాత్రను చేపట్టింది. కడప జిల్లా ప్రొద్దుటూరులో ఆందోళన చేసి టిప్పుసుల్తాన్ విగ్రహాన్ని ఏర్పాటును అడ్డుకుంది. రామతీర్థంలో శ్రీ రాములవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో చేపట్టిన ఉద్యమం వల్ల రాష్ట్ర ప్రభుత్వం అక్కడ తిరిగి నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించింది. అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో స్వామివారి రథాన్ని దహనం సంఘటనపై బీజేపీ చేసిన పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన రథాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీ రాష్ట్రంలో చేపట్టిన హిందూధర్మ పరిరక్షణ ఉద్యమం ఫలితంగానే రాష్ట్రంలో హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులను నియంత్రించ గలిగింది. రైతాంగ సమస్యలపై కడప, గుంటూరు, అమలాపురంలో కిసాన్ మోర్చా ద్వారా ఆందోళనలు చేయించి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రైతాంగ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేసింది. రాష్ట్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ విజయవాడలో ప్రజా ఆగ్రహ సభలు నిర్వహించింది. ఇష్టానుసారం దేవాలయ ఆస్తుల వేలం విధానాన్ని వ్యతిరేకించి వాటి వేలాన్ని నిలపగలిగింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో పరిమితికి మించి బోర్డు సభ్యుల నియామకం, నేరచరిత్ర కలిగిన వారిని నియమించ డాన్ని వ్యతిరేకించి, ఉద్యమం చేసి విజయం సాధించింది. భక్తుల కానుకల ద్వారా వచ్చిన రూ.5 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాల కోసం మళ్లించే ప్రయత్నాన్ని బీజేపీ అడ్డుకుంది. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ యువమోర్చా ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, వారికి రక్షణ కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం ఎస్సీల కోసం విడుదల చేసిన నిధులను లబ్ధిదారులకు కేటాయించక, దారి మళ్లించడాన్ని నిరసిస్తూ ఎస్సీ మోర్చా ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. మహిళలపై దాడులు, అత్యాచారాలు, అన్యాయాలను నిరసిస్తూ, మహిళా సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది.

**వైకాపా మూడేళ్ల పాలనలోని వైఫల్యాలు, ప్రజా, హిందూ వ్యతిరేక విధానాలపై బీజేపీ ఉద్యమాలు, పోరాటం చేసి వీలైనంత వరకు సమస్యలు పరిష్కరించగలిగింది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలనే డిమాండ్‌తో నిపుణులతో చర్చ కార్యక్రమాలు, ఉత్తరాంధ్ర జలపోరు యాత్ర, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం రణభేరి సభలు నిర్వహించింది.**

కరోనా కష్టకాలంలో ‘ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన’ కింద కేంద్ర ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఉచిత బియ్యాన్ని గత నాలుగు మాసాలుగా పంపిణీ చేయక పోవడాన్ని నిరసిస్తూ చేసిన పోరాటాల ఫలితంగా బియ్యాన్ని తిరిగి ఆగస్టు నుంచి ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారిమళ్లించి తన ఇతర కార్యక్రమాల కోసం వాడుకుంటున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోరాటం చేసింది. రాజధాని అమరావతి రైతులకు న్యాయం చేయాలని, అమరావతిపై కోర్టు నిర్ణయాన్ని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ, ‘మనం మన అమరావతి’ పేరుతో రాజధాని ప్రాంతంలో చేసిన కార్యక్రమం విజయవంతమైంది. అలాగే ప్రజా వ్యతిరేకవిధానాలు విడనాడాలని, ప్రభుత్వ హామీలు అమలు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరుతూ యువ మోర్చా రాష్ట్రంలో ‘యువ సంఘర్షణ’ యాత్రను చేపట్టింది. ఇలా బీజేపీ పలు ఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తోంది. ★



❋ పౌరాణికం ❋

# 'బలి' కరుణాంతరంగా..



హిరణ్యకశిపుడి వధానంతరం శ్రీమన్నారాయణుడి దివ్యాశీస్సులతో ప్రహ్లాదుడు రాజ్యమేలాడు. ఆయన తరువాత కుమారుడు విరోచనుడు, అటు పిమ్మట మనవడు బలి రాజ్యానికొచ్చారు. క్షీరసాగరమథనంలో పుట్టిన ఉచ్చైశ్రవాన్ని బలి తీసుకున్నాడు. మయుడు అతనికి నేలపైనా, నీటిలోనూ, అంతరిక్షంలో ప్రయాణించగల గొప్ప వాహనాన్ని నిర్మించి ఇచ్చాడు.

దేవతలు తమకు అమృతం దక్కకుండా చేశారన్న కోపంతో ప్రతీకారంగా వారితో యుద్ధానికి దిగాడు. అమృతం సేవించిన ధైర్యోత్సాహాలతో దేవతలు రాక్షసులను ఎదుర్కొన్నారు. బలి ఇంద్రుడితో గొప్పగా పోరాడాడు. దేవదానవ సంగ్రామంలో రాక్షసులు చిత్తుగా ఓడిపోయారు. వారి గురువు శుక్రాచార్యుడు మృతసంజీవని విద్యతో హతులైన దానవులను బతికించాడు. బలి మరింత పట్టుదలతో రాక్షసులందర్నీ కూడగట్టుకొని భూమండలాన్ని జయించి, ఆదర్శవంతమైన పరిపాలన సాగిస్తూ 'బలిచక్రవర్తి' అని ప్రసిద్ధుడయ్యాడు. శుక్రాచార్యులు ఆయనతో నూరు అశ్వమేధ యాగాలు చేయించాడు. బలి స్వర్గం మీద దాడి చేయగా, ఇంద్రాది దేవతల వెరచి అరణ్యాలు పట్టారు. తన సంతతి ఇంద్రుడు సహ దేవతలు పూర్వవైభవం పొందేందుకు దేవమాత అదితి, భర్త కశ్యపముని సలహా మేరకు శ్రీమహావిష్ణువు గురించి తపస్సు చేసింది. ఫలితంగా విష్ణువు ఆ దంపతులకు కుమారుడిగా జన్మించాడు. అదే శ్రీ మహావిష్ణువు ప్రసిద్ధ పది అవతారాలలో ఐదవది.

కాలం గడుస్తోంది. బలిచక్రవర్తి నర్మదా నదీ తీరంలో ప్రతిష్ఠాత్మక క్రతువును చేపట్టాడు. అసలే దాతగా లబ్ధప్రతిష్ఠుడైన ఆయన ఈ యాగం సందర్భంగా అడిగిన వారికి లేదనకుండా మరింతగా దానాలు చేస్తున్నాడు. మూర్తీభవించిన బ్రహ్మ తేజస్సుతో బుడిబుడి నడకలతో వామనుడు అక్కడికి చేరగా, బలి 'చిట్టినాయనా! ఎవరునువ్వు? ముక్కుపచ్చలారని సరికొత్త వటువుగా ఎక్కడికి బయల్దేరావు?' అడిగాడు. సమాధానంగా వామనుడు 'నీ దగ్గరికే వచ్చాను. ఎవరినని చెప్పేది? ఒకనాడు సిరికలవాడినే. ఇప్పుడు లేదు. నీ తాత ముత్తాతలు వీరాధివీరులు. నీ బలపరాక్రమాలు దిగంతాలు దాటాయి!' అని అంటుండగా, బలి నవ్వుతూ, 'నీ మాటలు చిత్రంగా వున్నాయి. పరాక్రమం గురించి మాట్లాడుతున్నావు, యుద్ధం చేయమనవు గదా? నేనిప్పుడు కంకణం ధరించి ఉన్నాను మరి!' అని వినోదంగా అన్నాడు.

వామనుడు, 'ఎంత మాట! ఏదో నాతో పరిహాసం ఆడావు గానీ, మహోన్నత బలవిక్రముడివైన నీ ముందరనేనెక్కడ? అంతులేని దానాలు చేస్తున్న నీ కీర్తిని విని దానంకోసంవచ్చాను!' అన్నాడు. 'అలాగే! ఏమడిగినా ఇస్తాను!' అన్నాడు బలి.

వారిద్దరి సంభాషణను ఆలకిస్తున్న శుక్రాచార్యుడు, 'నిన్ను వంచించి, నీ సర్వస్వాన్నీ హరించడానికి విష్ణువే వామనుడిగా వచ్చాడు. ఎటువంటి దానం వద్దు!' అని హెచ్చరించాడు.

'విష్ణువంతటి వాడు దేహీ అని చేయిచాచగా, నా చేయి మీద కావడం అదృష్టమే కాకుండా, నా ఘనవిజయాన్ని చాటుతుంది! అంతేగాక, మాట తప్పడం దోషం కదా గురుదేవా!' అన్న బలి మాటలకు, 'ఆత్మరక్షణ విషయంలో అది అసత్యం అనిపించుకోదు. తనకు మాలిన ధర్మం ఆత్మహత్యా పాతకంతో సమానం!' అని గురువు నచ్చచెప్ప చూశాడు.

'ఏది ఏమైనా, అతడు నన్నేమిచేసినా, నేనేమైపోయినా అది నా ఓటమి కాదు, ధర్మవీరమే అవుతుంది! శిబి ప్రముఖుల్లా దానశీలుడిని అనిపించుకోవాలనే కీర్తికాంక్ష కూడా లేదు. అడిగినది ఇస్తానన్న మాట తప్పి భీరువు అనిపించు కోవడం నాకు సాధ్యం కాదు' అన్న బలి సమాధానంతో కోపించిన శుక్రుడు, 'గురువు హితాన్ని పెడచెవిన

ఆధ్యాత్మికం

మిగిలిన పూలన్నీ ఒక ఎత్తు. పొగడ/పారిజాతం పూలు ఒక ఎత్తు. వాటిని జ్ఞాపకం చేసుకున్న తక్షణం వాటి పరిమళాన్ని ఆస్వాదిస్తున్న అనుభూతి కలుగుతుంది. రాలిన పొగడపూలు తెల్లదనం నుంచి గోధుమ వన్నెకు మారినా సువాసన కోల్పోవు. ఎండిన తరువాత కూడా చాలా కాలంపాటు ఈ పూలు తమ పరిమళం కోల్పోవు. అప్పట్లో ఆడపిల్లలు పొగడ పూలను ఏరుకుని, వాటి మధ్యన ఉండే బొడ్డులోని రంధ్రంగుండా సూది జొనిపి మాలలుగా గుచ్చి తలలో పెట్టుకునేవారు. కొందరయితే ఆ పూలను కొబ్బరి నూనెలో వేసుకునేవారు. పొగడపూల పరిమళాన్ని పొగడుతూ విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ ఎన్నో కవితలు రాశారు. శాంతి నికేతన్‌లో ఒక వీధికి ఇరువైపులా తనకు అత్యంత ప్రీతిపాత్రమైన పొగడచెట్లనే పెంచుకుని వీధికి 'బకుల్ బీథి' (పొగడ వీధి) అని పేరు పెట్టుకున్నారట.

సంస్కృతంలో పొగడను 'వకుళః' ('రోగాలను పోగొట్టేది'), 'కేసరః' ('మంచి ఆకారం, సుగంధం కలిగి శిరస్సున ధరించేది') అని పేర్లున్నాయి. దీనినే కొందరు 'సింహ కేసర' అనీ అంటున్నారు. పొగడను బెంగాలీ భాషలో 'బకుల్' అంటారు. సంస్కృత నామాలు 'వకుళః' లేక 'బకుళః' నుంచి ఇది ఏర్పడిందంటారు. పొగడ పువ్వు నక్షత్రాన్ని పోలివుండడాన్ని బట్టి దీనికాపేరు. శ్రీకృష్ణుడికి పొగడ పూలంటే అమిత ఇష్టమట. బృందావనంలోని పొగడ చెట్ల నీడలలోనే గోపికలతో ఆయన ఆటపాటలన్నీ సాగేవట. వకుళమాత శ్రీవేంకటేశ్వరునికి రోజూ పొగడపూల మాలను అలంకరించేదట.

పొగడ చెట్టు సమున్నతంగా పెరిగే సతతహరిత వృక్షం. ఇది 120 అడుగుల ఎత్తువరకూ కూడా పెరుగుతుంది. మొదలు చుట్టుకొలత 9 అడుగు

# ... వామనా!!

పెడుతున్న నీవు సర్వస్వాన్నీ, రాజ్యాన్నీ కోల్పోతావు!' అని శపించినట్టు అన్నాడు.

బలిచక్రవర్తి, 'గురుదేవా! నన్ను శపించావని అనవసరంగా మాట పడ్డావే గానీ, నేను అన్నిటికి తల ఒగ్గే దానం ఇవ్వడానికి సిద్ధపడ్డాను గదా! గురుధిక్కారంతో పొందిన శాపాన్ని విష్ణువు అమలు చేశాడే గాని, బలిని వంచించ లేదని విష్ణువుకు మాట రాకుండా నీ శాపం మేలు చేసింది! మీ శాపాన్ని సంతోషంగా స్వీకరిస్తున్నాను!' అన్నాడు.

శుక్రుడు తెల్లబోయి తలవంచుకున్నాడు. అయినా దానయత్నాన్ని అడ్డగించే ప్రయత్నం మానలేదు. బలి వామనుడి సమీపిస్తుండగా, 'దానవనాథా! విష్ణువు బిచ్చానికి వచ్చి నిన్ను బిచ్చగాడిని చేస్తాడో! అథః పాతాళానికే అణిచేస్తాడో! ఈ త్రిలోకాధిపత్యమూ, సంపదలూ, వైభవాలను దేనికి కష్టించి సంపాదించావు? శరీరం తర్వాతనే కదా ఏ ధర్మసాధన అయినా!' అన్నాడు శుక్రుడు.

'రాజ్యమూ, సంపదలూ సతతము వుండేవి కావు. ఎలా సంపాదించామో అలాగే పోగొట్టుకోవడం సహజమే కదా? శరీరం కూడా శాశ్వతం కాదు గదా! అంతేకాదు, ధర్మపాలన చేసిన ఒక దానవుడు శ్రీమహావిష్ణువుకే భిక్షపెట్టాడని దానవ కులానికంతటికీ ఘనత తెస్తుంది కదా!' అంటూ వామనుడిని సమీపించి భార్య వింధ్యావళి స్వర్ణ కలశంతో నీళ్లు పోయగా, బంగారు పళ్లెంలో వామనుడి పాదాలు కడిగి, భక్తితో శిరసున చల్లుకొని 'వామనరూపా! నీవంటి వాడు దానం కోసం రావడం నా సుకృతం! నీకేం కావాలో అడుగు! సిరులు, సంపదలు, భవంతులు, మణులు, సుందరీమణులు, సస్యక్షేత్రాలు, సామ్రాజ్య సర్వమూ, నా తనువు... అన్నీ నీవే!' అన్నాడు.

వామనుడు, 'మహాబలీ! నీవ్వు వల్లించినవన్నీ నా కెందుకు? కృష్ణాజినం పరుచుక్కూర్చొని బ్రహ్మనిష్ఠ జరుపుకోవడానికి నా చిట్టిపాదాలతో మూడు అడుగుల చోటు చాలు! మూడడుగుల నేల, నీ దిగంత పర్యంతమైన సామ్రాజ్యంలో స్వల్పాతి స్వల్పమే అయినా నాకు అదే ముల్లోకాలకు సాటి!' అన్నాడు. 'సరే! ఆ మూడడుగులే పుచ్చుకో!' అంటూ బలి ధారాదత్తం చేయబోగా కలశం నుంచి నీరు పడలేదు. శుక్రుడు సూక్ష్మరూపంతో జలకలశం తొండంలో అడ్డుపడి జలధారకు ఆటంకం కలిగించాడు. గమనించిన వామనుడు దర్భపుడకతో పొడిచాడు. ఫలితంగా శుక్రుడు ఒంటికన్ను వాడయ్యాడు.

దానవిధి పూర్తి కాగానే, 'నీ అడుగులతో మూడు అడుగులు నేల కొలిచి తీసుకోవడమే తరవాయి!' అన్న బలి సూచనతో, వామనుడు అమాంతంగా అలాఅలా పెరిగి పొడవు, వెడల్పు, ఎత్తులతో క్రింద, మధ్య, మీద అనే మూడింటినీ ఆక్రమించాడు. ఒక పాదంతో భూమి అంతటినీ కొలిచాడు. త్రివిక్రముడైన విష్ణువు పాదం నీడలో భూతలమంతా క్షణకాలం పాటుగా గాఢాంధకారం కమ్ముకొంది. తరువాత ఆకాశాన్నంతటినీ కొలిచాడు. సూర్య చంద్రాది గ్రహాలు, నక్షత్రమండలాలన్నీ ఆయన పాదానికి అంటుకొన్న రేణువులుగా కనిపించాయి. అప్పుడు బ్రహ్మ తన కమండలంలోని జలంతో విష్ణుపాదాన్ని అభిషేకించాడు. అలా జారిన నీరు ఆకాశగంగగా స్వర్గసీమలో మందాకినిగా ప్రవహించింది.

'బలిచక్రవర్తీ! మూడో అడుగు ఎక్కడ?' అన్న త్రివిక్రముడి ప్రశ్నకు 'ఇదిగో' అంటూ శిరస్సు చూపాడు. విశ్వరూపాన్ని చాలించిన విష్ణువు, 'బలీ! భూమ్యాకాశాల్ని సంపూర్ణంగా కొలిచిన నా పాదం నీ తలను పూర్తిగా కొలవలేక పోతున్నది సుమీ!' అన్నాడు.

ఆ సమయానికి అక్కడికి చేరిన ప్రహ్లాదుడు, 'నా మనుమడు బలి నీకు శత్రువు కాదు. అతడిని అనుగ్రహించు!' అని వామనుడిని వేడుకున్నాడు. బలి భార్య వింధ్యావళి చేతులు జోడించి, 'వామనావతారా! నా భర్తకు ఎటువంటి హాని కలగకుండా అనుగ్రహించడం నీకు ఉచితం!' ప్రార్థించింది. కరుణించిన వామనుడు, 'అమ్మా! నీ భర్తకు హాని తలపెట్టడం ఎవ్వరికీ ఎప్పుడూ శక్యం కాని పని. అందువల్లనే కదా నేనే వచ్చి దానం పుచ్చుకున్నాను! అతని ధర్మబలం అలాంటిది. బలిచక్రవర్తీ! నీకు సాటి ఇదివరకు లేదు, ఇకముందు ఉండబోదు. ఆదర్శ పాలకులైన చక్రవర్తులలో నీ పేరే మొదటిది. నిన్ను సుతలానికి పంపుతున్నాను. పాతాళలోకాలకు అధిపతిగా శాంతిసుఖాలతో చిరంజీవిగా వుంటావు. నీ భార్య, నీ తాత ప్రహ్లాదుడు నీతోనే వుంటారు. నీ సుతల ద్వారాన్ని, నేనిప్పుడు కనబడుతున్నట్లే దండపాణినై కాపలాకాస్తూ, నీకు రక్షగా ఉంటాను' అని ఆశీర్వదించి అంతర్ధానమయ్యాడు. ★



✻ 'మొక్క'బడి ✻

## కృష్ణ ప్రియం 'పొగడ'

లుండే వృక్షాలు కూడా అక్కడక్కడా కనుపిస్తాయి. దీని కాండం ముదురు గోధుమ రంగులో నెర్రెలు విచ్చి ఉంటుంది. చెట్టంతా ఎప్పుడూ ఆకులు ఒత్తుగా ఉంటాయి. అందుకే నీడనిచ్చే వృక్షాలలో పొగడది ఓ ప్రత్యేకమైన స్థానం. పొగడ చెట్లు దక్షిణ భారతదేశ మంతటా, ఇంకా అండమాన్ దీవులలోని సతత హరితారణ్యాలలోనూ, బెంగాల్, బర్మా అడవులలోనూ సహజంగా పెరుగుతాయి.

దీని కలప దృఢంగా, మన్నికగా, బరువుగా ఉంటుంది. భూమిలో పాతిపెట్టినా అది పది–పదిహేను సంవత్సరాల పాటు కూడా చెడిపోకుండా ఉంటుంది. అందుకే గృహోపకరణాలు, కాబినెట్ వర్క్, పనిముట్ల పిడుల తయారీ, చేతి కర్రలు, ఫొటో ఫ్రేములు, సంగీత వాద్యాల తయారీలో ఈ కలపను ఉపయోగిస్తారు. భవన నిర్మాణంలోనూ, వంతెనలు, బోట్లు, తెడ్లు, తెరచాప కొయ్యలు, వ్యవసాయ పనిముట్లు, బండ్లు, నూనె గానుగలు వగైరాల తయారీలోనూ కూడా వినియోగిస్తారు.

కొందరు ఈ పూలను దిండ్లలో దూదికి బదులుగా నింపడానికి వాడతారు. ఇది ఒక విధమైన మత్తు కలిగి సుఖనిద్ర పట్టేలా చేస్తుంది. ఈ చెట్టు లేత కొమ్మలను పశువులకు పచ్చి మేతగా వేస్తారు. కొందరు పళ్లు తోముకునే (పందుము) పుల్లలుగా వాడతారు. ఈ పూలనుంచి డిస్టిలేషన్ ప్రక్రియద్వారా ఒక అత్తరు తీస్తారు. దానిని పరిమళ ద్రవ్యాలు, ఉత్ప్రేరకాల తయారీలో ఉపయోగిస్తారు.

పచ్చి పొగడ కాయలు స్రావాల్ని ఆపుతాయి. ఈ వృక్షం కాండంపై బెరడు బలవర్ధకమే కాక జ్వరహారిణి కూడా. గింజలు విరేచనకారిగా పనిచేస్తాయి. పూలు, పళ్ల నుంచి తయారుచేసే జిగురు వంటి ద్రావకాన్ని గాయాలు, పుళ్ల నివారణకు ఉపయోగిస్తారు. ★




**6**

**రా**త్రి చాలా పొద్దుపోయింది. అడవి అణువణువూ అంధకారమయం. కానీ అరణ్యం పైన మాత్రం వెన్నెల. అలా అని అది పున్నమి రాత్రి కూడా కాదు. పలచని వెన్నెల ఛాయామాత్రంగా సొగసుగా పరుచుకుని ఉంది. ఆ సన్నని వెలుతురులో మఠం రెండవ కొస ఏమీ కనిపించడం లేదు. ఆ మైదానం సుదూర తీరాలలో ఏం జరుగుతున్నదో అసలే అంతుపట్టదు. ఈ మఠానికి సమీపంలోనే మూర్షిదాబాదు నుండి కలకత్తాకు వెళ్లే రహదారి ఉన్నది, విశాలమైనది. రహదారి పక్కగా ఒక కొండ ఉంది. దాని మీద మామిడిచెట్లు అనేకం ఉన్నాయి. కొండగాలికి తలలు ఊపుతున్న ఈ చెట్ల ఉపరి భాగాలు వెన్నెల వెలుగులో ప్రకాశిస్తున్నాయి.

బ్రహ్మచారి ఈ కొండ మీద నిలబడి దేనికోసమో పరకాయించి వింటున్నాడు. ఆయన ఏం వింటున్నాడో ఊహించలేం. ఈ అనంత అరణ్యంలో పరిపూర్ణమైన శాంతి ఆవరించింది. అప్పుడప్పుడూ ఆకుల మర్మర ధ్వని మాత్రం వినిపిస్తున్నది. ఈ అడవంతా కొండ మూలస్థానంలో ఉంది. పైన కొండ, కింద అడవి. వెనక వైపున ఇంత క్రితం చెప్పిన రహదారి. అక్కడ ఏమి చప్పుడు వినవచ్చిందోగాని బ్రహ్మచారి అటు వైపుగా నడక సాగించాడు. ఆయన భయానకమైన అరణ్యంలో అడుగుపెట్టాడు. ఒక మెరక ప్రదేశంలో చెట్ల కింద చాలామంది మనుషులు కూర్చుని ఉన్నారు. వారు ఒడ్డూ పొడుగూ ఉన్న మనుషులు. బలవంతులు. అదీగాక ఆయుధాలతో ఉన్నారు. చెట్ల శాఖలు, ఆకుల సందులలో నుండి చంద్ర కిరణాల వెలుతురు అప్పుడప్పుడు ఈ ఆయుధాల మీద ప్రసరించి వాటిని మెరిసేటట్టు చేస్తున్నాయి. అక్కడ దాదాపు రెండువందల మంది కూర్చుని ఉన్నారు. అందరూ మౌనంగా కిక్కురుమనకుండా కూర్చున్నారు. బ్రహ్మచారి వారికి వెనకగా వెళ్లి నిలబడ్డాడు. వారికి ఏదో సైగచేశాడు. ఎవరూ లేవలేదు మాట్లాడలేదు. ఎవరికోసమో వెదుకుతున్నట్లు బ్రహ్మచారి అందరినీ పరిశీలనగా చూశాడు.





చివరకు ఒక వ్యక్తి భుజం తట్టి లేవదీసి దగ్గరకు తీసుకున్నాడు.

బ్రహ్మచారి వెదికి తీసుకువచ్చిన వ్యక్తి మాంచి బలిష్ఠుడు, యువకుడు. సాధుసంతులు ధరించే వస్త్రాలు ధరించాడు. భగవదర్పిత దివ్య చందన లేపన శరీరుడై ఉన్నాడు. అతడిని కొంచెం పక్కకు తీసుకు వెళ్లి, బ్రహ్మచారి ఇలా అన్నాడు. "భవానందుడా! మహేంద్రసింహుడి గురించి ఏమైనా వార్త తెలిసిందా?"

"ఈరోజు ఉదయం అతడు భార్యను, పిల్లను వెంటబెట్టుకుని ఇంటినుండి బయలువెడలాడు. బస్తీవైపు నడిచాడు...ఒక సత్రం చేరినట్టు తెలిసింది!" జవాబిచ్చాడు భవానంద.

బ్రహ్మచారి మధ్యలోనే అందుకుని " ఆ సంగతి నాకు తెలుసు. కానీ దారిలో గందరగోళం జరిగింది కదా! ఎవరో అపహరించుకుపోయారు కదా! ఆ పని ఎవరు చేశారు ఆ గందరగోళమంతా? తెలిసిందా?"

"నేను అనుకుంటున్నది ఏమిటంటే, ఆ గ్రామ రైతులే చేసివుండాలి. గ్రామాలలోని రైతులు కడుపుమంటకు ఆగలేక ఇలా తయారవుతున్నారు. ఇప్పుడు అందరూ దొంగలుగా, దారిదోపిడీలు చేసే వాళ్లుగా మారిపోతున్నారు. ఈరోజు మేం కూడా దోపిడీ చేశాం. కొత్వాలు దొరగారి ధాన్యం వెడుతూ ఉంటే అటకాయించాం. ఇంగ్లీషు వాళ్ల పోలీసు అధికారి కోసం వెళుతున్న రెండు మణుగుల బియ్యం. అదంతా లాక్కుని వైష్ణవులకు భోగం చేశాం."

"దొంగల చేతిలోనించి అతడి భార్యను, కుమార్తెను మాత్రం నేనే ఈ రోజు రక్షించాను. వారిద్దరూ ఇప్పుడు మఠంలో ఉన్నారు. ఇప్పుడు నీమీద పెద్ద భారం ఉంది. నీవు మహేంద్రుడు ఎక్కడున్నాడో వెదికి, అతని భార్యనూ, పిల్లనూ అతనికి అప్పగించు. ఇక్కడి పని జీవానందునకు చెప్పి వెళ్లు!" అన్నాడు బ్రహ్మచారి.




భవానందుడు అలాగేనని చెప్పి వెళ్లాడు. అప్పుడు బ్రహ్మచారి రెండవ దిక్కుగా వెళ్లిపోయాడు.

**7**

సత్రంలో కూర్చుని ఉన్నందువల్ల, ఆలోచిస్తూ ఉన్నందువల్ల ఏమీ ప్రయోజనం లేదని మహేంద్రుడు అక్కడ నుండి వెళ్లిపోయాడు. నగరంలోనికి వెళ్లి భార్యా సుతల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించాలనుకున్నాడు. కొంతదూరం వెళ్లగా ఒక దృశ్యం అగుపించింది. కొన్ని ఎడ్లబళ్లు వెడుతున్నాయి. వాటికి రెండు వైపులా సాయుధులైన సిపాయిలు ఉన్నారు. వాళ్లు ఆంగ్ల సైన్యానికి చెందినవాళ్లే. అప్పుడు వంగదేశం ఇంగ్లీషు వారి అదుపాజ్ఞలలోనే ఉంది.

వంగ సంవత్సరం 1176 (క్రీ.శ.1769) నాటికి వంగ రాష్ట్రం మీద ఆంగ్లేయులకు శాసనాధికారం లేదు. అప్పటికి ఆంగ్లేయులు బంగాళా దేశానికి దివానులు మాత్రమే. వారు పన్నులు మాత్రం వసూలు చేసుకుంటారు. అందులో మాత్రం మహా ప్రజ్ఞాశాలురని పేరుంది. దేశరక్షణ బాధ్యత వారికి లేదు. కుల సంపదల రక్షణ విషయంలో విశ్వాస ఘాతకుడు, మనుష్య జాతికే కళంకం తెచ్చిన వాడు మీర్జాఫర్ చేతులలోనే వుంది. మీర్జాఫర్ ఆత్మరక్షణ కూడా చేసుకోలేని బలహీనుడు. ఇంక అతడు బంగాళా దేశాన్ని, దేశప్రజలను రక్షించగలిగేది ఏమి ఉంటుంది? మీర్జాఫర్ కడుపునిండా తాగి పడుకుంటాడు. అతడు అంతకంటే చేయగలిగేది ఏమీ ఉండదు. ఆంగ్లేయులే పనంతా చేసుకుంటున్నారు. వంగదేశీయులు ఏడుస్తూ ఉండిపోయారు.

వంగదేశీయుల డబ్బు ఆంగ్లేయులకు ప్రాప్తం ఉన్నప్పటికీ, శాసనాధికారం మటుకు ఇంకా నవాబు దగ్గరే ఉంది. ఆంగ్లేయులు పన్నులు వసూలు చేస్తున్న తావులలో తమ తమ కలెక్టర్లను నియమించుకున్నారు. వీరి ద్వారా వసూలు అయిన డబ్బు కలకత్తా వెళ్లిపోతోంది. జనం ఆకలి బాధతో చచ్చిపోతున్నారు. కలెక్టర్లు డబ్బు వసూలు చేయటం మటుకు మానడం లేదు. కాని పన్నులు పూర్తిగా వసూలు కావడం లేదు. కారణం ఏమిటంటే, భూమాత అనుగ్రహం లేనప్పుడు అన్నీ సవ్యంగా ఎలా జరుగుతాయి? ప్రాప్తించిన డబ్బు మటుకు బండి మీద వేసి సిపాయిల కాపలాతో కలకత్తా పంపివేస్తున్నారు. ఈ డబ్బు ఇంగ్లీషు వారి కంపెనీ ఖజానాలో జమ అవుతోంది. ఆ రోజులలో దారిదోపిడి దొంగల భయం ఎక్కువ. అందుచేతనే ప్రతి బండికి ఇటు అటు ముందు వెనుక ఏబది మంది సిపాయిల బలగంతో డబ్బు కలకత్తాకు చేరుతోంది. సాయుధులయిన సిపాయిలు నిర్భయంగా ఈ పనిని నిర్వహించగలుగుతున్నారు. పగలైతే ఎండవేడిమి అంతా తమపరమే అవుతుందని సిపాయిలు రాత్రిపూట ప్రయాణం చేస్తున్నారు. ఇప్పుడు మహేంద్రుడు ప్రయాణం చేస్తున్న రహదారి లోనే ఒక గుంపు సిపాయిలు, ఖజానాతో నడుస్తున్నారు. మహేంద్రుని నడకకు అంతరాయం కలిగింది. అందుకని అతడు ఒకపక్కకు తప్పుకున్నాడు. సిపాయిల కంటపడితే వారు దొంగగా భావించి ఏదేనా గందరగోళం చేస్తారని వారు పూర్తిగా వెళ్లిపోయేంతవరకు అడవిలో పక్కగా ఒదిగి ఉందామనుకున్నాడు.

అతడు ఇంత జాగ్రత్తగా ఆలోచించినా, ఒక సిపాయి చూడనే చూశాడు. "అదుగో, ఒక దొంగ పారిపోతున్నాడు" అన్నాడు. మహేంద్రుని చేతిలో తుపాకి ఉంది. అందుచేత సిపాయి ఇంత దృఢంగా

నిర్ణయానికి రాగలిగాడు. సిపాయీ పరుగు పరుగున వచ్చి మహేంద్రుడిని పట్టుకున్నాడు. మహేంద్రుడిని దెబ్బలు కొట్టి అతని తుపాకి లాక్కున్నాడు. మహేంద్రుడు నిరాయుధుడయ్యాడు. అయినా అతని కోపం కట్టలు తెంచుకు పారుతోంది. సిపాయీని కొట్టాడు. వాడు స్మృతి తప్పి కింద పడిపోయాడు. తరువాత ఇద్దరు ముగ్గురు సిపాయీలు ముందుకు వచ్చారు. మహేంద్రుడిని పట్టుకున్నారు. తమ సేనాపతి దగ్గరకు తీసుకువెళ్లారు. సిపాయీలలో ఒకడిని చంపివేశాడని అభియోగం తెచ్చారు. సేనాపతి అప్పటి పరిస్థితిలో బాగా మద్యపానం చేసివున్నాడు. "దొంగను పట్టుకుని పెళ్లి చేయండి!" అని ఉత్తరువు ఇచ్చాడు. సాయుధుడై ఉన్న వాడికి పెళ్లి చేయటం ఏమిటని అనుమానం వచ్చింది సిపాయీలకు. వారు మహేంద్రుడిని చేతులు కాళ్లు కట్టివేసి బండిలో పడవేశారు. ఇంత మంది సిపాయీలు ఉన్నప్పుడు తిరుగబడి ఏమాత్రం ప్రయోజనం లేదని మిన్నకుండిపోయాడు మహేంద్రుడు. అదీగాక తన భార్య, కుమార్తె ఏమైనారో తెలియక పుట్టెడు దుఃఖంలో మునిగి ఉన్నాడు అప్పటికే. అందుచేత అతడికి చనిపోవడమే మంచిపనిగా కనిపిస్తోంది. ఆత్మరక్షణ కోసం ఎటువంటి గట్టి పనీ చేయదలుచుకోలేదు. సిపాయీలు అతడిని బండికి గట్టిగా కట్టారు. మళ్లీ సిపాయీలు బండి పక్కన బారులు తీరి, యథాప్రకారం నడుస్తున్నారు.

**8**

బ్రహ్మచారి ఆజ్ఞ తీసుకున్న భవానందుడు మంత్ర జపం చేసుకొని, దైవస్తోత్రం హరికీర్తన చేసుకుంటూ సత్రంవైపు ప్రయాణం సాగించాడు. మహేంద్రుడికి భార్యాకూతుళ్ల వియోగం జరిగింది ఈ సత్రం పరిసరాలలోనే. మహేంద్రుడు ఏమైనాడో తెలుసుకోవాలంటే, దాని కోసం అన్వేషణ ఇక్కడినుండే ప్రారంభం కావాలని భవానందుడు నిశ్చయించుకున్నాడు.

ఆ రోజులలో ఆధునికమైన రహస్య దారులు లేవు. ఏ నగరంనుండయినా కలకత్తా వెళ్లవలెనంటే, మొగలు సామ్రాట్టులు నిర్మించిన రాస్తాలో నడిచి వెళ్లవలసిందే. మహేంద్రుడు పదచిహ్న గ్రామం నుండి కలకత్తాకు వెడుతున్నాడు. ఈ రహదారి దక్షిణం నుండి ఉత్తరానికి వెడుతోంది. ఆ దారులన్నీ భవానందకు కూడా చిరపరిచితమే. ఈ రహదారిలోనే భవానందుడు కూడా సిపాయిలను కలుసుకోవడం తటస్థించింది. దొంగలు తమను దోచుకుందుకు ప్రయత్నం చేస్తారని సిపాయీలకు రూఢి అయిన నమ్మకం. అదీగాక ఒక దొంగ దొరికిపోయి బండిలో బందీగా ఉన్నాడు. అందుచేత సిపాయిలు భవానందుడిని చూడడంతోటే అతడు కూడా దొంగల ముఠాకు చెంది ఉంటాడని తీర్మానించుకున్నారు. అతన్ని కూడా పట్టుకున్నారు. "నన్నెందుకు పట్టుకుంటారు?" అన్నాడు భవానందుడు. "నీవు దొంగవు" అని బదులు చెప్పాడు సిపాయీ. "కనిపించడం లేదా నా కాషాయవస్త్రాలు? దొంగలు ఇలా ఉంటారా ఏమిటి?" తిరిగి ప్రశ్నించాడు భవానంద.

"ఈ రోజులలో సన్యాసులు కూడా దొంగతనాలు చేస్తూనే ఉన్నారు." అంతే తీవ్రంగా జవాబిచ్చాడు సిపాయీ.



సిపాయీలు ఇంక నిశ్చింతగా కోలాహలంగా నడవసాగారు. బండి చప్పుడు చేసుకుంటూ ముందుకు నడుస్తోంది. అప్పుడు భవానందుడు అతి నింపాదిగా "మహేంద్రసింహా! నేను నిన్ను గుర్తుపట్టాను. నీకు సహాయం చేయటానికే ఇక్కడికి వచ్చాను. నేనెవరో నీవు ఇప్పుడే తెలుసుకోవలసిన అవసరం లేదు. నేను చెప్పేది మటుకు శ్రద్ధగా విను. నీచేతి కట్లు బండి చక్రాల మీద ఉంచు."

ఈ మాటలు అంటూనే సిపాయి భవానందుడి మెడమీద గట్టిగా కొట్టాడు. కోపంతో భవానందుని నేత్రాలు ఎర్రబారినాయి. కాని పైకి ఏమీ అనలేదు. వినయస్వరంతో "అయ్యా! నన్ను ఏం చేయమంటారో ఆజ్ఞాపించండి!"

ఈ వినయస్వరంతో సంతుష్టి కలిగింది సిపాయికి. "ఈ మూట నెత్తిన పెట్టుకు నడువు!" అంటూ బరువైన మూట అతడినెత్తికి ఎత్తాడు. కాని ఇంతలోనే సిపాయిలలో మరొకడు ఇలా అరిచాడు. "వొద్దు వొద్దు. అలా వదిలి వేస్తే పరుగులు తీస్తాడు. వీడిని కూడా ఇందాకటివాడిమాదిరిగా కట్టి పడేద్దాం!" అన్నాడు.

ఈ మాటలు వినడంతోటే ఇందాకటి బందీని ఎక్కడ కట్టివేశారో చూడాలని భవానందునకు ఉత్కంఠ కలిగింది. తన నెత్తిమీది మూటను కింద పడవేసి, సిపాయీ దవడ మీద గట్టిగా దెబ్బతీశాడు. అప్పుడు సిపాయీలు అతడిని కూడా బంధించి మహేంద్రుడిని కట్టివేసిన చోటికే చేర్చారు. భవానందుడు మొదటి బందీని చూడడంతోటే, ఇతడే మహేంద్రుడు అని గ్రహించగలిగాడు.

సిపాయీలు ఇంక నిశ్చింతగా కోలాహలంగా నడవసాగారు. బండి చప్పుడు చేసుకుంటూ ముందుకు నడుస్తోంది. అప్పుడు భవానందుడు అతి నింపాదిగా "మహేంద్రసింహా! నేను నిన్ను గుర్తుపట్టాను. నీకు సహాయం చేయటానికే ఇక్కడికి వచ్చాను. నేనెవరో నీవు ఇప్పుడే తెలుసుకోవలసిన అవసరం లేదు. నేను చెప్పేది మటుకు శ్రద్ధగా విను. నీచేతి కట్లు బండి చక్రాల మీద ఉంచు."

మహేంద్రుడు విస్మితుడైనాడు. అతడు ఏమీ మాట్లాడకుండా భవానందుడు చెప్పినట్లుగా చేశాడు. బండి చక్రం విసురుకు అతని చేతి బంధనాలు సడలిపోయినాయి. ఈ విధంగా చేతికట్లు తొలగించుకుని, కాళ్ల కట్లు కూడా తొలగించుకున్నాడు. భవానందుడు కూడా విముక్తుడు అయినాడు. ఇద్దరూ బండి మీద నిరామయంగా కూర్చొని వున్నారు. ఈ

బ్రహ్మచారి కొండమీద ఎక్కి, నాలుగు రోడ్లను పరికించి చూచిన రాస్తాగుండా ఈ సిపాయిలు వెళ్లవలసి ఉంది. ఆ అరణ్య మధ్యంలో వారికి ఇంకొక మనిషి అక్కడ నిలబడి ఉండడం కనిపించింది.

సిపాయీలలో ఒకడు అతడిని పట్టుకోవటానికి పరుగు ప్రారంభించాడు. ఇది గమనించి కూడా అక్కడ నిలబడి ఉన్న మనిషి పారిపోవటానికి ప్రయత్నం చేయలేదు. అలాగే నిలబడి ఉన్నాడు. సిపాయీ దగ్గరగా వచ్చి అతడిని బంధించి వేసినప్పుడు కూడా అతడు ఏమీ మాట్లాడలేదు. సిపాయిలు ఇతడి నెత్తిమీద బరువైన మూట పెట్టి నడిపించసాగారు. అప్పుడు హవల్దారు సిపాయీల వెనకగా నడుస్తున్నాడు. ఇంతలో పిస్తోలు పేలిన చప్పుడైంది. హవల్దారు పిస్తోలు దెబ్బ తగిలి కిందికి వాలిపోయాడు. "ఈ దొంగ వెధవ మన హవల్దారును చంపేశాడు" అంటూ ఒక సిపాయి కొత్తగా దొరికిన ఆసామీ చేయి పట్టుకున్నాడు. కాని అతని చేతిలో ఇప్పుడు కూడా పిస్తోలు ఉంది. పిస్తోలుతో సిపాయీ తల మీద బాదాడు. సిపాయీ ఈ దెబ్బకు నేల కొరిగాడు. ఈ సమయంలో "హరి హరి!" అనుకుంటూ రెండు వందలమంది వ్యక్తులు సిపాయిలను చుట్టుముట్టారు. సిపాయీలు యజమాని రాక కోసం ఎదురు చూస్తున్నారు.

యజమాని దొంగలముఠా వచ్చిందని గ్రహించాడు. బండి దగ్గరకు వచ్చి నిలిచాడు. ఆంగ్ల సిపాయీలకు ఆపద సమయంలో మత్తు దిగిపోతుంది. బండి చుట్టూ వలయాకారంలో నిలిచారు. ఇంతలో ఎవరో సిపాయిల యజమాని నడుముకు బిగించి వున్న కత్తిని లాగారు. ఆ కత్తితోనే యజమాని తల నరికారు. ఆ తల నేల మీద పడిపోయింది. గుర్రం మీద నుండి అతడి శరీరం కూడా కిందికి ఒరిగిపోయింది.

(సశేషం)



**అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) తాజా గణాంకాల ప్రకారం భారతదేశం బ్రిటన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. బ్రిటన్ ఆరో స్థానానికి పడిపోయింది. జనాభా పరంగా ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న మన దేశం కరోనా మహమ్మారి సృష్టించిన కష్టాలను, సవాళ్లను తట్టుకొని మరీ నిలబడింది.**

# ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమంతా ఆజాదీ కా అమృతోత్సవాలు జరుపుకుంటున్న శుభ తరుణంలో ఈ విషయం మనకు మరింత ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలిగిస్తుంది. మన దేశాన్ని వలస రాజ్యంగా మార్చి, సుమారు రెండు వందల సంవత్సరాలు మనల్ని బానిసలుగా చేసి పాలించిన బ్రిటన్‌ను వెనక్కి నెట్టడం పట్ల సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు హర్షం వక్తం చేస్తున్నారు. మన దేశాన్ని ప్రపంచంలోనే బలమైన ఆర్థికశక్తిగా నిలపడం వెనక ప్రధాని నరేంద్ర మోదీ వ్యూహం, కృషి ఎనలేనిదని పలువురు కేంద్రమంత్రులు, ఆర్థికవేత్తలు అభినందనలు తెలుపుతున్నారు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ సీఈవో ఉదయ్ కోటక్, మోదీ మంత్రం ఫలించిందని ట్వీట్ చేశారు. పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా 'కర్మ సిద్ధాంతం' పని చేసిందని, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన భారతీయులందరికీ ఇది నిజమైన నివాళి' అని ట్వీట్ చేశారు. కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయ సంస్కరణలు, పనితీరు, పరివర్తన అన్న మంత్రంతోనే విజయం సాధించామని, ఈ గొప్పదనం భారత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందని ట్విటర్లో పేర్కొన్నారు.

దశాబ్దం క్రితం పదకొండో స్థానంలో ఉన్న భారత్ ఇప్పుడు ఆరు స్థానాలు ఎగబాకి ఐదో స్థానాన్ని దక్కించుకుంది. 2021 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో మన ఆర్థిక వ్యవస్థ పరిమాణం 854.7 బిలియన్ డాలర్లు. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ పరిమాణం 816 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ ఏడాది భారత రూపాయితో పోల్చితే బ్రిటన్ పౌండ్ విలువ 8% మేరకు క్షీణించింది. మరోవైపు ఈ ఏడాది భారత్ ఆర్థికవృద్ధి 7 శాతానికి పైగా నమోదు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. 2021-22లో మన దేశం 8.7% వృద్ధి నమోదు చేసింది. అయితే తలసరి ఆదాయం, మానవ అభివృద్ధి సూచీలో మాత్రం మనం బ్రిటన్ కంటే వెనుకబడి ఉండడం గమనార్హం. విద్య, ఆరోగ్యం, ప్రజల జీవన ప్రమాణాలను పరిగణనలోనికి తీసుకొని దీనిని రూపొందిస్తారు.

2022 మార్చి చివరి నాటికి భారత్ ప్రపంచంలోనే శక్తిమంతమైన ఆర్థిక దేశాల్లో అయిదో స్థానంలో ఉందని బ్లూమ్బర్గ్ ఎకనామిక్ న్యూస్ సంస్థ తాజా కథనంలో వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి సేకరించిన జీడీపీ గణాంకాలు, డాలర్‌తో మారకపు రేటు ఆధారంగా సంస్థ లెక్కలు వేసి నివేదికను రూపొందించింది. ప్రపంచంలో శక్తిమంతమైన ఆర్థిక దేశంగా అమెరికా మొదటి స్థానంలో, చైనా రెండు, జపాన్, జర్మనీ వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి.

**ఆర్థిక సుడిగుండంలో బ్రిటన్!**

ప్రస్తుత పరిస్థితుల్లో బ్రిటన్ ఆర్థిక సుడిగుండంలో చిక్కుకుందనే చెప్పాలి. రోజురోజుకి ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోతోంది. ధరల మీద నియంత్రణ లేకపోవడంతో ప్రజల కొనుగోలు శక్తి కూడా తగ్గుతోంది. మున్ముందు పరిస్థితి మరింత చేజారే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలు ఆ దేశ నూతన ప్రధాని లిజ్ ట్రస్‌కు అతిపెద్ద సవాళ్లుగా మారనున్నాయి. వీటన్నింటిని ఆమె ఎలా అధిగమిస్తారో వేచిచూడాలి!

– గుగులోతు వెంకన్ననాయక్, 9573555700
'అఖిల భారత గిరిజన సమాఖ్య' జాతీయ అధ్యక్షుడు



## వాకాటి పాండురంగారావు స్మారక కథల పోటీ

జాగృతి వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచిక కోసం సుప్రసిద్ధ కథా రచయిత స్వర్గీయ వాకాటి పాండురంగారావు స్మారక 'కథల పోటీ - 2022' నిర్వహిస్తున్నాం. రచయితలకు ఆహ్వానం..

ప్రథమ
ద్వితీయ
తృతీయ
బహుమతులు
వరుసగా
రూ.12,000
రూ.7,000
రూ. 5,000

1. సమకాలీనం, చారిత్రకం, సైన్స్ ఫిక్షన్ ఇతివృత్తంతో కూడిన కథలను పంపవచ్చు. భారతీయ సామాజిక జీవనమే నేపథ్యంగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ఆంగ్ల పదాలను పరిహరించండి.
2. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఎనిమిది కథలకు రూ.1,000 చొప్పన ప్రోత్సాహక బహుమతి, సాధారణ ప్రచురణకు స్వీకరించిన ప్రతి కథకు జాగృతి పారితోషికం ఉంటాయి.
3. కథ నిడివి 1500 పదాలకు మించరాదు. ఒక రచయిత 3 కథలకు మించి పంపరాదు.
4. కథ తన స్వంతమేనని, అనువాదం, అనుసరణ కాదని, బ్లాగుల్లోనూ, వెబ్ పత్రికల్లోనూ మరెక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని; పరిశీలనలో లేదని విడిగా హామీపత్రం జతచేయాలి. హామీపత్రంలో రచయిత పేరు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి, ఫోన్ నంబర్ తప్పక రాయండి. కథ రాసిన పుటలలో ఎక్కడా రచయిత పేరు గానీ, ఇతర వివరాలేవి ఉండరాదు.
5. దీపావళి సంచిక నుంచి ఆరంభించి, వరుసగా ఈ కథలను ప్రచురిస్తాం.
6. కథలను తెలుగులో అను లేదా యూనికోడ్ ఫాంట్‌లో డిటిపి చేసి jagriticompetition@gmail.com కు మెయిల్ చేయాలి. చేతి రాత అందంగా, న్యాయనిర్ణేతలకు అర్థమయ్యేలా ఉంటే స్కాన్ చేసి పంపినా పరవాలేదు. కొట్టివేతలు ఉన్నా, సరిగా స్కాన్ చేయకున్నా పోటీకి తీసుకోలేం.
7. కథను పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపాలనుకుంటే 'కథల పోటీ' జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, జాగృతి భవన్, కాచిగూడ, హైదరాబాద్-500027 కు పంపొచ్చు. జాగృతికి కథల్ని చేర్చే బాధ్యత రచయితలదే.
8. కథల ఎంపికలో ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావులేదు. సంపాదకునిదే అంతిమ నిర్ణయం.

కథలు జాగృతికి చేరడానికి చివరి తేది : 21 సెప్టెంబర్, 2022



బ్రిటన్ నూతన ప్రధానిగా
లిజ్ ట్రస్

# కొత్త ప్రధాని.. సరికొత్త సవాళ్లు!

సహజంగా ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందన్న ఉత్కంఠత అందరికీ ఉంటుంది. స్వదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా గల కీలక, ప్రముఖ దేశాల్లో ఎన్నికలు జరిగినప్పుడు ఇలాంటి ఆసక్తి అందరిలో కాకపోయినా కొందరిలో అయినా ఉంటుంది. అందునా ఒకప్పుడు మన దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన బ్రిటన్ ఎన్నికలు అనగానే మరింత ఆసక్తి ఉంటుంది. కానీ ఈసారి ప్రధాని పదవికి అధికార కన్జర్వేటివ్ పార్టీలో గట్టిపోటీ నెలకొంది. ఇంతకు ముందు బోరిస్ జాన్సన్ మంత్రివర్గంలో కీలకమైన ఆర్థిక, విదేశాంగ మంత్రులుగా పనిచేసిన రిషి సునాక్, లిజ్ ట్రస్ బరిలోకి దిగడంతో ఆ ఉత్కంఠత, ఆసక్తి మరింత పెరిగింది. ఇందుకు కారణం లేకపోలేదు. రిషి సునాక్ ప్రవాస భారతీయుడు. లిజ్ ట్రస్ మహిళ. ఒకప్పుడు మన దేశాన్ని పాలించిన బ్రిటన్‌లో ప్రధాని పదవికి భారత సంతతికి చెందిన నాయకుడు పోటీ పడుతుంటే సహజంగానే అందరి కళ్లూ అటువైపు చూస్తుంటాయి. అందునా సునాక్ నేపథ్యం అందరికీ సుపరిచితం. ఆయన స్వయంగా భారత దిగ్గజ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి అల్లుడు కావడంతో ఇటు భారత్‌లో, అటు బ్రిటన్‌లో అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.

సునాక్ ఆషామాషీ నాయకుడేం కాదు. ఇంతకుముందు బోరిస్ జాన్సన్ వద్ద కీలకమైన ఆర్థికశాఖకు సారథిగా పనిచేసిన నాయకుడు. దీంతో సహజంగానే భారతీయులు ఆయనను విజేతగా చూడాలనుకున్నారు. ఆయన కూడా గట్టిపోటీనే ఇచ్చారు. ఇక లిజ్ ట్రస్ జాన్సన్ వద్ద కీలకమైన విదేశాంగశాఖ మంత్రిగా పనిచేశారు. సుదీర్ఘ చరిత్ర గల బ్రిటన్‌లో ప్రధాని పదవి చేపట్టనున్న మూడో మహిళ (థాచర్, థెరిసా మే తరవాత) కావడంతో మహిళా లోకం చూపు ఆమె వైపు మళ్లింది. దీంతో పోటీ రసకందాయంగా మారింది. బ్రిటన్, భారత్ మాత్రమే కాకుండా యావత్ ప్రపంచం ఈ ఎన్నికను ఆసక్తిగా గమనించింది.

తొలుత రిషి సునాక్ వైపే ఆధిక్యం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఆయనే విజేతగా నిలవగలరన్న అంచనాలూ వెలువడ్డాయి. కానీ క్రమంగా లిజ్ ట్రస్ తన స్థానాన్ని పదిలపరచుకున్నారు. అంతిమంగా ఆమె విజేతగా నిలిచారు. తన పరాజయంపై సునాక్ స్పందన సైతం హుందాగా ఉంది. సునాక్ ఓటమి భారతీయులకు ఒకింత నిరాశ కలిగించిన మాట వాస్తవం. అయినప్పటికీ ఇక్కడ ఒక విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. అటు రిషి, ఇటు ట్రస్ ఇద్దరూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని కనబరచడం విశేషం. ఎన్నికల ప్రచారంలో వ్యక్తిగత దూషణలకు దిగకుండా, తాము గెలిస్తే దేశ ప్రగతికి ఏ విధంగా పాటుపడగలవో సోదాహరణంగా వివరించడం విశేషం. ఇతర ప్రజాస్వామ్య దేశాలు ఈ విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. పలు దేశాల్లో అధికార పార్టీకి సంబంధించి ముఖ్యమంత్రి, ప్రధాని పదవులకు ఏకపక్షంగా ఎంపిక జరుగుతున్న సమయంలో బ్రిటన్‌లో అందుకు భిన్నంగా ప్రజాస్వామ్యయుతంగా పోటీ జరగడం అభినందనీయం. ప్రధాని పదవికి పార్టీలో అంతర్గతంగా పోటీ నిర్వహించడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తికి పట్టం కట్టడం స్వాగతించదగ్గ అంశం.

సునాక్ పరాజయంపై దేశీయంగా, అంతర్జాతీయంగా పెద్ద చర్చ జరిగింది. ఓటమికి గల కారణాలపై భిన్న కోణాల్లో విశ్లేషణ జరిగింది. రిషి బ్రిటన్‌లో ఉన్నత స్థానానికి ఎదిగినప్పటికీ బ్రిటిషర్లు ఆయనను ప్రవాస భారతీయుడిగానే పరిగణించారు. ఒక వలసవాద దేశానికి చెందిన వ్యక్తి తమను పాలించడం ఏమిటన్న భావన అక్కడి ప్రజల్లో, పార్టీలో కలిగింది. ఆయనకున్న సంపద కూడా సునాక్‌కు శాపంగా పరిణమించింది. విలాసవంతమైన జీవనం, సూటు, బూటు స్థానికులకు ఒకింత అసూయ కలిగించిన మాట వాస్తవం. కరవు కారణంగా గుక్కెడు నీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో రిషి

యార్క్ షైర్‌లోని తన కొత్తింట్లో దాదాపు నాలుగు లక్షల పౌండ్లతో ఈతకొలను నిర్మించుకోవడం వివాదాస్పదమైంది. నా స్నేహితులంతా ధనవంతులే, వారిలో ఒక్కరూ సామాన్యులు లేరన్న ఆయన వ్యాఖ్యలు చేటుతెచ్చాయి. ట్రస్ ప్రకటించిన పన్ను రాయితీలను వ్యతిరేకించడమూ సునాక్‌కు చేటు తెచ్చింది. ఆయన భార్య అక్షిత సంపద కూడా ఎన్నికల్లో ప్రచారాంశంగా మారింది. వేలకోట్ల వ్యాపారం గల ఐటీ కంపెనీ అధినేత నారాయణ మూర్తి కూతురైన ఆమెకు బ్రిటన్ రాణి కన్నా ఎక్కువ ఆస్తులు ఉన్నాయన్న ప్రచారం సునాక్ విజయావకాశాలపై ప్రభావం చూపింది. పన్నులు ఎగ్గొట్టడానికే ఆమె నాన్ డొమిసైల్ హోదాను అడ్డు పెట్టుకున్నారన్న ప్రచారం రిషికి ప్రతికూలంగా మారింది. పార్టీ గేట్ కుంభకోణంలో చిక్కుకున్న బోరిస్ జాన్సన్‌కు మద్దతుగా నిలవకుండా మంత్రి పదవికి సునాక్ రాజీనామా చేయడాన్ని పార్టీలోని కొందరు సభ్యులు వ్యతిరేకించారు. తన రాజకీయ గురువైన బోరిస్ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉండాల్సింది పోయి మంత్రి పదవికి రాజీనామా చేయడాన్ని నమ్మకద్రోహంగా కొందరు పార్టీ సభ్యులు పరిగణించారు. సునాక్‌కు మద్దతుగా దాదాపు 50 మంది ఎంపీలు రాజీనామా చేశారు. కేవలం ప్రధాని పదవిపై కన్నేసిన సునాక్ బోరిస్‌ను ఒంటరివాడిని చేసి దూరమయ్యారన్న వాదన ఉంది. పన్ను రాయితీల వల్ల ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుందన్న సునాక్ వాదనను ప్రజలు అంగీకరించలేదు. బ్రిటన్‌కు మకాం మార్చాక కూడా తన గ్రీన్ కార్డును ఆయన అట్టే పెట్టుకున్నారు. దీంతో ఆయన ఎప్పటికైనా అమెరికా వెళ్లిపోతారన్న ప్రచారం జరిగింది. ఇది అవాస్తవమని స్వయంగా రిషి చెప్పినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

అంతమాత్రాన లిజ్ ట్రస్ పరిస్థితి అంతా బావున్నట్లు చెప్పలేం. ప్రధాని పదవి చేపట్టిన తరవాత ట్రస్ పార్టీలోని ఒక వర్గం నాయకురాలుగా వ్యవహరించారు తప్ప పార్టీ నాయకురాలి పాత్ర పోషించలేకపోయారు. తన అనుచరులకు మాత్రమే మంత్రివర్గంలో స్థానం కల్పించడం ద్వారా కురచబుద్ధిని చాటుకున్నారు. గత సర్కారులో కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన, తనకు గట్టిపోటీ ఇచ్చిన సునాక్‌కు కనీస గౌరవం ఇవ్వలేదు. ఆయనకు మంత్రివర్గంలో మొండిచేయి చూపారు. ఆయన అనుచరులు ఒక్కరికీ చోటు కల్పించలేదు. సునాక్ అనుచరులుగా పేరున్న న్యాయశాఖ మాజీ మంత్రి డొమినిక్ రాబ్, రవాణా శాఖ మాజీ మంత్రి గ్రాంట్ షాప్, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి స్టీవ్ బార్క్లేలను ట్రస్ దూరం పెట్టారు. ఇంతకుముందు జాన్సన్ వద్ద కీలకమైన హోంశాఖను నిర్వహించిన ప్రవాస భారతీయురాలు ప్రీతీ పటేల్‌ను దూరం పెట్టారు. పటేల్ గుజారాత్‌కు చెందిన నాయకురాలు. ఆమె బదులు ప్రవాస భారతీయురాలు సుయోలా బ్రావెర్మర్‌కు ఆ శాఖను కట్టబెట్టారు. ఈమె జాన్సన్ వద్ద అటార్నీ జనరల్‌గా పనిచేశారు. భారత సంతతికి చెందిన మరో నాయకుడు అలోక్ శర్మ తన పదవిని కాపాడుకున్నారు. భారత్, శ్రీలంక మూలాలున్న రణిల్ జయవర్ధనె పర్యావరణం, ఆహారం, గ్రామీణ వ్యవహారాల మంత్రిగా నియమితులయ్యారు. ఉపప్రధానిగా థెరెస్ కోఫె, విదేశాంగ మంత్రిగా జేమ్స్ క్లెవరీ, అంతర్జాతీయ వాణిజ్య మంత్రిగా కెమీ బడనోచ్ నియమితులయ్యారు. రిషిని మాత్రమే కాదు, ఇంతకుముందు ప్రధాని జాన్సన్ వద్ద పనిచేసిన వారినీ ట్రస్ పూర్తిగా పక్కనపెట్టారు.

ఇక్కడ అందరూ గమనించాల్సిన, చర్చించాల్సిన అంశం ఒకటుంది. ఒక ప్రధానిగా మంత్రివర్గ సహచరులను ఎంపిక చేసుకునే హక్కు, అధికారం ట్రస్‌కు ఉన్నాయి. ఇందులో విభేదించాల్సిన విషయం ఏమీ లేదు. కానీ అదే సమయంలో ట్రస్ తాను యావత్తు పార్టీకి అధినేతనన్న విషయాన్ని విస్మరించ రాదు. ఒక ప్రధానిగా వచ్చే ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీని గెలిపించాల్సిన గురుతర బాధ్యత ఆమెపై ఉంది. పార్టీ గెలిస్తేనే ఎవరికైనా భవిష్యత్తు ఉంటుంది. లేకపోతే లేనట్లే. ఈ విషయం అందరికీ తెలిసిందే. ఒక్క ట్రస్, ఆమె మంత్రులే రేపటి ఎన్నికల్లో పార్టీని విజయపథాన నడపలేరు. రిషి సునాక్, బోరిస్ జాన్సన్‌తో పాటు వారి అనుచరులు పనిచేస్తేనే పార్టీ మరోసారి అధికారంలోకి రాగలదు. ఈ విషయాలు ట్రస్‌కు తెలియవని అనుకోలేం. తెలిసీ ఇలా చేశారంటే ఆమె ప్రజాస్వామ్య స్ఫూర్తికి నీళ్లు వదిలినట్లుగానే భావించాలి. అంతేకాక చేతులారా వచ్చే ఎన్నికల్లో పార్టీ ఓటమిని కొనితెచ్చుకున్నట్లే కాగలదు.

కేవలం ప్రధాని పదవిని చేపట్టడంతోనే ఆమె లక్ష్యం నెరవేరలేదు. మున్ముందు పార్టీని విజయ పథంలో నడిపించాల్సి ఉంది. దేశీయంగా ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించాల్సి ఉంది. ఒకప్పుడు రవి అస్తమించని సామ్రాజ్యాన్ని అవలీలగా పాలించిన బ్రిటన్ ఇప్పుడు అంతర్జాతీయంగా ప్రభావం చూపించే పరిస్థితిలో లేదు. పేరుకు ఐరాస భద్రతామండలిలో శాశ్వత సభ్యదేశమైనప్పటికీ ఇప్పుడు అది ఒక ఐరోపా దేశం మాత్రమే. కనీసం ఐరోపా అంతటా ప్రభావం చూపగల శక్తి కోల్పోయింది.

భారత్ వ్యవహారాల్లో ట్రస్‌కు మంచి అవగాహన ఉంది. గత ఏడాది కుదిరిన భారత్, బ్రిటన్ మెరుగైన వాణిజ్య భాగస్వామ్య ఒప్పందంపై విదేశాంగ మంత్రిగా లిజ్ ట్రస్ సంతకం చేశారు. అంతకుముందు భారత్‌లో అనేకసార్లు పర్యటించారు. మార్గరెట్ థాచర్ మాదిరిగా దుస్తులను ధరించే ట్రస్ ఆమె మాదిరిగా సుదీర్ఘకాలం పాలించాలని, ఆమె లాగా ఉక్కు మహిళగా పేరు తెచ్చుకోవాలని కలలు కంటున్నారు. అందుకనే 1980ల్లో థాచర్ మాదిరిగా వ్యక్తిగత ఆదాయ పన్నును తగ్గిస్తానని, రాయితీలు ఇస్తానని ఇటీవల ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశీయంగా ఎదురవుతున్న సవాళ్లను ఆమె పరిష్కరించాల్సి ఉంది. వీటిని అధిగమించి బ్రిటన్‌ను గొప్ప దేశంగా, అంతర్జాతీయ శక్తిగా నిలపడం 47 సంవత్సరాల లిజ్ ట్రస్‌కు అనుకున్నంత తేలికేమీ కాదు.

**సునాక్ పరాజయంపై దేశీయంగా, అంతర్జాతీ యంగా పెద్ద చర్చ జరిగింది. ఓటమికి గల కారణాలపై భిన్న కోణాల్లో విశ్లేషణ జరిగింది. రిషి బ్రిటన్‌లో ఉన్నత స్థానానికి ఎదిగినప్పటికీ బ్రిటిషర్లు ఆయనను ప్రవాస భారతీయుడిగానే పరిగణించారు. ఒక వలసవాద దేశానికి చెందిన వ్యక్తి తమను పాలించడం ఏమిటన్న భావన అక్కడి ప్రజల్లో, పార్టీలో కలిగింది. ఆయనకున్న సంపద కూడా సునాక్‌కు శాపంగా పరిణమించింది. విలాసవంత మైన జీవనం, సూటు, బూటు స్థానికులకు ఒకింత అసూయ కలిగించిన మాట వాస్తవం. కరవు కారణంగా గుక్కెడు నీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో రిషి యార్క్ షైర్‌లోని తన కొత్తింట్లో దాదాపు నాలుగు లక్షల పౌండ్లతో ఈతకొలను నిర్మించుకోవడం వివాదాస్పదమైంది. నా స్నేహితులంతా ధనవంతులే, వారిలో ఒక్కరూ సామాన్యులు లేరన్న ఆయన వ్యాఖ్యలు చేటుతెచ్చాయి.**


రిషి సునాక్

వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్

## సెప్టెంబర్ 27 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**తిరుమలగిరులపై స్వయంభూ గా వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవం ఇతర అన్ని ఉత్సవాలకు భిన్నమైనది, విలక్షణమైనది, వైభవోపేతమైనది. శ్రీనివాసుని అనుగ్రహం కలిగేలా చతుర్ముఖ బ్రహ్మ నిర్వహించిన ఉత్సవాలు కనుక బ్రహ్మోత్సవాలు అని జగత్ప్రసిద్ధమయ్యాయి. అనాదిగా ఎందరో మహారాజులు, మహారాణులు భక్తిభావంతో వీటిని అత్యంత వైభవంగా నిర్వహించి చరిత్రలో నిలిచిపోయారు. ఈ ఉత్సవాలు 966 నాటి పల్లపరాణి సామవై కాలం నుంచి పురటాసి తిరునాళ్లుగా ప్రసిద్ధమయ్యాయి. తిరుమలగిరులు దట్టమైన అరణ్యంతో నిండి ఉండడం, క్రూరమృగాల సంచారం, వసతుల లేమి కారణంగా ఒకప్పుడు శ్రీవారి బహ్మోత్సవాలను తిరుచానూరులోనే నిర్వహించేవారట. తిరుమల ఆలయంలో ధ్వజారోహణ, ధ్వజావరోహణ మాత్రమే చేసి, ఇతర వాహన సేవలన్నీ తిరుచానూరులో నిర్వహించేవారు. శ్రీవారిని దర్శించుకున్న భగవద్రామానుజాచార్యులు బ్రహ్మోత్సవాలను తిరుమలలోనే నిర్వహించేలా కట్టుదిట్ట ఏర్పాటు చేశారు. తిరుమలేశుడి బ్రహ్మోత్సవాలు రెండేళ్ల తరువాత భక్తుల సమక్షంలో జరుగనున్నాయి. ఈనెల (సెప్టెంబర్) 27వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. కోవిడ్ బెడద నేపథ్యంలో గత రెండేళ్లు ఈ ఉత్సవాలను ఏకాంతంగా నిర్వహించారు.**

# సప్త శైలేశుడికి బ్రహ్మో

స్వయంభూ, లేదా ప్రతిష్ఠితాలైన దేవతా మూర్తులకు నిత్యార్చనలోపిస్తే దేశానికి అరిష్టమని, దుర్భిక్షాలు, ఉపద్రవాలు సంభవిస్తాయని, అలాంటి నిత్యార్చన లోపాల నివారణకు మహోత్సవాలు నిర్వహించాలని శాస్త్రం (నిత్యపూజా విహీనస్య ప్రాశ్చిత్తం మహోత్సవమ్) నిర్దేశించింది. అలా బ్రహ్మోత్సవాల నిర్వహణతో నిత్యార్చన లోపంవల్ల సంభవించగల దుష్పరిణామాలు/అనర్థాలు పరిహార మవుతా యంటారు. 'ఉత్' అంటే 'గొప్పది', 'సవం' అంటే 'యజ్ఞం'. గొప్ప యజ్ఞం విశేషం కనుక ఈ ప్రక్రియకు 'ఉత్సవం' అని పేరు వచ్చింది. దేవదేవుని మూలబింబం (ధ్రువబేరం)లోని శక్తివృద్ధికి కూడా ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు.

తిరుమలేశుని బ్రహ్మోత్సవాలను చరిత్రలోనే దానిని అరుదైన అంశంగా భావిస్తారు. 'శ్రీవారి బ్రహ్మోత్సవం లోకానికి దివ్యోత్సవం' అని నానుడి. ఈ ఉత్సవాలను వీక్షించేందుకు 'ఎక్కడెక్కడో ఉన్న వారంత వానలను కూడా లెక్కచేయకుండా ఊరికురికి వస్తారు' (నానాదిక్కుల నరులెల్లా, వానలలో ననె వత్తురు గదలి) అని అన్నమాచార్యులు బ్రహ్మోత్సవాల విశిష్టతను చాటారు.



డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

విజయనగర ప్రభువుల కాలంలో కన్యామాసం తిరునాళ్లు, పురట్టాసి తిరునాళ్లు, తిరుక్కోడి తిరునాళ్లు పేరిట ఏడాది పొడవునా బ్రహోత్సవాలు జరిగేవి. ఇప్పుడు పురట్టాసి ఉత్సవాలు మాత్రమే నిరంతరాయంగా సాగుతున్నాయి. సూర్యుడు కన్యారాశిలో ఉన్నప్పుడు ఏటా ఆశ్వీయుజ మాసంలో ఈ ఉత్సవాలు జరుగుతాయని వరహా పురాణం పేర్కొంటోంది. ఏడాదికి ఒకసారి ఆశ్వీయుజ మాసంలో నిర్వహించే వాటిని నవరాత్రి బ్రహ్మోత్సవాలని, మూడేళ్లకు ఒకసారి అధికమాసం వచ్చినప్పుడు భాద్రపద మాసంలో నిర్వహించే వాటిని సాలకట్ల (వార్షిక) బ్రహ్మోత్సవాలని అంటారు. రెండవ తరహా బ్రహ్మోత్సవాలలో అంకురార్పణ, ధ్వజారోహణ, ధ్వజావరోహణ ఉండవు.

**'కృతేతు నారసింహశ్చ త్రేతాయాం రఘునందనః!**
**ద్వాపరే వాసుదేవశ్చ కలౌ వేంకటనాయకః!!'**

(కృతయుగంలో నృసింహుడు, త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు, ద్వాపరంలో వాసుదేవుడు (శ్రీకృష్ణుడు), కలియుగంలో వేంకటేశ్వరుడు) అని శాస్త్ర వచనం. దుష్టశిక్షణ కోసం శ్రీమన్నారాయణుడు మొదటి మూడు అవతారాలు దాల్చాడు. నాలుగవ అవతారంగా భక్తపాలన కోసం సాక్షాత్తు వైకుంఠం నుంచి దిగివచ్చిన దివ్యమంగళ అర్చావతారమూర్తి శ్రీనివాసుడు.

అనేక సంకటాలమయమైన కలియుగంలో మానవులను ఉద్ధరించేందుకు శ్రీమహావిష్ణువు కన్యామాసంలో శ్రవణా నక్షత్ర కాలంలో తిరుమల గిరులపై వేంకటేశ్వరుడిగా కొలువుదీరాడు. 'వేంకటమ్' అంటే సమస్త పాపాలను పోగొట్టేదని అర్థం. వేంకటాద్రివాసుడు సాక్షాత్తు వేదస్వరూపుడు. బ్రహ్మాండ భాండాలలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం (వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన లేనే లేదని నానుడి. ఆయనకు సమమైన దేవుడు భూత భవిష్యత్తులో కనిపించరని 'వేంకటేశ సమో దేవో నభూతో నభవిష్యతి' అని కీర్తి పొందాడు. అరిష్వడ్వర్గాలతో సతమతమయ్యే మానవులను ఉద్ధరించేందుకు, వారి కష్టాల నివారణకు 'వేంకటేశ్వరుడు' అనే పేరుతో దిగివచ్చాడు. కనుకనే 'కలౌ వేంకటనాయకః' అనేలా పూజలు అందుకుంటున్న కొండంత దేవుడు ఏడుకొండల వాడు.





# త్సవే అంజలి

**ఉత్సవ ప్రియుడు (ఉత్సవప్రియః శ్రీనివాసః)**

'వైకుంఠాన్నయినా విడిచి ఉంటాను కాని భక్తులను కాదని ఒక్క క్షణమైనా ఉండలేను' అనే భావనతో దివి నుంచి భువికి దిగి వేంకటాచలంలో అద్భుత సాలగ్రామ శిలామూర్తిగా, వక్షస్థల మహాలక్ష్మితో స్వయం వ్యక్త రూపంలో ఆవిర్భవించిన శ్రీనివాసుడు ఉత్సవ ప్రియుడు (ఉత్సవప్రియః శ్రీనివాసః). ఇన్ని రకాల ఉత్సవాలు ఇంకా ఏ దేవుడికి జరగవనడం అతిశయోక్తి కాదు. సాధారణంగా బేసి సంఖ్యలో (బేసి రోజులలో) నిర్వహించే ఉత్సవాలు సరి సంఖ్యలోనూ జరగడం తిరుమలేశుని ప్రత్యేకత.

**బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ**

స్వామివారి సర్వసేనాధ్యక్షుడు విష్వక్సేనుల వారు తిరుమల తిరుమాడ వీధుల్లో ఊరేగడంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. బ్రహ్మాది దేవతలను ఆహ్వానిస్తూ గరుడాళ్వార్ పటంతో ధ్వజారోహణ చేస్తారు. 'జయంకరోతి దేవానం ధ్వం సయిత్వా సురాన ధ్వం సనాశ్చ జయశ్చైవ ధ్వజమిత్యభిధీయతే' (సకల దేవతలకు జయం కలిగించి అసురులను నాశనం చేయాలనే సంకల్పంతో ధ్వజాన్ని ఏర్పాటు చేస్తారంటూ ధ్వజారోహణ వైభవాన్ని శ్రీవైఖానస భగవత్ శాస్త్రం పురాణాలు పేర్కొంటున్నాయి.

ఉత్సవ మూర్తులైన భోగ శ్రీనివాసుడు, శ్రీదేవి, భూదేవి సమక్షంలో గోధూళి వేళ మీన లగ్నంలో నూలుతో చేసిన కొడితాడుతో 'గరుడధ్వజం' పటం ఎగురువేస్తారు. ఈ పతాకమే సర్వదేవతలకు బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రం. దీనిని అందుకుని ముక్కోటి దేవతలు ఈ తొమ్మిది రోజుల పాటు తిరుమలలోనే ఉండి ఉత్సవాలు తిలకించి ఆనందిస్తారని పురాణాలు వివరిస్తున్నాయి. వాహనాలలో ఉభయ దేవేరులతో స్వామి తిరుమాడ వీధుల్లో ఊరేగుతారు. స్వామి వారి వాహనం ముందు బ్రహ్మరథం కదులుతుంది. ధ్వజా రోహణ సమయంలో ఉత్సవ మూర్తి మలయప్ప స్వామి, ఆలయం ప్రాంగణంలోని తిరుమలరాయుల మండపంలో చతురస్రాకార శిలావేదికపై వేంచేసి నివేదనలు, హరతులు అందుకుంటారు. ఉదయాస్త మానాలలో ఇక్కడ కొలువు మేళం జరుగుతుంది.

**వాహన సేవలు**

తిరుమలేశుడికి నిత్యకల్యాణమే. బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీవారు అత్యంత ఉత్సాహంగా, ప్రసన్నంగా ఉంటూ, వాహన సేవలలో పాల్గొనేవారికి కోరిన వరాలు ప్రసాదిస్తారట. ధ్వజారోహణ నుంచి ధ్వజావరోహణ వరకు తొమ్మిది రోజుల పాటు శ్రీవారు సర్వాలంకారభూషితులై ఉభయదేవేరులతో ఉదయం, రాత్రివేళల్లో వాహనాలపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తకోటికి దివ్యదర్శనంతో అనుగ్రహిస్తారు.

తిరువీధి ఉత్సవం గురించి, అన్నమాచార్య...

**'తిరువీధుల మెరిసే దేవదేవుడు**
**గరిమల మించిన సింగారముల తోడను**
**తిరుదండెల పైనేగె దేవుడిదే తొలినాడు**
**సిరుల రెండవనాడు శేషుని మీద**
**మురిపేన మూడోనాడు ముత్యాలపందిరి కింద**
**పొరినాలుగోనాడు పువ్వు కోవిలలోను**
**గక్కన ఐదవనాడు గరుడుని మీద**
**ఎక్కెను ఆరవనాడు ఏనుగు మీద**
**చొక్కమై ఏడవనాడు సూర్యప్రభలోనను**
**యిక్కువ తేరును గుర్రమెనిమిదో నాడు**
**కనకపుటందలము కదిసి తొమ్మిదో నాడు**
**పెనచి పదోనాడు పెండ్లిపీట**
**ఎనసి శ్రీవేంకటేశుడింతి అలమేల్మంగతో**
**వనితల నడుమను వాహనాల మీదను'** అని కీర్తించారు. శ్రీవారు అధిరోహించే ఒక్కొక్క వాహన దర్శనం వల్ల ఒక్కొక్క ప్రయోజనం ఉంటుందని చెబుతారు.

పెద్ద చిన్న శేష వాహనాలు (కుటుంబ శ్రేయస్సు), హంస వాహనం (బ్రహ్మపద ప్రాప్తి), సింహ వాహనం (ధైర్యసిద్ధి), ముత్యపుపందిరి వాహనం (సకల సౌభాగ్యసిద్ధి), కల్పవృక్ష వాహనం (ఐహిక ఆముష్మిక ఫలప్రాప్తి), సర్వభూపాల వాహనం (యశోప్రాప్తి), మోహినీ అవతారం (మాయా మోహనాశనం), గరుడ వాహనం (సర్వపాప ప్రాయశ్చిత్తం), హనుమంత వాహనం (భగద్భక్తి ప్రాప్తి), గజవాహనం (కర్మవిముక్తి), సూర్య వాహనం (ఆయురారోగ్య ప్రాప్తి), చంద్రప్రభ వాహనం (మానసిక శాంతిప్రాప్తి), స్వర్ణ రథోత్సవం (మనోవాంఛాఫలసిద్ధిప్రాప్తి), అశ్వ వాహనం (కలికల్మష నాశనం), చక్రస్నానం (సకల పాపవిమోచనం) కలుగుతాయని పురాణ వాక్కు.

పూటకొక వాహనంపై విహరిస్తూ తీరికలేకుండా భక్తకోటికి దర్శనంతో అనుగ్రహించే స్వామికి ఆలయంలో ప్రత్యేక స్నపన తిరుమంజనంతో సేదతీరుస్తారు. రంగనాయక మండపంలో సుగంధ పరిమళ పుష్పాలు, ఫలాలతో మండపాన్ని మనోహరంగా అలంకరిస్తారు.

చక్రస్నానం ముగిసిన సాయంత్రం శ్రీవారి ఆలయ ధ్వజస్తంభంపై ఎగురుతున్న ధ్వజపటాన్ని అవరోహణం చేస్తారు. తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా సాగిన శ్రీనివాసుడి బ్రహ్మోత్సవాలను తిలకించిన బ్రహ్మాది దేవతామూర్తులకు ఇలా వీడ్కోలు చెబుతూ ఈ ఉత్సవాలను ముగిస్తారు.

**పార్వేట ఉత్సవం**

నవరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన మరునాడు పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు. మధ్యాహ్న అర్చన ఆరగింపుల అనంతరం మలయప్ప స్వామిని వేటదుస్తులు, శిరస్త్రాణం, పంచాయుధాలు, ఆభరణాలు, పూమాలలతో అలంకరించి బంగారు తిరుచ్చి శేషాచలం అడవుల్లోని పార్వేట మండపానికి ఊరేగింపుగా చేరుకుంటారు. వేరే వాహనంపై విచ్చేసే శ్రీకృష్ణస్వామి కూడా పార్వేట ఉత్సవంలో పాల్గొంటారు. అర్చకస్వాములు జంతువులను వేటాడే దృశ్యాలను ప్రదర్శిస్తారు.

**'ఆనందనిలయే శ్రీమద్విమానే సర్వభూషితే!**
**సర్వమంగళ సంధాత్రే దీప్యతే నిత్యమంగళమ్!!'**

★



తిరుమలేశునికి ఏటా జరిగే 450కి పైగా రకరకాల ఉత్సవాలలో బ్రహ్మోత్సవాలు విశిష్టమైనవి. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడికి జరిగే ఈ ఉత్సవాలకు అశేషభక్త జనవాహిని తరలుతుంది. కోవిడ్ బెడద కారణంగా రెండేళ్లుగా అంతరాలయానికే పరిమితమైన ఈ ఉత్సవాలను ప్రత్యక్షంగా తిలకించేందుకు భక్తజనావళి ఆసక్తిగా నిరీక్షిస్తోంది.




శ్రీరామచంద్రుడు సర్వ భారతీయులకు సమాన దైవమైనప్పటికీ భద్రగిరి క్షేత్రంలో వెలసిన కారణంగా తెలుగు వారికి ప్రత్యేక దైవంగా పూజలందుకుంటున్నాడు. తెలుగు రాష్ట్రాలలోని సుప్రసిద్ధ క్షేత్రాలలో ఒకటైన భద్రాచలం పేరు వినగానే భక్త శిఖామణి రామదాసు స్మృతిపథంలో నిలుస్తాడు. ప్రభుత్వ ధనంతో ఆయన భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నిర్మించడం, ఫలితంగా కారాగృహ శిక్ష అనుభవిస్తూ శ్రీరామునిపై కీర్తనలు చెప్పడం, శ్రీరాముడు తానీషాకు ధనం చెల్లించి రామదాసుకు కారాగృహ విమోచనం కలిగించాడనే చారిత్రిక అంశాలను భక్తులు నిరంతరం స్మరించుకుంటుంటారు.

గోదావరికి ఉత్తర తీరంలోని తూర్పు కనుములలో భద్రుడనే ముని తపస్సు చేసి పర్వత రూపం దాల్చాడు. పితృవాక్య పరిపాలనతో సీతాలక్ష్మణ సమేతుడై వనవాసానికి వచ్చిన రాముడు పర్వతాకృతిలో ఉన్న భద్రుని శిలపై కూర్చున్నాడు. భద్రుడు ముని రూపధారుడై ఆయన పాదాలకు భక్తితో నమస్కరించాడు. 'నీకేమి కావాలో కోరుకో' అని రాముడు అడగగా, 'శ్రీరామా! నాపై శాశ్వతంగా నిల్చి భక్తులకు మోక్షసంపద ప్రసాదించు' ప్రార్థించాడు. రాముడు భద్రుడి కోరికను మన్నించాడు. శ్రీ సీతాలక్ష్మణ సమేతంగా కొలువుదీరాడు. భద్రుని రూపమైన పర్వతం కావడం వల్ల ఈ క్షేత్రానికి ఆ పేరు వచ్చింది. 'రామ భద్రం పదాం కత్వాత్ భద్రాద్రిరితి విశ్రుతః' శ్లోకాన్ని బట్టి శ్రీరామభద్రుని పాద చిహ్నాములు ధరించడం వల్ల దానికి ఆ పేరు కలిగినట్లు చెబుతారు.



**కాశింశెట్టి సత్యనారాయణ**
9704935660, విశ్రాంత ఆచార్యుడు

భద్రాచలానికి సుమారు ఒక మైలు దూరంలో బద్రిరెడ్డిపాలెం అనే పల్లెకు చెందిన సవర జాతి స్త్రీ పోకల దమ్మక్కనే భక్తురాలికి ఒకనాటి రాత్రి కలలో కన్పించిన రామచంద్రుడు తాను భద్రగిరిపై కొలువై ఉన్నట్లుగా చెప్పాడని, అలా భద్రగిరి వెలుగులోకి వచ్చిందని అంటారు. కంచర్ల గోపన్న (అనంతర కాలంలో రామదాసుగా ప్రసిద్ధుడు) గోల్కొండ నవాబు అబుల్ హసన్ షా (తానీషా) కొలువులో నాటి ఖమ్మంమెట్టు పేష్కారుగా నియమితులయ్యారు. ఆ తరువాత హసనాబాదు (పాల్వంచ) పరగణాకు శిస్తు వసూలు అధికారిగా నియమితులయ్యారు. ఆయన భక్తి ప్రపత్తులు, గుణగణాల గురించి విన్న దమ్మక్క ఆయనను కలసి భద్రగిరిలోని శ్రీసీతారామలక్ష్మణుల విషయాన్ని వివరించింది. గోపన్న ఆ ప్రాంతాన్ని, విగ్రహాలను సందర్శించి భక్తి పారవశ్యంతో 'దాశరథీ కరుణా పయోనిధి' లనే మకుటంతో శతకం (దాశంథి శతకం) రాశారు. అక్కడ విగ్రహాలకు అర్చనాదులు, పేదలకు అన్నదానాలు ప్రారంభించారు ఒకనాడు అన్నదాన సమయంలో గోపన్న కుమారుడు 'రఘురాముడు' వేడి గంజిగుంటలోపడి మరణించాడు. రామదాసు 'కోదండరామా' అనే కీర్తన పాడగా బాలుడు పునరుజ్జీవుడయ్యాడని చెబుతారు.

కుటీరంలో ప్రతిష్ఠితమైన సీతారామ లక్ష్మణులకు శాశ్వత ఆలయాన్ని నిర్మించాలని గోపన్న సంకల్పించారు. అయితే అందుకు తగినంత ఆదాయము సమకూరలేదు. దాంతో తన వద్ద గల ప్రభుత్వ ధనంతో పనికి పూనుకొని సుమారు రెండు సంవత్సరాల్లో పూర్తి చేశాడు. అయితే, సర్కార్ నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండానే ఆలయ నిర్మాణం చేపట్టి సుమారు ఆరు లక్షల ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేశాడన్న నేరంపై నవాబు, గోల్కొండ కోటలో సుమారు పన్నెండేళ్లు (1674-1686) కారాగార శిక్ష విధించారు. ఆ సమయంలో రామదాసు తాను పడిన పాట్లన్నీ కీర్తనలుగా పాడుకున్నాడు. సీతారామ లక్ష్మణులకోసం తాను చేయించిన ఆభరణాను, అందుకైన ఖర్చును ఒక కీర్తనలో వివరిస్తూ, 'ఇది నీ యబ్బ సొమ్మా - తాత సొమ్మా' అంటూ నిందాపూర్వకంగా ప్రశ్నించాడు. ఎంత మొరపెట్టుకున్నా లాభం లేక దయార్ద్ర హృదయుడైన సీతమ్మను సంబోధిస్తూ, 'నను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లి' అని వేడుకున్నాడు. ఎట్టకేలకు మొరలాలకించిన శ్రీరాముడు తమ్ముడితో కలసి దేవాలయ భటుల రూపంలో తానీషా పడకగదిలో కలసి, ఆలయ నిర్మాణానికి రామదాసు వెచ్చించిన ధనాన్ని చెల్లించి, రశీదును చెరసాలలో నిద్రిస్తున్న రామదాసు తలకిందపెట్టి అదృశ్యమయ్యారు. రాత్రి ధనాన్ని అందుకున్న తానీషా ఆ అద్భుత సంఘటనను మననం చేసుకుంటూ




ఉదయాన్నే రామదాసుకు విముక్తి కలిగించాడు. 'జాతస్య మరణం ధ్రువమ్' అన్నట్లు మహాభక్తుడు రామదాసు కొంతకాలానికి శ్రీరామచంద్రునిలో ఐక్యమయ్యాడు. ఇంతవరకూ అందరికీ తెలిసిందే.

1769-70 ప్రాంతంలో భద్రాచలంపై 'తురకలు' (కవి వాడిన పదం) దండెత్తినప్పుడు ఆ ఆపద నుండి తప్పించాలని బల్ల పేరయ్య కవి రాముడిని వేడుకుంటూ శతకాన్ని వ్యాజస్తుతిగా రాశాడని ప్రతీతి. యవన సైన్యం అనేక హిందూ దేవాలయాలను నాశనం చేసింది. సింహాచల క్షేత్రంలో గోగులపాటి కూర్మనాథ కవి 'నారసింహ శతకం', తిరుపతిలో ఒక అజ్ఞాత కవి రాసిన 'శ్రీ వేంకటాచల విహార శతకం' ఈ కోవలేనివే. దాంసా (జఫర్ బేగ్ ఖాన్) అనే యవనుడు అనేక రాజ్యాలను ఆక్రమిస్తూ అనేక దురాగతాలు చేస్తూ భద్రాచలాన్ని ముట్టడించారు, విగ్రహాలను ధ్వంసం చేస్తాడనే భయంతో అప్పటి పూజారులు ఆ విగ్రహాలను 'పట్టిసీమ' పోలవరానికి చేర్చి (1770) సుమారు ఐదు సంవత్సరాలు అక్కడే ఉంచారు. తరువాత పూసపాటి విజయ రామరాజు కాలంలో బొబ్బిలి యుద్ధం (1757) అనంతరం భద్రాచలంలో ప్రతిష్ఠించిన ట్లు అక్కడ దొరికిన శాసనాలు పేర్కొంటున్నాయి. బహుశా విగ్రహాలను 'పట్టిసీమ' తీసుకువెళ్లిన కాలంలో పేరయ్య కవి ఈ శతకాన్ని ఆరంభించి, విగ్రహాలను వెనుకకు తెచ్చిన కాలంలో పూర్తి చేసి ఉండవచ్చునని ఒక అభిప్రాయం ఉంది. 'భద్రగిరివాసా శ్రీరామచంద్ర దాస' అనే మకుటం



# భద్రాద్రి ప్రస్థానం..

గల ఈ శతకం ఆనాటి దేశ పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపుతుంది.

భద్రాచల దేవాలయం 'తురకల' పాలయిందని, ఇక ఆ మతాన్ని అవలంబించాలని ఒత్తిడి వచ్చిందని కవి మరో పద్యంలో చెప్పారు. విజయనామ సంవత్సరంలో వారి అలజడి తగ్గి శ్రీరాముడు భద్రగిరిలో పట్టాభిషిక్తుడైనట్లు కవి శతకాంతంలో రాశారు. అయితే 1776లో ఆ విగ్రహాలను బస్తర్ రాష్ట్రం లోని కమలాపురానికి మార్చవలసి వచ్చింది. 1782లో దాన మరణించాడు, 1785లో విగ్రహాలను మళ్లీ భద్రాచలానికి చేర్చారు. ఇలా రామదాసు మరణానంతరం భద్రాచల దేవాలయ అనేక చిక్కు పరిస్థితులను ఎదుర్కొంది.

ఆ తరువాత గుంటూరు వాసి తూముల లక్ష్మీనరసింహదాసు, చెన్నపట్టణవాసి భద్రగిరి వరద రామదాసు స్నేహితులు దేవాలయాన్ని పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకురావాలని పూనుకున్నారు. నరసింహ దాసు గొప్ప కవి, వ్యవహారదక్షుడు కాగా, వరద రామదాసు సంపన్నుడు. తన ఆస్తినంతా వెచ్చించి దేవాలయోద్ధర ణకు నడుం కట్టారు. నరసింహదాసు హైదరాబాద్ వెళ్లి నాలుగవ నిజాం నజరుద్దేలా మంత్రి చందూ లాల్‌ను దర్శించి భద్రాచల దేవాలయ దుస్థితిని విన్నవించారు. దాంతో దేవాలయ నిర్వహణకు రామదాసుకు తానీషా ఇచ్చిన అధికారాన్ని పునరుద్ధరించారు. నరసింహదాసును 'రాజా' బిరుదుతో సత్కరించి, సంస్థను నిర్వహించా లని కోరారు. అయితే తన బదులు ఆలయ జీర్ణోద్ధరణకు సర్వం ధారపోసిన వరద రామదాసు ఆ బాధ్యతలు నిర్వహించడం సమంజసమని భావించిన నరసింహ దాసు అయన పేరున ఫర్మానా చేయించారు. ఆలయంలోని స్తంభంపై గల శాసనం ఈ విషయాన్ని పేర్కొం టోంది.

అంతేగాక 1831లో అర్చకులకు ఆజ్ఞాపత్రం కూడా ఇచ్చారు. అది ఇప్పటికీ దేవాలయంలో ఉంది. నరసింహదాసు దక్షిణదేశ యాత్ర చేస్తున్న త్యాగరాజ స్వామి వారిని దర్శించి, వారిని భద్రాచలానికి గౌరవ పూర్వకంగా ఆహ్వానించారు. త్యాగరాజస్వామి ఆయన ఆహ్వానాన్ని మన్నించి భద్రాద్రికి వచ్చి శ్రీరామ దర్శనానందంలో దేవాలయ ప్రాంగణంలో 'మోహనరామ', 'ఎన్నగాను రామభజన, 'గిరిపై నెలకొన్న', 'క్షీరసాగర శయనా' మున్నగు కీర్తనలను గానం చేశారట. రామదాసు స్మరించారని పెద్దలు చెబుతారు. 1832లో భయంకరమైన కరవు వచ్చినప్పుడు ఆకలితో అలమటిస్తున్న వారికి ఆ మిత్రులిద్దరు 'లేదనకుండా' అన్నదానము చేసి ప్రాణాలను కాపాడారు వరద రామదాసు 1833లో మరణించడంతో, విరక్తి చెందిన నరసింహదాసు మిత్రుడితో సహ తనువు చాలింప నిశ్చయించు కున్నారు. తన మిత్రునికి గోదావరి అంటే చాలా ఇష్టం గనుక ఆయన భౌతికకాయాన్ని ఆ ప్రవాహంలో కలిపివేయడానికి నిర్ణయించి వరద రామదాసు మహా ప్రస్థానం వైకుంఠ యాత్రోత్సవంగా నిర్వహించారు. 1833 సెప్టెంబర్ 18న (బుధవారం) వరద రామదాసు భౌతిక కాయాన్ని గోదావరికి అర్పించిన నరసింహదాసు పాటలు పాడుతూ తాను కూడా గోదావరిలో దూకేశారు. ఆయన వెంట ఉన్న 18 మంది భక్తులు కూడా అయనను అనుసరించారు. అయితే, నదిలో కొట్టుకుపోయేవారిని కాపాడేందుకు అప్పటికే ఏర్పాటైన గజ ఈతగాళ్ల బృందం వారిని రక్షించింది. నరసింహదాసు మాత్రం దొరకలేదు. వారి కుటుంబపోషణ కోసం మంత్రి చందూలాల్ ఐదు ఊళ్ల శిస్తును విరాళంగా ప్రకటించారు. వైకుంఠ యాత్ర సమయంలో నరసింహదాసు పాడిన గీతాలను ఇప్పటికీ భక్తజనులు గానం చేస్తుంటారు.

నరసింహ, వరద రామదాసుల అనంతరం దేవాలయ నిర్వహణ బాధ్యతలను చందూలాల్ దేవాలయ ప్రధానుల కప్పగించి రూ.18,500 శ్రీరాముని పేరిటి జమచేశారు. ఆ తరువాత నిజాం కాలంలో ఈ మొత్తం రూ.40 వేలకు పెరిగి, క్రమంగా రూ.9,500కు తగ్గింది. శ్రీరామనవమి నాడు సీతారాముల కళ్యాణోత్సవ సందర్భంగా తలంబ్రాలుగా నిజాం నవాబులు మంచి ముత్యాలను పంపేవారు. నేటి ప్రజాప్రభుత్వం ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది..

భద్రాచలం సమీపంలో పర్ణశాల ఉంది. అరణ్యవాస సందర్భంలో సీతారామలక్ష్మణులు దానిని కట్టుకుని నివసించడం వల్ల ఆ ప్రదేశానికి ఆ పేరు వచ్చిందని చెబుతారు. రావణుడు సీతను అపహ రించుకుని పోయిన స్థలానికి పక్కనే దేవాలయం నిర్మితమై ఉంది. దానికి ఆరు మైళ్ల దూరంలో దుమ్ముగూడెం గ్రామం ఉంది. శ్రీరాముని చేతిలో మడిసిన ఖరదూషణాది చతుర్దశ సహస్ర రాక్షసుల బూడిద (దుమ్ము)పై నిర్మించిన గ్రామం అనే పేరు వచ్చిందట. పర్ణశాల నుండి భద్రాచలం వెళ్లే దారిలో 'యేటపాక' గ్రామం ఉంది. ఇది 'జటాయుపాక' అనే దానికి రూపాంతరమని, జటాయువు రావణునితో పోరాడి మరణించిన ప్రదేశం కావడం వలన దానికా పేరు వచ్చినదని ప్రతీతి. భద్రాచలానికి రెండు మైళ్ళ దూరంలో గోదావరిలో ఉష్ణజల గుండాలున్నాయి అక్కడ ఇసుక తవ్వితే వేడి నీరు వస్తుంది. సీతారామ లక్ష్మణులు పర్ణశాలలో నివసించినప్పుడు శీతకాలంలో అక్కడే స్నానమాచరించేవారట. ఇలా ఎన్నో విశేషాలు ఈ పవిత్ర క్షేత్రము చుట్టూ ఉన్నాయి. ★

**ఆధారాలు :**


1. అచ్చంగా తెలుగు మాసపత్రికభద్రగిరి శతకము బల్లా పేరయ్యకవి, by దేవరకొండ సుబ్రహ్మణ్యం
2. శ్రీ వెంకటేశ్వర వ్యాసం లఘుకృతులు, by వేటూరి ప్రభాకర శాస్త్రి శతక కవి నల్లకాల్వ వరకవి సీతాపతి P. 6–47
3. భద్రాచల క్షేత్ర మహిమ
   సంపాదకేయుడు : డి. సుదర్శన్
4. శ్రీ భద్రాచల క్షేత్రము, by డా. దివాకర్ల వేంకటావధాని వ్యాసం P 1 – 15

# సిక్కు నేల మీద సిలువ మొలక



పంజాబ్‌లో సిక్కులను, హిందువులను మతాంతరీకరణ చేయడానికి క్రైస్తవ సంఘాలు నీచమైన దారులు తొక్కుతున్నాయని అకాల్ తఖ్త్ జతేదార్ (సిక్కు మతంలో పెద్ద గురువు) సెప్టెంబర్ మొదటివారంలో ప్రకటించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అదొక జాతీయ వార్తగా మోగిపోయింది. కాబట్టి రాష్ట్రంలో క్రైస్తవ మతాంతరీకరణలను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకోవలసిందిగా సెప్టెంబర్ 5న ఆనందపూర్ సాహెబ్‌లో జరిగిన సమావేశంలో సిక్కు పూజారులు కోరారు. ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి పంజాబ్‌లో మతాంతరీకరణలు జరపడానికి మిషనరీలు చేసిన ప్రయత్నాలు విజయవంతమైనట్టు వార్తలు వచ్చిన నేపథ్యంలో సిక్కు పూజారులు ఇలా బాహాటంగా సిలువ భక్తుల మీద ధ్వజం ఎత్తారు. గురుదాస్‌పూర్, అమృత్‌సర్, తరన్‌తరన్ జిల్లాలలో మతాంతరీకరణ కార్యకలాపాలు, మిషనరీల చర్యలు తీవ్రంగా ఉన్నాయి. ఇదంతా వలస పాలన కాలాన్ని గుర్తుకు తెస్తున్నది. నిజానికి గడచిన మూడు జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో క్రైస్తవ జనాభా ఒక శాతానికి మించడం లేదు. కానీ ఈ మూడు జిల్లాలు, వీటితో పాటు ఒకనాటి లాహోర్ డివిజన్ ప్రాంతాన్ని క్రైస్తవ మిషనరీలు లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్నాయి. సిక్కు హిందూ మతాలలోని కింది వర్గాలనే అక్కడ కూడా మిషనరీలు మతం మారుస్తున్నాయి. ఇలాంటి వాదనలో నిజం తక్కువే. ధనికులు, ఉన్నతోద్యోగులు కూడా మతం మారుతున్నారు. ఇంగ్లిష్ ఉచిత విద్య, ఉచిత వైద్యం, కొందరు క్రైస్తవ మత గురువుల మాయలు కూడా ఇతర మతాల వారిని భ్రమలలో ముంచి మతం మారేటట్టు చేస్తున్నాయి.

**(ఇండియా టుడే ఆధారంగా)**



# మదర్సాలకు రహస్య దాతలే ఎక్కువ

ఇదేదో హిందూత్వ వాదుల వాదన అనుకోవద్దు. సాక్షాత్తు బాలల హక్కుల జాతీయ పరిరక్షణ సమితి చెప్పిన సంగతి. ఈ సమితి ఇచ్చిన ఒక నివేదిక ప్రకారం ఈ దేశంలో ఉన్న మదర్సాలకు ఏడాదికి రూ. 10,000 కోట్లు వస్తున్నాయి. కానీ అందులో ఎక్కువ డబ్బు ఎక్కడి నుంచి వస్తుందో తెలియదు. నిజానికి దేశంలో మదర్సాలకు రహస్య దాతలు ఎక్కువయ్యారు. అంటే నిధులు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడు ఈ లెక్కలన్నీ ఎందుకు బయటకు వచ్చాయంటే, మదర్సాల మీద సర్వే ప్రారంభించడం వల్లనే. తమ రాష్ట్రంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మదర్సాలు ఎన్నో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఆరా తీస్తోంది. సరే ఇందులో బాలల హక్కుల రక్షణ ప్రమేయం ఏమిటి? మదర్సాలకు నిధులు అంటే, ప్రధానంగా అందులో చదువుకునే పిల్లల కోసమనే. కానీ ఒక పక్క మదర్సాలకు నిధులు వచ్చి పడుతుంటే, అందులోని పిల్లల కోసం చేసే ఖర్చును మదర్సాల నిర్వాహకులు యాభయ్ శాతం తగ్గించారట. ★



# మదర్సాను కూల్చిన మైనారిటీలు

దేశంలో తిష్ట వేసిన రొహింగ్యాలను వదిలించుకోవడానికి సాక్షాత్తు ముస్లిం దేశం బంగ్లాదేశ్ చైనా సాయం కోరింది. ఈ మధ్య బంగ్లా–చైనా మధ్య కుదిరిన ఒప్పందాలలో రొహింగ్యాల వీడ వదుల్చుకొనే క్రమంలో చైనా సాయపడడం కూడా ఒకటి అంటే సమస్య తీవ్రత చూడవచ్చు. కానీ మన దేశంలో మదర్సాల నిర్వాకాల మీద నిఘా పెడితే అది మైనారిటీల మీద కక్ష పూరిత చర్యగా కాంగ్రెస్, ఇతర లౌకికవాద పార్టీలు గొంతు చించుకుంటున్నాయి. ఇలాంటి కళ్లున్న కబోధులకు బుద్ధి వచ్చేటట్టు చేశారు, అస్సాం మైనారిటీలు. మదర్సాను ముస్లింలే కూలగొట్టడం దేశంలో ఇదే తొలిసారి.

అస్సాంలోని గోల్‌పారాలోని ఒక మదర్సాను స్థానిక మైనారిటీలు కూలగొట్టి పారేశారు. ఇది సెప్టెంబర్ 6న జరిగింది. ఎందుకు అంటే, అందులో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడికి అల్ కాయిదాతో సంబంధాలు ఉన్నాయని నిర్ధారణ అయింది. అక్కడే ఇంతకాలం ఉపాధ్యాయుల ముసుగులో ఉన్న మరొక ఇద్దరు ఉగ్రవాదులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. అల్ కాయిదా, ఇతర అంతర్జాతీయ ముస్లిం మత ఛాందస ఉగ్రవాదులు భారత్‌లో తిష్ట వేయడానికి కుట్రలు పన్నుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి వాళ్లని ఏ రూపంలో ఉన్నా వేటాడడం మొదలుపెట్టింది. ఉపాధ్యాయుల ముసుగులో, ముల్లాల ముసుగులో వీళ్లు చలామణి అవుతున్నారు. అస్సాంలో అయితే మదర్సాలలో ఉపాధ్యాయులుగా చేరి పిల్లల బుర్రల నిండా విషం నింపే పనిలో ఉన్నారు. అందుకే వాటి మీద హిమంత బిశ్వశర్మ ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. ఈ పనిలో ప్రభుత్వానికి అండగా నిలవవలసిందని ముఖ్యమంత్రి హిమంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలలో చైతన్యం తీసుకురావడం ద్వారానే ఇలాంటి రక్త పిపాసులను

క్రికెట్ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే శాపనార్థాలు పెట్టడం, పాకిస్తాన్ గెలిస్తే సంబరాలు చేసుకోవడం, అసలు భారత్ మీద పాకిస్తాన్ గెలిచి తీరాలని ప్రార్థించడం భారతదేశంలో చాలాసార్లు జరిగింది. మొన్న ఆగస్ట్ 28న టి 20 మ్యాచ్‌లో పాకిస్తాన్ మీద గెలిచినప్పుడు కూడా ఇదే జరిగింది? ఎక్కడ? ఇంగ్లండ్‌లో. అంటే కశ్మీర్ లోయ నుంచి ఈ జబ్బు ఇప్పుడు ఇంగ్లండ్‌కి సోకింది. ఆ రోజున అక్కడి లీసెస్టర్ నగరంలో ముస్లిం మతోన్మాద మూకలు భారతీయులను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోయాయి. హిందువు కనిపిస్తే చాలు దాడికి దిగారు.




ఆస్తులకు నష్టం కలిగించారు. మరీ ఉన్మాదం నెత్తికెక్కినవాళ్లు కత్తులు తీసుకుని బయలుదేరారు. హిందువులు, ముస్లింల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని అక్కడి వాళ్లే వీడియోలు పెట్టారు. దారి కాసి మరీ ఈ దాడులు చేశారు. ఈ దాడుల సమయంలో ఒక పోలీసు అధికారి మీద కూడా ఎవరో చేయి చేసుకున్నారు. ఇదంతా చూసిన తరువాత పోలీసులకు ప్రత్యేక అధికారాలు ఇచ్చారు. నలభయ్ ఎనిమిది గంటలు సమయం ఇచ్చి, ఆ సమయంలో ఎవరైనా పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించారని స్థానిక మీడియా వెల్లడించింది. ★

సభ్య సమాజానికి దూరంగా ఉంచవచ్చునని హిమంత సరిగానే గుర్తించారని అనిపిస్తుంది. మదర్సాలలో ఉపాధ్యాయులుగా, మసీదులలో మత బోధకులుగా ఉగ్రవాదులు నియమితులవుతున్నారు. ఈ దుష్ట సంప్రదాయం పట్ల ప్రజలే అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఒక్క ఆగస్ట్ మాసంలోనే మూడు జిల్లాలలోని మూడు మసీదులను ప్రభుత్వం కూల్చింది. అయితే గోల్‌పారా మసీదు కూల్చివేత గురించి స్థానిక మైనారిటీలు ప్రభుత్వానికి ఏమీ సమాచారం ఇవ్వలేదు. ఈ విషయాన్ని ఆ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వీవీ రాకేశ్‌రెడ్డి తెలియచేశారు. దానిని నిర్వహిస్తున్న జలాలుద్దీన్ షేక్ అనే అతడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇతడే బంగ్లాదేశ్‌కు చెందిన ఇద్దరిని తీసుకువచ్చి ఉపాధ్యాయులుగా నియమించాడు. ఇప్పుడు ఆ ఇద్దరు పరారీలో ఉన్నారు.

భారత్‌లో మార్చి నెల నుంచి ఇంతవరకు 40 మంది అల్ కాయిదా ఉగ్రవాదులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో అల్ కాయిదా ఇన్ ఇండియన్ సబ్ కాంటినెంట్, అన్సారుల్లా బంగ్లా టీమ్ సభ్యులు కూడా ఉన్నారు. ఇవన్నీ అల్ కాయిదా ప్రాపకంలో పనిచేసేవే. వీళ్లలో ఎక్కువ మంది మదర్సాలలో ఉపాధ్యాయులుగా, మసీదులలో ఇమామ్‌లుగా ఉన్నవాళ్లే.

ఇప్పుడు కూల్చేసిన ఆ నాలుగింటిని మదర్సాలుగా చెప్పలేమని, అవి అల్ కాయిదా కార్యాలయాలేనని సెప్టెంబర్ 7వ తేదీన హిమంత విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ఒక మదర్సాను స్థానికులే కూల్చారంటే అర్థం, అల్ కాయిదా బోధనలు తమకు వద్దని వారు చెప్పినట్టేనని కూడా అన్నారు.

**('టైమ్స్ ఆఫ్ ఇండియా' వార్త ఆధారంగా)**

మన దేశంలో సెక్యులరిస్టు రాజకీయ నేతలకు లోటే లేదు. అయితే సెక్యులరిజమే లేదు. అది వేరే విషయం. రాహుల్ గాంధీ, కేసీఆర్, అరవింద్ కేజ్రీవాల్, చంద్రబాబునాయుడు, నితీశ్‌కుమార్, వైఎస్ జగన్, దిగ్విజయ్, ములాయం సింగ్, అఖిలేశ్ ఒక్కళ్లేమిటి! రూమీ టోపీలు పెట్టుకుని మసీదులలో వాళ్లు ఎలా వంగమంటే అలా వంగిన వాళ్లు. కానీ వీళ్లకి ఏనాడూ ఏ మఠాధిపతి, ఏ హిందూ పూజారి హెచ్చరిక జారీ చేయలేదు. ఈ హిందూత్వ సంస్థ చంపుతామని బెదిరించలేదు. కానీ ఇస్లామ్‌లో! ఫత్వాలు జారీ అవుతాయి. ఇంట్లో గణేశ్ బొమ్మ పెట్టి పూజలు చేసినందుకు రూబీ ఖాన్ అనే మహిళకు ఇప్పుడు ఫత్వా జారీ అయింది.

ఈమె గణేశ్‌ను పూజించడం ఇస్లాంకు విరుద్ధం అంటూ ఆ ఫత్వా జారీ అయింది అనడం కంటే ఆమె భారతీయ జనతా పార్టీ సభ్యురాలు కాబట్టి ఫత్వా అవసరం మరింత ఎక్కువయిందనే చెప్పాలి. ఆమె నివాసం ఉత్తరప్రదేశ్‌లోని అలీఘడ్ కాబట్టి ఆగ్రహం ఇంకాస్త ఎక్కువగానే ఉంటుంది. 'ఫత్వాతో పాటు, నిన్ను చంపుతాం అంటూ బెదిరింపు కాల్స్ కూడా వచ్చాయని రూబీ చెప్పారు. నేనంటే వాళ్లంతా మండిపడుతున్నారు. నన్ను చంపాలని అనుకుంటున్నారు.




బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. అయితే నేను ఇలాంటి వాటికి బెదిరేదానిని కాదు. నా వెనుక నా భర్త ఉన్నారు. అది చాలు' అన్నారు రూబి. ముందే ప్రతిజ్ఞ చేసినట్టు ఏడు రోజుల పూజలూ ముగించి, పద్ధతి ప్రకారం స్వయంగా నిమజ్జనం కూడా పూర్తి చేశారు. అయోధ్యలో మందిర నిర్మాణానికి పునాది రాయి వేసినప్పుడు కూడా ఆమె తన ఇంటిలో రాములవారిని పెట్టి కొలిచారు. అప్పుడు కూడా ఆమెకు ఫత్వా జారీ అయింది. నీవు ఇస్లాంకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నావంటూ దేవబందు ముఫ్తి అర్షాద్ ఫారూకి ఈ ఫత్వా జారీ చేశారని చెబుతున్నారు. ఇస్లాంలో అల్లాయే ఏకైక దైవం. కాబట్టి ఈ రీతిలో ఎవరు ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరించినా ఫత్వా జారీ చేస్తాను అని ఫారూకీ చెప్పినట్టు హిందుస్తాన్ టైమ్స్ రాసింది. అయినా, మా కుటుంబం మతంతో నిమిత్తం లేకుండా ఉత్సవాలు జరుపుతుంది. అందుకే నేను గణేశ్ ప్రతిమ తెచ్చి ఇంట్లో ప్రతిష్ఠించాను అని రూబి చెప్పారు. ★

కథ

# అన్నం

సెల్‌లో అవతల నుండి యూనియన్ సెక్రెటరీ మాటలు వింటూనే నిశ్చేష్టుడినై పోయాను. చుట్టూ వేడివేడిగా, ఘుమఘుమలాడే పదార్థాలన్నీ వెక్కిరిస్తూ కనబడ్డాయి. ఇలా జరగడం ఇది రెండోసారి! ఆ ఆహార పదార్థాలు వెక్కిరిస్తుంటే, వడ్డించడానికి రెడీగా నిలబడ్డ క్యాటరింగ్ వారి మధ్య, అశేష జనవాహిని, ఆత్మీయులు ఉన్నా ఒంటరిని అయినట్లు, సముద్ర మంత జలం చుట్టూ ఉన్నా తాగడానికి చుక్క నీరు లేనట్లు అచేతనంగా అక్కడే ఉన్న కుర్చీలో కూలబడి పోయాను. ఆలోచనలు ఆ పరిస్థితికి దారి తీసిన మూడురోజుల ముందు సంఘటనను నెమరేసాయి.

* * *

‘హలో! హలో... విజయ్ మోహన్ గారేనా’ మార్కెటింగ్ సెక్రెటరీకి ఫోన్ చేస్తూ అడిగాను.

‘లేరండీ! స్నానం చేస్తున్నారు‘

‘నేను బ్రాంచ్ మేనేజర్‌ను మాట్లాడుతున్నానమ్మా. వచ్చాక ఎల్లుండి బ్రాంచ్ ఆవిర్భావ దినోత్సవం పొద్దునే రావాలని, భోజనం ఇక్కడే అని చెప్పండి... నేను మెసేజ్ పెడతాను...’ అంటూ పెట్టేసాను.

బ్రాంచ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించాలంటూ కేవలం మూడు రోజుల ముందే పై ఆఫీసు నుండి మెయిల్ రావడంతో బ్రాంచ్‌లో స్టాఫ్ అందరికీ ఆ రోజు సర్క్యులర్ పంపాను. నేను పని చేస్తున్నది ఒక ప్రభుత్వ రంగ సంస్థ. ఇందులో పరిపాలక సిబ్బందితో పాటు మార్కెటింగ్ వింగ్ కూడా ఉంటుంది. ప్రతీ బ్రాంచ్ మేనేజర్ ఇద్దరితో సమన్వయం చేసుకుంటూ సాగాలి.

పై ఆఫీస్ పెట్టిన మెయిల్‌ను ఆఫీసు పని వేళల తర్వాత చూసాను. అప్పటికే అందరూ వెళ్లిపోవడంతో ఆఫీసులోని ముఖ్యమైన పనులు పూర్తి చేయడంలో మునిగిపోయాను. అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ద్వారా కొన్ని పనులు చేయిద్దామంటే ఆయన మరో నాలుగు రోజుల వరకు లీవ్‌లో ఉన్నారు. అందుకే తెల్లవారి ఆఫీసులో స్టాఫ్‌కి సర్కులర్ పంపి సమావేశం పెట్టి విషయం చెప్పాను. యూనియన్ లీడర్లతో, స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ, ఇ.సి. మెంబర్లతో మీటింగ్ పెట్టి ఎలా చేయాలి? దానిలో ఎవరెవరికి ఏమే పనులు అప్పగించాలి? ఇనాగరల్ కమిటీ, డెకరేషన్ కమిటీ లాంటి ప్లానింగ్ అంతా చేశాను. అప్పటికే సాయంత్రం అయ్యింది. ఇక మార్కెటింగ్ యూనియన్ లీడర్‌తో మాట్లాడదామని ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. విషయం కనుక్కుంటే అతను ఊళ్లో లేడని, ఎవరో బంధువులు చనిపోతే వెళ్లాడని, ఫోన్‌లో చార్జింగ్ లేక స్విచ్ ఆఫ్ వస్తోందేమోనని చెప్పారు. మిగతా మార్కెటింగ్ యూనియన్ లీడర్లతో మాట్లాడాను. తెల్లవారి మార్కెటింగ్ సెక్రెటరీకి మళ్ళీ చేసాను. అతను స్నానం చేస్తున్నాడని చెప్పడంతో మెసేజ్ పెట్టి, మార్కెటింగ్ వారందరికీ మెసేజ్ పెట్టాను. వాట్సప్ సమూహంలో అంతకు ముందే నిర్ణయించిన ఆహ్వానం, ఎజెండా అంతా పెట్టాను.

కార్యక్రమానికి ఈ ఒక్కరోజే సమయం ఉండడంతో మిగతా పనులన్నీ పర్యవేక్షించే పనిలో పడ్డాను.

ఏ పని జరగాలన్నా ముందు డబ్బు కావాలి. ఇలాంటి వాటికి సాధారణంగా, ముందు సండ్రీ అడ్వాన్స్ డ్రా చేయడం కాని, ముందు ఖర్చు చేసి తర్వాత బిల్లులు పంపి బడ్జెట్ శాంక్షన్ చేయించుకోవడం గానీ చేస్తారు. అట్టే సమయం లేకపోవడంతో బాంక్ నుండి డబ్బులు డ్రా చేసాను. తెల్లవారి పొద్దుటే పూజా కార్యక్రమ నిర్వహణకు పంతులును మాట్లాడ్డం, ఆయన చెప్పిన ప్రకారం పూజా సామాగ్రి రాసుకుని అటెండర్‌తో తెప్పించడం, స్వీట్ ఆర్డర్ ఇవ్వడం, కార్యాలయాన్ని అలంకరించే కమిటీకి, మిగతా కమిటీలకు, వాటికి సంబంధించిన బిల్లులు తదితరాలు అన్నీ జాగ్రత్తగా పెట్టమని చెప్పి, తెల్లవారి మొత్తం దాదాపు ఎంతమంది స్టాఫ్, మార్కెటింగ్ సిబ్బంది వస్తారో అంచనా వేసి దానికి తగ్గట్లు భోజన ఏర్పాట్లకు కాటరింగ్‌కి ఆర్డర్ ఇవ్వడం లాంటివన్నీ చేయడం వల్ల చాలా బిజీ ఐపోయాను.

అనుకున్న రోజు పొద్దుటే మామిడాకులు, రంగవల్లులు, పూలతో బ్రాంచ్ అంతా పండగ వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమానికి అందరూ హాజరయ్యారు. పూజ కాగానే అందరికీ స్వీట్లు పంచారు. లంచ్ సమయానికి క్యాటరింగ్ వాళ్ళు అన్నీ తెచ్చేస్తామన్నారు. అందరికీ అదే విషయం పూజ కాగానే అనౌన్స్ చేసి ఆఫీసు పనిలో పడ్డాను. లంచ్ సమయం అయ్యింది. ఎదురుగుండా ఉన్న కస్టమర్ల పనులు త్వరగా చేయించి పంపించేసి కిందకి వచ్చాను. అక్కడ క్యాటరింగ్ వాళ్ళు సిద్ధంగా ఉన్నారు. కాని తినడానికి స్టాఫ్, మార్కెటింగ్ వాళ్లెవరూ ఇంకా రాలేదు. ఆశ్చర్యంతో యూనియన్ సెక్రెటరీకి ఫోన్ చేసాను. అతను ‘మీరేమీ అనుకోవద్దు సార్... మార్కెటింగ్ సెక్రెటరీని మీరు పిలవలేదట, అందుకే అతను ఎవర్నీ భోజనానికి అటెండ్ కావద్దు అని




వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

# పరబ్రహ్మ స్వరూపం

నామని సుజనాదేవి



చెప్పాడట. మమ్మల్ని కూడా అటెండ్ కావద్దు అన్నారు. మా డిమాండ్స్ ఏవైనా వారు సహకరిస్తారు కాబట్టి వారి డిమాండ్స్‌కి మేము సహకరించక తప్పదు కాబట్టి మేమూ బాయ్ కాట్ చేసాం సార్..' అంటూ పెట్టేసాడు.

ఇదీ జరిగింది.

ఒక్కక్షణం మెదడు మొద్దుబారింది. తను పిలవక పోవడం ఏమిటీ? తను ఫోన్ చేసినపుడు తీయకపోతే ఇంట్లో చెప్పాడు. మెసేజ్‌లు పెట్టాడు. గ్రూప్‌లో పెట్టాడు. అయినా గొడవ ఎందుకు అనుకుని, బాధను దిగమింగుకుని మళ్ళీ మార్కెటింగ్ సెక్రెటరీకి ఫోన్ చేసాను. కనీసం ఫోన్ ఎత్తలేదు. రెండవ సారి ఎత్తి, 'మీరు మమ్మల్ని నిర్లక్ష్యం చేసారు. అందుకే మేము బాయ్ కాట్ చేస్తున్నాం' అంటూ పెట్టేసాడు. ఏం తోచలేదు. పైఅధికారికి ఫోన్ చేసాను. 'ఇది బ్రాంచ్‌కి సంబంధించిన సమస్య. దీంట్లో మేము తల దూర్చలేము. మీరు సరిగ్గా ఆర్గనైజ్ చేయాలి. ఒకవేళ వాళ్లెవరూ భోజనానికి రాకపోతే మాత్రం మీకు భోజనానికి బడ్జెట్ శాంక్షన్ అవదు..' అంటూ పెట్టేసారు. రాయి మీద రాయి. చుట్టూ ఘుమఘుమ లాడుతున్న పదార్థాలు...

'సర్! గంట గంటన్నరలో మేము వెళ్లిపోవాలి..' క్యాటరింగ్ అతని అభ్యర్థనతో కూడిన డిమాండ్. ఇలా జరగడం ఇది రెండోసారి.

మొదటిసారి తను వచ్చిన కొత్తలో ఆఫీస్‌లో మార్కెటింగ్ అఫీషియల్స్‌కి, బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ పెట్టాడు. అప్పుడు మార్కెటింగ్ ప్రెసిడెంట్,తమ ఇంట్లో పెళ్లికి వెళ్లనందున ఈ మీటింగ్‌కి వెళ్లకూడదని చెప్పాడట. తనకు తెలీక ముప్పై ప్లేట్లు ఇడ్లీ, వడకి ఆర్డర్ ఇచ్చాడు. అనుకున్న సమయం దాటినా ఎవ్వరూ రాకపోతే ఫోన్ చేసాడు. ఎవరికివారు 'ఏదో పనిపై ఊరెళ్లామనో, వేరే పని మీద ఉన్నామనో చెప్పారు. తను ఆశ్చర్యపోయాడు. తర్వాత అటెండర్ చెప్పాడు,' సర్ మీరు ఫలానా వాళ్ళ అమ్మాయి పెళ్లికి వెళ్లలేదట. కనీసం గ్రీట్ కూడా చేయలేదట. అందుకే ఎవరూ రావద్దనుకున్నారట సర్' అని. చాలా ఆశ్చర్యం , బాధనిపించింది. ముసుగులో గుద్దులాట ఎందుకు? తనతో డైరెక్ట్‌గా చెప్పొచ్చుగా. ఆ రోజు నిజానికి వెళదామనే అనుకున్నాడు. కాని సడెన్‌గా తన క్లోజ్ ఫ్రెండ్‌కి ఆక్సిడెంట్ అయితే హాస్పిటల్‌కి వెళ్ళాడు. చాలా దారుణమైన ఆక్సిడెంట్. లైఫ్ రిస్క్‌లో ఉందని అక్కడే ఉండిపోయాడు. కనీసం ఫోన్ చేయాలనే ధ్యాస కూడా లేదు. చెబుదామనుకున్నా, శుభమాని పెళ్లి జరుగుతుంటే, ఇలాంటి అశుభమైన విషయాలు ఎందుకని ఊర్కున్నాడు.

మనసు బాలేక నాకూ టిఫిన్ తినబుద్ధి కాలేదు. అర్జెంట్ స్టేట్ మెంట్స్ కోసం పొద్దుటే వచ్చి పని చేస్తున్న ఒక డిపార్ట్‌మెంట్‌లో ఉన్న అయిదుగురు స్టాఫ్‌ను 'టిఫిన్ ఉంది, తినండి' అని ఇంటర్‌కంలో

చెప్పాను. కాని వాళ్లు 'మేము తెప్పించుకున్నాం సర్' అని పెట్టేసారు. తర్వాత అటెండర్ చెప్పాడు, 'వాళ్లు తెచ్చుకోలేదు, తెప్పించు కోలేదు సర్. వాళ్ళ డిపార్ట్‌మెంట్ అటెండర్‌ని తెమ్మని ఇప్పుడు చెబుతున్నారు. ఒకరి కోసం తెచ్చినవి, వాళ్ళు వద్దు అంటే మాకు ఇస్తారా?' అని మిమ్మల్ని తప్పుపడుతున్నారు సర్. నాకు తినాలనే ఉంది కానీ, 'ఇలా అందరూ వదిలేసింది తింటావా;' అని నన్ను కూడా వెక్కిరిస్తారు సర్.

అయినా ఎన్నో కష్టాలను ఎదుర్కొని వచ్చిన నాకు, అన్నం విలువ, ఆకలి బాధ బాగా తెల్సు సర్. నాది పర్మనెంట్ జాబ్ కాదు కాబట్టి, నాకు ఆ యూనియన్‌కి ఏ సంబంధం లేదు కాబట్టి, మీకేం అభ్యంతరం లేకపోతే మా ఇంట్లో వాళ్లకి, మన ఆఫీస్ వాచ్‌మన్‌కి, వాళ్లింట్లో వాళ్లకి కొన్ని తీసుకుంటాను సర్. మీ పేరు చెప్పుకుని కడుపునిండా తింటారు సర్' అన్నాడు. సంతోషంగా తలూపాను.

ఇప్పుడు ఒక నిశ్చయానికి వచ్చినట్లు ఫోన్ చేసి ట్రాలీ తెప్పించాను. అటెండర్‌తో గిన్నెలన్నీ అందులోకి ఎక్కించాను. అతన్ని తీసుకుని నా కార్లో బయల్దేరాను. నేను ప్రతి నెలా డబ్బులు పంపించే అనాథాశ్రమానికి వెళ్లాను. అప్పటికే వాళ్లంతా తినేసినా, సంతోషంగా రాత్రికి సరిపడా పదార్థాలన్నీ వాళ్ళ గిన్నెల్లోకి వంపుకున్నారు. వృద్ధాశ్రమానికి వెళ్ళాను. అక్కడ అలాగే చేసాను. తృప్తిగా తింటున్నవారిని చూస్తున్న నేను కొంతసేపు బిడ్డలకు షడ్రసోపేత భోజనం పెట్టి, వారు కడుపారా తింటుంటే ఆనందిస్తున్న మాతృమూర్తి నయ్యాను. ఇంకా దాదాపు మరో పది మందికి మిగిలేలా ఉన్న పదార్థాలతో సాయిబాబా గుడికి వెళ్లి, అక్కడే ఉండే నలుగురికి విస్తళ్లు వేసి వడ్డించాను. ఆఫీస్‌కి వచ్చాక తను, డ్రైవర్, అటెండర్ ముగ్గురు కూర్చుని తినేశారు. ఆహార పదార్థాలు మొత్తం ఖాళీ అయ్యాయి. ట్రాలీ డ్రైవర్‌కి, అటెండర్‌కి డబ్బులు ఇవ్వబోగా చేతులెత్తి నమస్కారం పెట్టారు. 'మీరు చేసిన పుణ్యంలో మాకూ భాగం ఇవ్వండి' అన్నట్లు.

నేను వచ్చేప్పుడు రాయించు కొచ్చిన చిన్న బోర్డ్ ఆ భోజనం హాల్లో తగిలించాను. ఆ బోర్డ్ అగ్నికి ఆజ్యం తోడైనట్లు ఉంటుందని నాకు తెల్సు. ఇంతకీ ఆ బోర్డ్ లో ఏమని ఉందంట...'అన్నం పరబ్రహ్మ స్వరూపం', 'అన్నం లేనివారెందరో ఉన్నారు..దానిని వృథా చేయకండి', 'ఆహార పదార్థాలు మిగిలినచో ఈ క్రింది సెల్ నంబర్లను సంప్రదించగలరు' అంటూ అనాథాశ్రమం, వృద్ధాశ్రమం నిర్వాహకుల సెల్ నంబర్లు వేసి ఉంది.

అప్పటికే స్టాఫ్ అంతా వచ్చి గుంపులు గుంపులుగా చేరారు. మాడిపోయిన నా మొహం చూడాలనుకున్న వారి మొహాలన్నీ, నేను చేసిన పని తెల్సిపోయినట్లు మాడిపోయి ఉన్నాయి.



రైతు పొలం దుక్కిదున్ని, విత్తనాలేసి, నారు పెట్టి, నీరు పోసి, కలుపు తీసి బురదనకా, నీరనకా, రేయనక పగలనకా కాపలా కాసి, ఆరుగాలం కష్టపడ్డ పంటను కోసి, కుప్ప నూర్చి, తూర్పార పట్టి, బస్తాకెత్తి బండి కట్టి, బజారుకెళ్లి గిట్టుబాటు ధర కోసం వాన నుండి, ఎండ నుండి కాపాడుకుంటూ ఎన్నో నిద్ర లేని రాత్రులు గడుపుతాడు. మనం అన్నం వృథా చేస్తున్నామంటే అంత మంది చేసిన శ్రమను వృథా చేసినట్లే. వారిని అగౌరవ పరిచినట్లే.

వాళ్ల స్టాఫ్ యూనియన్ సభ్యులంతా చర్చించి, ఈ విషయమై లీడర్లను చీవాట్లు వేసినట్లున్నారు. తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఆనందకర వాతావరణం ఒకేసారి గంభీరంగా మారిపోయింది.

ఇంటర్ కంలో ఫోన్ చేసి, మార్కెటింగ్ యూనియన్ బాడీ, స్టాఫ్ యూనియన్ బాడీ కలవాలను కుంటున్నారని అటెండర్ చెప్పాడు.

'ఇప్పుడు బిజీగా ఉన్నాను, సాయంత్రం అయిదు గంటలకు' అని చెప్పాను కావాలనే. నిజానికి స్టాఫ్ అయిదు తర్వాత ఉండడం చాలా అరుదు. అత్యవసరం అయితే తప్ప ఉండరు. అంతా అయిదు లోపే వెళ్ళిపోతారు. కాని అంతవరకు వేచి చూసి వచ్చారు. నాకు తెలుసు... రాకుండా ఉంటే మిగతా సభ్యులు బతకనివ్వరని.

చాలా సీరియస్‌గా ఉన్నాను. ఎందుకంటే వారేమైనా వర్క్ విషయంలో స్ట్రిక్ట్ చేస్తే, అటెండెన్స్‌లో స్ట్రిక్ట్ గా ఉండడం నా చేతిలో పనని వారికి బాగా తెల్సు.

'సర్! జరిగిందేదో జరిగిపోయింది. ఏదో మిస్ అండర్‌స్టాండింగ్ జరిగింది. మీరు అది మనసులో పెట్టుకోకండి' ఏం మాట్లాడాలో తెలీక నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ మార్కెటింగ్ సెక్రెటరీ అన్నాడు.

'మీరు ఫోన్ చేసినప్పుడు అతను మాట్లాడక పోవడం, ఆ తర్వాత మీరు చేయక పోవడం, సమయం కల్సిరాక అలా జరిగింది. ఇప్పుడు మరోరోజు గెట్ టు గెదర్‌లా పెట్టుకుందాం సర్' స్టాఫ్ యూనియన్ సెక్రెటరీ అన్నాడు.

వారికి నా గాంభీర్యం, మౌనం భయం గొల్పుతోంది.

'చాలు. ఇందులో నా తప్పు ఏం ఉంది? నేనూ మనిషినే. నాకూ పనులుం టాయి. ఇదేం నా ఇంట్లో పెళ్లి కాదు బొట్టుపెట్టి పిలవడానికి. మనందరి పండగ. అందరం కల్సి సంతోషంగా చేసుకోవాల్సిన పండగ. నేను వ్యక్తిగతంగా తప్పు చేస్తే నాపై అలగండి. నా తప్పు సరిచేసుకుంటాను. కాని అన్నంపై అలగడం, అదీ మొత్తం తయారయ్యాక అలగడం ఏంటి'?

రైతు పొలం దుక్కిదున్ని, విత్తనాలేసి, నారు పెట్టి, నీరు పోసి, కలుపు తీసి బురదనకా, నీరనకా, రేయనక పగలనకా కాపలా కాసి, ఆరుగాలం కష్టపడ్డ పంటను కోసి, కుప్ప నూర్చి, తూర్పార పట్టి, బస్తాకెత్తి బండి కట్టి, బజారుకెళ్లి గిట్టుబాటు ధర కోసం వాన నుండి, ఎండ నుండి కాపాడుకుంటూ ఎన్నో నిద్ర లేని రాత్రులు గడుపుతాడు. మనం అన్నం వృథా చేస్తున్నామంటే అంత మంది చేసిన శ్రమను వృథా చేసినట్లే. వారిని అగౌరవ పరిచినట్లే.

పరబ్రహ్మ స్వరూపమైన అన్నం దొరకని పేదలెందరో లోకంలో ఉన్నారు. ముందు మీరు నా మాట గౌరవించి భోజనం చేసాక, మీరీ తప్పు చేసారు అన్నా, కనీసం మీతో మాట్లాడాక, భోజనం చేస్తాం అన్నా నా కింత బాధ ఉండేది కాదు. మనమందరం ఒక కుటుంబ సభ్యులం అని నేను మీ అందరికి ఎన్నోసార్లు చెప్పాను. మన కుటుంబ సభ్యుడు ఏదైనా తప్పు చేస్తే ఇలాగే చేస్తామా? నా స్వంత డబ్బు పోయినా నా ఆతిథ్యాన్ని మన్నించిన ఆ ఆశ్రమం వాళ్లు ఎన్ని డబ్బులు పోసినా కొనలేని సంతృప్తి నిచ్చారు. ఆ డబ్బులు నేనే పెట్టుకున్నా. ఆ పుణ్యం ఇచ్చినందుకు వారికి, అవకాశం కలగజేసిన మీకు రుణ పడి ఉన్నాను... థాంక్ యు...' అన్నాను. వారికి అప్పటికే అర్థమయ్యింది నేను బాగా హర్ట్ అయ్యానని. ఇక వారు గింజుకున్నా మరోమారు భోజనం పెట్టనని. నా మాటలు 'సత్యం' అన్నట్లు బయట గుళ్లోని జేగంటలు మంగళకరంగా మోగాయి.

అనుభవం నేర్పిన గుణపాఠం అనుకుంటూ, పశ్చాత్తాపంతో రెండు చేతులు జోడిస్తూ, 'క్షమించండి సర్... మరోమారు మా ద్వారా ఏ తప్పు జరగదు' అంటూ వెళ్ళిపోయారంతా. ★

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను గత మూడు వారాలుగా అలరిస్తూ వచ్చిన 15వ ఆసియా కప్ క్రికెట్ పోటీలు పలు అనూహ్య ఫలితాలు, సంచలనాలతో దుబాయ్ వేదికగా ముగిశాయి. భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. అందరి అంచనాలు తలకిందులు చేస్తూ శ్రీలంక విజేతగా నిలిచింది.




# శ్రీలంక టైటిల్ జోరు.. భారత్ రికార్డుల హోరు..



క్రీడా కృష్ణ, 84668 64969

ఆసియా కప్ చరిత్రలోనే అత్యధికంగా, ఏడు సార్లు విజేతగా నిలిచిన ప్రపంచ టాప్ ర్యాంకర్ భారత్ ఎనిమిదో టైటిల్‌కు గురిపెట్టినా సఫలం కాలేకపోయింది. గ్రూప్–ఏ లీగ్‌లో రెండుకు రెండు మ్యాచ్‌లు నెగ్గినా సూపర్ -4 రౌండ్లో మూడుకు రెండు పరాజయాలు చవిచూడటం ద్వారా టైటిల్ రౌండ్‌కు దూరమయ్యింది. అయితే ఫైనల్స్‌కు అర్హత సాధించడంలో విఫలమైనా టీమ్, బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలలో రికార్డుల మోత మోగించింది. ఈ టోర్నీలో 200కు పైగా స్కోరు సాధించిన ఏకైక జట్టు భారత్ మాత్రమే. అఫ్ఘనిస్తాన్‌తో జరిగిన సూపర్ - 4 ఆఖరి రౌండ్ పోరులో భారత్ 20 ఓవర్లలో 212 పరుగులు సాధించింది. వ్యక్తిగతంగా శతకం బాదిన ఏకైక ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. అఫ్ఘనిస్తాన్‌పై




విరాట్ 122 పరుగుల నాటౌట్ స్కోరుతో నిలిచాడు. గత మూడేళ్లుగా సెంచరీ కోసం నిరీక్షిస్తూ వచ్చిన విరాట్ కష్టానికి తగ్గ ఫలితం ఆసియా కప్ ద్వారా దక్కింది. అంతర్జాతీయ క్రికెట్లో 71వ శతకంతో పాటు టీ–20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో తొలి సెంచరీ నమోదు చేయగలిగాడు. ప్రపంచ కప్‌కు ముందే ఆసియా కప్ టోర్నీ ద్వారా విరాట్ కోహ్లీ తిరిగి తన బ్యాటింగ్ లయను అందుకోడం భారత్ సంతోషించ దగ్గ పరిణామం. మొదటి వికెట్‌కు భారీ సెంచరీ భాగస్వామ్యం నమోదు చేసిన ఏకైక జట్టు భారత్ మాత్రమే. ఇక బౌలింగ్‌లో భారత స్వింగ్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ కేవలం 4 పరుగులకే 5 వికెట్లు పడగొట్టడం ద్వారా అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన చేయగలిగాడు. ఈ ఘనతను భువనేశ్వర్ అఫ్ఘానిస్తాన్‌పై సాధించాడు. మొత్తంగా 11 వికెట్లు పడగొట్టడం ద్వారా ప్రస్తుత టోర్నీలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. పవర్ ప్లేలో అత్యధిక భాగస్వామ్యం నమోదు చేసిన జట్టు ఘనత సైతం భారత్‌కే దక్కింది.

**శ్రీలంక సంచలనం**

ఆసియా కప్ బరిలోకి ఏమాత్రం అంచనాలు లేకుండా దిగిన 8వ ర్యాంకర్ శ్రీలంక టాప్ ర్యాంకర్ భారత్, రెండో ర్యాంకర్ పాక్ జట్లను చిత్తు చేయడం ద్వారా విజేతగా నిలిచింది. గ్రూప్–బీ లీగ్ ప్రారంభ మ్యాచ్‌లో అఫ్ఘనిస్తాన్ చేతిలో పరాజయం చవి చూసినా ఆ తర్వాత ఆడిన ప్రతిమ్యాచ్‌లోనూ నెగ్గుతూ వచ్చింది. టైటిల్ పోరులో సైతం పాక్ జట్టును 23 పరుగుల తేడాతో మట్టికరిపించింది. ఆసియా కప్‌ను ఆరోసారి గెలుచుకోవడం ద్వారా శ్రీలంక చరిత్ర సృష్టించింది. దుబాయ్ వేదికగా ఫైనల్లో టాస్ ఓడినా మ్యాచ్ నెగ్గిన జట్టుగా శ్రీలంక రికార్డు నెలకొల్పింది. 1986, 1997, 2004, 2008, 2014 సంవత్సరాలలో ఆసియా కప్ విజేతగా నిలిచిన శ్రీలంక ఎనిమిదేళ్ల విరామం తర్వాత తిరిగి షనక నాయకత్వంలో ట్రోఫీని అందుకోగలిగింది. ఆసియా కప్ చరిత్రలో భారత్ అత్యధికంగా ఏడుసార్లు విజేతగా నిలిస్తే, ఆరు టైటిల్స్‌తో శ్రీలంక ఆ తర్వాతి స్థానంలో నిలిచింది. పాకిస్తాన్ జట్టు ఇప్పటి వరకూ రెండు సార్లు మాత్రమే ట్రోఫీ అందుకోగలిగింది. ఆసియా కప్ టైటిల్ మినహా మిగిలిన అన్ని విభాగాలలోనూ రికార్డుల మోత మోగించిన హాట్ ఫేవరెట్ కమ్ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకర్ భారతజట్టు చివరకు ఉత్త చేతులతో స్వదేశానికి తిరిగి రావాల్సి వచ్చింది.

సంక్షుభిత శ్రీలంకకు ఆ దేశ క్రికెట్ జట్టు ఆసియా కప్‌ను సాధించి పెట్టడం ద్వారా ఊరట కలిగించింది. తమ దేశంలోనే ఆసియాకప్‌కు ఆతిథ్యమివ్వాల్సిన శ్రీలంక అశక్తతను వ్యక్తం చేయడంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఈ టోర్నీని నిర్వహించినా శ్రీలంక జట్టే విజేతగా నిలవడం 15వ ఆసియాకప్ టోర్నీకే కొసమెరుపుగా మిగిలి పోతుంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

**ప్రపంచ కప్ గెలుపు గుర్రాలు!**

ఫాస్ట్, స్వింగ్, బౌన్సీ పిచ్‌లతో కూడిన ఆస్ట్రేలియా వేదికగా జరిగే టీ–20 ప్రపంచ కప్‌లో పాల్గొనే 15 మంది సభ్యుల భారత జట్టును బీసీసీఐ ఎంపిక సంఘం ప్రకటించింది. గాయాలతో గత కొద్ది వారాలుగా జట్టుకు దూరంగా ఉన్న ఫాస్ట్ బౌలర్లు జస్ ప్రీత్ బుమ్రా, హర్షల్ పటేల్‌లకు తుది జట్టులో చోటు దక్కింది. వెటరన్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ, యువ లెగ్‌స్పిన్నర్ దీపక్ చహార్, శ్రేయస్ అయ్యర్‌లను స్టాండ్ బైలుగా ఎంపిక చేశారు. రోహిత్‌శర్మ నాయకత్వంలోని భారత జట్టులో కెఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, దీపక్ హుడా, దినేశ్ కార్తీక్, రిషభ్ పంత్‌తో పాటు స్పిన్ త్రయం రవిచంద్రన్ అశ్విన్, యజువేంద్ర చహాల్, అక్షర్ పటేల్‌లకు చోటు దక్కింది.




# భారతీయతను నడిపించేది భారతమే!

**కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ స్ఫూర్తి, సౌజన్యంతో రాసీ సాంస్కృతిక సేవా సంస్థ (పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్) 'శ్రీమదాంధ్ర మహాభారత అవతరణ సహస్రాబ్ది, నన్నయ సహస్రాబ్ది' ఉత్సవాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగా మహాభారతం పుట్టిన రాజమహేంద్ర వరం (జూలై 23న)లో తొలి ఉత్సవాలను, విశాఖ తీరంలో మలి వేడుకలను, హైదారాబాద్‌లో ముగింపు ఉత్సవాన్ని నిర్వహించింది.**

రాసీ సాంస్కృతిక సేవా సంస్థ గత కొన్నేళ్లుగా వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ కె. సుహాసినీ ఆనంద్. ఈమె మహిళా పారిశ్రామికవేత్తగా, గాయనిగా, ప్రయోక్తగా, రాజకీయ నేతగా విభిన్న రంగాల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. రాసీ కేర్స్ మనుచరిత్రం, ఆముక్తమాల్యద, గజేంద్ర మోక్షం, ప్రహ్లాద చరిత్రను ఆడియో రూపంలో ప్రపంచానికి అందించింది.

**విశాఖలో..**

జూలై 30, 2022న విశాఖపట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిజోరాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు హాజరయ్యారు. ప్రభుత్వాలు సాహితీ, సాంస్కృతిక, సంప్రదాయ కళలకు రాజపోషకులుగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కళల పోషణకు నాటి పాలకులు శ్రీకృష్ణ దేవరాయలు, రాజరాజ నరేంద్రుడు తరహాలో నేటి ప్రభుత్వాలు చేయూతనందించి తరతరాలకు విలువైన సంపదను వారసత్వంగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక ప్రక్రియను మనం రెండు వందల క్రితం వాడుకలోకి తెచ్చాం. కానీ శాస్త్ర, సాంకేతికతలకు మన పురాణ గ్రంథాలే మూలం. మన ప్రాచీన గ్రంథాలు కథలు కాదు. నేటి సాంకేతిక ప్రక్రియకు నాడే వేసిన మార్గదర్శకాలని హరిబాబు అన్నారు.

'విమానాన్ని తయారు చేసుకునే ఆలోచన మనకు రామాయణం ఏనాడో అందించింది. ఆధునిక క్షిపణులకు మన పురాణాలలోని అస్త్రాలే స్ఫూర్తి. హిమాలయాల్లో తపస్సు చేసుకునే రుషులు ఏ ప్రాంతంలో, ఏం జరుగుతుందో తమ దివ్యజ్ఞానంతో తెలుసుకుంటారు. ఆ స్ఫూర్తితో అభివృద్ధి చెందిన సాంకేతికత శాటిలైట్ ఉపగ్రహాల ద్వారా మనం పడక గదిలో నుంచే వీక్షిస్తున్నాం. వేద గణితంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ చిలుకూరి శాంతమ్మ చేసిన పరిశోధనలు మన పౌరాణిక గ్రంథాల శక్తిని ప్రపంచానికి చాటాయి. తక్కువ జనాభా ఉన్నప్పటికీ తమ భాష, అస్తిత్వం కోసం పాటుపడుతున్నాయనేందుకు నేను గవర్నర్‌గా ఉన్న మిజోరాం ఉదాహరణ. మిజో భాషకు లిపి లేదు. తమ భాషను రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని పట్టుపడుతున్నారు. అత్యధికులు మాట్లాడే తెలుగు పట్ల మనమే నిర్లిప్తంగా వ్యవహరించడం సరికాదు. మాతృభాషలను ప్రోత్సహించే క్రమంలో, వాటిలో విద్యను బోధించాలని కేంద్రం









డాక్టర్ కె. సుహాసినీ ఆనంద్

సంకల్పించింది. ఆ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తెలుగు భాషను కాపాడుకోవాలి. మన భాషను మనమే సంరక్షించుకోవాల్సిన అవసరం ఉంది' అని హరిబాబు తెలిపారు.

**ధర్మమే సాధనం**

ఎలా బతకాలో నేర్పేది ధర్మమని, అది మన భారతీయ సంస్కృతి ప్రత్యేకత అని, అదే ప్రధాన సాధనంగా ముందుకు నడుపుతోందని పరిపూర్ణా నంద స్వామీజీ అన్నారు. మనిషి మనుగడకు ధర్మం, అర్థం, కామం, మోక్షాలే ముఖ్యమన్నారు. 'ఈ దేశం మహాభారతానికి పుట్టినిల్లు. దీనికి 'ఇండియా' అనే పేరు రాకముందు భారత్ (భారతం పుట్టింది ఇక్కడే కాబట్టి). అంతకుముందు ఆర్యావర్త దేశం, బ్రహ్మావర్త దేశం, గోవ్రత దేశం అని పేరు. అందుకే 'గో బ్రాహ్మణేభ్యః... లోకా సమస్తా సుఖినోభవంతు' అంటారు. మహాభారతం ఐదు వేల సంవత్సరాల నాటిది. భూమ్మీద సనాతన ధర్మం తప్ప మరే ఇతర మతం లేదు. ఈజిప్టు కల్చర్ వంటివి కాలగర్భంలో కలసిపోయాయి. శ్రీమద్రామాయణం, మహాభారతం తదితర ఇతిహాసాలు, ఇతర సాహిత్య ప్రక్రియల జాబితా చాలా పెద్దది. విలువలను నేర్పిన వాటిని భావితరాలకు భద్రపరచడం మన కర్తవ్యం' అని ఉద్బోధించారు.

**తల్లిదండ్రులూ! తెలుగు నేర్పండి..**

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో ఈ తరహా ఉత్సవాలు నిర్వహించడం ద్వారా ఆదికవి నన్నయ గొప్పదనాన్ని భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సెల్వమని చెప్పారు. ఇటీవల తెలుగు చదవడం, రాయడం, మాట్లాడడం మర్చిపోతున్నారని, పిల్లలకు తల్లి దండ్రులు మాతృభాషను నేర్పాలని రోజా సూచించారు. నానా రుచిరార్థ పద్యం చదివారు. నన్నయ అక్షర రమ్యత చాలా గొప్పదని తెలియజేయడానికి తాను ఏర్చి కూర్చి తెచ్చుకున్న పద్యపంక్తులను సభికులకు చదివి వినిపించారు.

**విలువలను కాపాడుకోవాలి**

తెలుగు జాతి ఉన్నంతకాలం ఆదికవి నన్నయ్య నిత్య చిరస్మరణీయులని, మహాభారతం చదివి అర్థం చేసుకుంటూ, వాటిని భావితరాలకు అందించాలని తిరుమల తిరుపతి దేవస్థానాల (తితిదే) పాలక మండలి అధ్యక్షుడు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. విలువలను కాపాడుకోవాలని సూచించారు. తితిదే ఆధ్వర్యంలో ప్రచురించిన గ్రంథాలను రెండు తెలుగు రాష్ట్రాలలోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

**అందరి ఆశీర్వచనాలతో...**

ఉత్సవాల నిర్వాహకురాలు డాక్టర్ కె. సుహాసినీ ఆనంద్ మాట్లాడుతూ ఎందరో పండితులు సూచనలు, ఆశీర్వచనాలతో రెండు తెలుగు రాష్ట్రాలలో మహోత్సవాలు తలపెట్టామని, ఆంధ్ర మహాభారతం రాజమహేంద్రవరంలో పుట్టింది కనుక పెద్దల సూచన మేరకు తొలి ఉత్సవాన్ని జూలై 23న నిర్వహించామని, ఈ కార్యక్రమానికి బీజం పడ్డానికి మూలకారణం తన మేనమామ నడివల్లి సీతారామయ్య అని తెలిపారు.

**భాగ్యనగరంలో ముగింపు ఉత్సవాలు..**

ఆగస్ట్ 13, 2022న భాగ్యనగరంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (పబ్లిక్ గార్డెన్స్) ఆడిటోరియంలో ఆంధ్ర మహాభారత అవతరణ, నన్నయ్య సహస్రాబ్ది ముగింపు మహోత్సవాలు వైభంగా జరిగాయి. ఈ ఉత్సవానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మహా సహస్రావధాని డాక్టర్ గరికిపాటి నరసింహారావు, ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం, తెలంగాణ శాసన మండలి సభ్యురాలు సురభి వాణీదేవి, సత్యవాణి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.

ఉడుపి పెజావర్ మఠాధిపతి విశ్వప్రసన్న తీర్థాచార్య స్వామీజీ అనుగ్రహ భాషణం చేశారు. ★





అయోధ్య పరిణామాలు భారతీయులకు ఎంతటి మనో ధైర్యాన్ని ఇచ్చాయో కొత్తగా చెప్పనక్కరలేదు. రామ మందిరం, ఆధారాలు, ఉద్యమం ఆధునిక భారత సామాజిక, సాంస్కృతిక చైతన్యానికి గొప్ప మలుపును ఇచ్చాయి. ఇందులో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించిన మహనీయుడు ఆచార్య బీబీ లాల్. రామ జన్మభూమి ప్రాంతంలో 1970 దశకంలో తవ్వకాలు జరిపి హిందూ దేవాలయానికి సంబంధించిన అవశేషాలను కనుగొన్నవారు ఆయనే. రామాయణ గాథలతో అనుబంధం ఉన్న ఆయా ప్రాంతాలలో కూడా తవ్వకాలు జరిపిన వారు లాల్. ఈ సెప్టెంబర్ 10న తన 101వ ఏట ఆచార్య లాల్ తుదిశ్వాస విడిచారు. ఆచార్య లాల్ ఒక అసాధారణ వ్యక్తి, సంస్కృతికీ, పురావస్తు శాఖకీ ఆయన చేసిన సేవలు అసాధారణమైనవని ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా నివాళి ఘటించారు. గాంధీనగర్ ఐఐటీ విజిటింగ్ ప్రొఫెసర్ మైకేల్ డానినో మరొక అద్భుత వ్యాఖ్య చేశారు. ప్రొఫెసర్ లాల్ పదవీ విరమణానంతరం పురావస్తు శాస్త్రానికి చేసిన సేవలు సైతం మరింత ఉన్నతమైనవని వ్యాఖ్యానించారు. ఏడున్నర దశాబ్దాల పాటు భారతీయ పురావస్తు శాస్త్రానికి సేవలు అందించిన ఆచార్య లాల్ నిజంగానే అరుదైన భారతీయుడు.

# పురాణాలకీ, పురావస్తు

ఆచార్య బ్రజ్ బసిలాల్‌ను అయోధ్య ఉద్యమానికి కొత్త ఊపిరులు ఇచ్చినవారిగా భారతీయులు గౌరవించుకోవాలి. అంతేకాదు, మహాభారత గాథలతో సంబంధం ఉన్న ప్రదేశాలలో కూడా ఆయన పురావస్తు తవ్వకాలు జరిపారు. ఈ దేశానికి శిరోధార్యమైన రెండు పురాణ గాథలకూ, చరిత్రకూ ఉన్న బంధాన్ని ఆయన వెలికి తీయడానికి జీవితాన్ని అంకితం చేశారని చెప్పవచ్చు. అలా, ఈ దేశంలో పుట్టిన గొప్ప పురావస్తు శాస్త్రవేత్తలలో ఆచార్య లాల్‌కు అగ్రతాంబూలం దక్కుతుంది. 1921లో ఝాన్సీ (ఉత్తర ప్రదేశ్)లో జన్మించిన లాల్ భారత పురావస్తు సర్వే శాఖకు 1968 నుంచి 1972 వరకు సంచాలకులుగా పని చేశారు. హరప్పా తవ్వకాల పనిలోనే కాదు, యునెస్కో చేపట్టిన పలు కార్యక్రమాలలోనూ తన వంతు సేవలు అందించారు. 101 సంవత్సరాల పరిపూర్ణ,





ప్రయోజనకర జీవితంలో ఎక్కువ భాగం పురావస్తు శాస్త్ర అధ్యయనంలో, తవ్వకాలలో ఆయన వినియోగించారు. అలాంటి విశిష్ట సేవలకు గాను 2021 సంవత్సరంలో భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించింది. ఇవన్నీ ఉన్నా అయోధ్యలో బాబ్రీ మసీదు పేరుతో ఉన్న కట్టడం కింద తవ్వకాలు చేపట్టడం ఆయన కీర్తికి మరింత వన్నె తెచ్చింది. ఆయన కృషితోనే అయోధ్య ఉద్యమానికి ఆధారాల కోణం నుంచి గొప్ప ఊపు వచ్చిందంటే అతిశయోక్తి కాదు. న్యాయ పోరాటానికి బలం చేకూర్చినవి కూడా అవే. ఆయన కన్నుమూసి ఉండవచ్చు. కానీ తవ్వకాల ద్వారా ఆయన వెలికి తెచ్చిన అవశేషాలు, అవి ఇచ్చిన సమాచారం శాశ్వత ప్రభావాన్ని కలిగి ఉంటాయని భారత పురావస్తు పరిశోధన శాఖ ఇచ్చిన నివాళిలో సరైన అంచనా ఇచ్చింది.

భారతదేశ చరిత్రకూ, పురావస్తు శాస్త్రానికీ కూడా మూలాధారం సంస్కృత భాష. కానీ ఆ భాషలో కనీస ప్రవేశం లేకుండానే ప్రాచీన భారతదేశ చరిత్రను రచించినవారే ఎక్కువ అన్న విమర్శ ఉన్నది. దానితో మన ప్రాచీన చరిత్రకు, రచనకు, పరిశోధనకు జరిగిన నష్టం అంచనాకు అందదు. కానీ లాల్‌కు ఆ విమర్శ వర్తించదు. ఆయన మొదట అలహాబాద్ విశ్వవిద్యాలయం నుంచి సంస్కృత సాహిత్యంలోనే మాస్టర్స్ చేశారు. ఆపై పురావస్తు శాస్త్రం మీద అభిరుచి పెరిగి ఆ అంశాన్ని కూడా చదువుకున్నారు. తరువాత ప్రముఖ బ్రిటిష్ పురావస్తు శాస్త్ర నిపుణుడు మోర్టిమర్ వీలర్ దగ్గర సహాయకునిగా చేరారు. అలుపన్నదే లేకుండా సాగిన లాల్ పురావస్తు శాస్త్ర అన్వేషణలో మొదటి అడుగు తక్షశిల తవ్వకాల (1943) దగ్గర పడింది. తరువాత హరప్పా తవ్వకాలలో పనిచేశారు. 1950-52 మధ్య మహా భారత గాథకు సంబంధించిన ప్రాంతాలలో తవ్వకాలు జరిపించారు. తన సుదీర్ఘ పురావస్తు పరిశోధన ఫలితాలతో ఆయన దాదాపు 50 గ్రంథాలు రచించారు. అంతర్జాతీయ జర్నల్స్‌లో 150 పరిశోధక పత్రాలను ప్రచురించారు. 'సరస్వతి నది ప్రవహిస్తూనే ఉంది: భారతీయ సంస్కృతి ప్రస్థానం', 'రాముడు ఆయన చారిత్రకత, మందిర్, సేతు: వాఙ్మయ ఆధారాలు, పురావస్తు శాస్త్రం, ఇతర శాస్త్రాలు' అన్న పుస్తకాలు ఎంతో ప్రఖ్యాత గాంచాయి.

భారతీయ పురావస్తు శాస్త్రానికి ఆచార్య లాల్ చేసిన అపూర్వ సేవలను మూడు కోణాలుగా పరిశీలించవచ్చునని గాంధీనగర్ ఐఐటీ విజిటింగ్ ప్రొఫెసర్ మైకేల్ డానినో అన్నారు. అందులో మొదటిది- భారతీయ సంస్కృతిలోని వివిధ దశలను తెలుసుకునేందుకు వీలుకల్పించే పలు ప్రాంతాలలో తవ్వకాలు జరిపినవారు లాల్. ఆరావళి పర్వతాల నుంచి ఒడిశా వరకూ, ఉత్తర ప్రదేశ్ నుంచి రాజస్తాన్ వరకు తవ్వకాల పని సాగించారు. రెండోది- తన శోధనను పరిశోధక పత్రాలలో నమోదు చేయడాన్ని ఒక యజ్ఞంగా భావించడం. ఆలోచనాత్మకంగా ఉండే ఆ పత్రాలు కాపర్‌హోర్డ్ సంస్కృతి, పెయింటెడ్ గ్రే వేర్, హస్తినాపురి తవ్వకాల విశేషాలు, హరప్పా సంస్కృతి నాటి లిపికీ, మెగాలితిక్ అక్షరాలకీ ఉన్న బంధంపై విశ్లేషణతో పాటు భారతీయులు పరమ పవిత్రంగా

# శాస్త్రానికీ వారధి

భావించే రెండు పురాణాలతో పురావస్తు శాస్త్రానికి ఉన్న బంధాన్ని శోధించే పని ఆయన చేశారు. మూడు– పురావస్తు శాస్త్రంలో చిరకాలంగా ఉన్న మౌలిక ప్రశ్నలకు సమాధానాలు అన్వేషించే పని. అందుకు ఉదాహరణ, కాలిబంగన్ (రాజస్తాన్) తవ్వకాలలో బయల్పడిన హరప్పా సంస్కృతి తూర్పు దిశగా ఎంతవరకు విస్తరించింది? అన్న అంశం.

ఆర్ఎస్ శర్మ అనే చరిత్రకారుడు ప్రతిపాదించిన ఆర్యుల దండయాత్ర సిద్ధాంతాన్ని ఆచార్య లాల్ ఖండించడం కూడా మరొక మౌలిక ప్రశ్నకు సమాధానం చెప్పడమే. రుగ్వేద కాలం నాటి ప్రజలదీ, హరప్పా నాగరికత నాటి ప్రజలదీ ఒకే రకమైన జీవన విధానమని లాల్ వాదన. దీని మీద చాలా వాదోపవాదాలు ఉన్నాయి. 'దక్షిణాసియా తొలినాళ్ల నాగరికత' అన్న పుస్తకంలో ఆచార్య లాల్ హరప్పా కాలం నాటి భారతీయ జీవనం గురించి లోతైన విశ్లేషణ ఇచ్చారు.'సరస్వతి నది ప్రవహిస్తూనే ఉంది: భారతీయ సంస్కృతి ప్రస్థానం'లో ఆర్యుల దండయాత్ర వాదాన్ని ఆయన చీల్చి చెండాడారు. నిజానికి దక్షిణాసియా తొలినాళ్ల నాగరికత పుస్తకంలోనే ఆయన ఇందుకు బీజాలు వేశారు. ఇది పునరాలోచించుకోవలసిన సమయం అన్న శీర్షిక కింద ఈ పరిచయం ఉంది. ఆర్యుల దండయాత్ర ఎంత మిథ్యో తెలియచేయడానికి 2002–2015 మధ్య ఆయన నాలుగు పుస్తకాలు వెలువరించారు.

1975లో బీబీ లాల్ ఒక అపురూపమైన కార్యక్రమం ప్రారంభించారు. దాని పేరు– రామాయణ కాలం నాటి స్థలాలలో పురావస్తు ఆధారాల అన్వేషణ. దీనికి భారత పురావస్తు శాఖ ఆర్థిక సాయం చేసింది కూడా. ఆ శాఖతో పాటు గ్వాలియర్‌లోని జివాజి విశ్వవిద్యాలయం, ఉత్తర ప్రదేశ్ పురావస్తు శాఖ కూడా తోడ్పడ్డాయి. ఈ కార్యక్రమం కిందనే లాల్ అయోధ్య, భరద్వాజ ఆశ్రమం, నందిగ్రామం, చిత్రకూట్, శృంగవేరా పురలలో తవ్వకాలు నిర్వహించారు. ఆ సంవత్సరమే లాల్ మరొక చిర స్మరణీయమైన గ్రంథం వెలువరించారు. అదే, 'హరప్పా నుంచి అయోధ్య వరకు సాగిన తవ్వకాలలో వెలుగు చూసిన అంశాలు: సాంప్రదాయక భారతీయ గతం'. వీటి తరువాత భారతీయులు ఏనాటికీ మరవలేని సేవ ఆయన ద్వారా జరిగింది. అయోధ్యలో బాబ్రీ మసీదు పేరుతో పిలుస్తున్న కట్టడం అడుగున గుడి స్తంభాలను పోలిన అవశేషాలను తాను కనుగొన్నానని వెల్లడించారు. తన గ్రంథం 'రాముడు ఆయన చారిత్రకత, మందిర్, సేతు: వాఙ్మయ ఆధారాలు, పురావస్తు శాస్త్రం, ఇతర శాస్త్రాలు'లో ఈ అంశాలను పొందు పరిచారు కూడా. మసీదు కింద తవ్వకాలలో 12 స్తంభాలు కనిపించాయని, వాటి మీద హిందూ ధర్మానికి సంబంధించిన చిహ్నాలు, హిందూ దేవతల బొమ్మలు కూడా ఉన్నాయని ఆయన వెల్లడించారు. వీటికీ మసీదుకీ ఎలాంటి సంబంధం లేదని కూడా ఆయన తెలియచేశారు.

కారణాలు ఏమైనప్పటికి పురావస్తు తవ్వకాల ఆధారంగా ఆచార్య లాల్ సమర్పించిన పత్రాలకు వచ్చినంత ఆదరణ, ఆర్యుల దండయాత్ర గురించి చేసిన పరిశోధనకు రాలేదు. ఈ అంశంపై పెద్దగా చర్చ జరగలేదు. వామపక్ష చరిత్రకారుల వాదనలు ఆచార్య లాల్ వాదనకు అడ్డుగోడలయ్యాయి. ఆర్యుల దండయాత్ర వాదాన్ని ఖండించడమంటే జాతీయత, మతం వంటి అంశాలను సమర్థించడమేనన్న వాదన కూడా లేవదీశారు. ఇలాంటి సమయంలో ఆచార్య లాల్ ఎదురీదుతూ తన వాదనను వినిపించారు. ★



## జ్ఞానభారతిలో ఆలయం రగడ

హిందూ దేవాలయాలు బహిరంగ ప్రదేశాలలో ఉంటే సెక్యులరిజానికి భంగం. ఏదైనా విద్యా సంస్థ కట్టుకుంటే అకడెమిక్ వాతావరణం దెబ్బతింటుంది. ఇదీ దేశంలో ప్రస్తుతం హిందువుల పరిస్థితి. పైగా దేవాలయాల బదులు గ్రంథాలయాలు కట్టండి, ఆసుపత్రులు కట్టండి అన్న ముసుగు ఒకటి. తాజాగా బెంగళూరు విశ్వవిద్యాలయంలో జరిగిన సంఘటన దీనినే రుజువు చేస్తున్నది. ఇక్కడి జ్ఞానభారతి ప్రాంగణంలో సెప్టెంబర్ 8వ తేదీన ఆలయం కట్టడానికి శంకుస్థాపన జరిగింది. ఈ ప్రయత్నం చదువులను పాడుచేస్తుందని ఒక 'వర్గం' అడ్డుకునే ప్రయత్నం చేసింది. కీపాడ్ గెరిల్లా అనే స్వయం భుజకీర్తితో ఇమ్రాన్‌ఖాన్ అనే వ్యక్తి ఈ మేరకు ట్వీట్ చేశాడు కూడా. కాబట్టి ఆ వర్గం ఏదో అర్థమవుతూనే ఉంది. ఇక హిందూ అనే ఇంగ్లిష్ దినపత్రిక అయితే విద్యార్థులే (అంటే మొత్తం విద్యార్థులన్న అర్థం వచ్చేలా) ఈ ఆలయం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ప్రాంగణం బయట ఉన్న పరిపాలనా భవనం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారని రాసింది. ఇంతకీ వాస్తవం ఏమిటి? ఆ ప్రాంగణంలో ఇటీవలి కాలం వరకు ఒక ఆలయం ఉండేది. కారణాలేవో తెలియదు కానీ, నగరపాలక సంస్థ అధికారులు కూల్చేశారు. ఇప్పుడు మరొక చోటికి ఆలయాన్ని తరలించే పని మాత్రమే మొదలయిందని అధికారులు చెప్పారు. దీనిని విద్యార్థులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం అని కూడా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ★

## ఇదే రకం జిహాద్?



ఉత్తర ప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో సెప్టెంబర్ 9న ఈ ఉదంతం జరిగింది. అంతకు రెండు రోజుల క్రితం అక్కడి ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో సంగీత అనే గర్భిణి పురుటి నెప్పులతో చేరింది. ఆమె నిగోహి పోలీస్ స్టేషన్ పరిధిలోని త్రిలోక్‌పూర్ గ్రామవాసి. చేరిన రోజే ఒక ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఆసుపత్రి యజమాని డాక్టర్ అశోక్ రాథోడ్ బేరానికి దిగాడు. నీకు ఇప్పటికే ఐదుగురు కూతుళ్లు ఉన్నారు. పుట్టింది మళ్లీ ఆడపిల్ల. కాబట్టి ఆరో ఆడపిల్లను సాకడం నీ వల్ల కాదు. పైగా ఆసుపత్రి ఖర్చులు కూడా చెల్లించే స్థితిలో లేవు కాబట్టి ఈ శిశువును ఇచ్చేస్తున్నాను అని చెప్పాడు. డాక్టర్ అప్పగించగా, ఒక జంట తీసుకుంది. శిశువును తీసుకున్న ఈ జంట ముస్లింలు. ఇక్కడే గొడవ మొదలయింది. వెంటనే విశ్వహిందూ పరిషత్ రంగంలోకి దిగింది. హిందువుల హక్కుల నాయకుడు రాజేశ్ అవస్థి కూడా వచ్చారు. గొడవ పెద్దదయింది. దీనితో ఆ ముస్లిం జంట ఆడ శిశువును వెనక్కి ఇచ్చేసింది. అదనపు పోలీసు సూపరింటెండెంట్ సంజయ్ కుమార్ ఈ వివరాలు చెప్పారు. పోలీసులు ఒక ప్రత్యేక బృందాన్ని ఆ ఆసుపత్రికి పంపారు. అప్పటికే అశోక్ రాథోడ్ పరారయ్యాడు. ఆసుపత్రికి పోలీసులు తాళం వేశారు. ★

# మహా హంతకుడి సమాధికి అలంకారం

**మార్చి 12, 1993... గుర్తుందా? 'మిలీనియంలో ఎక్కడా కనిపించనంత దారుణం' చోటు చేసుకున్న రోజు అది. ఇప్పుడు ముంబై అని పిలుస్తున్న బొంబాయిలో జరిగింది. ఆ ఒక్క రోజే 12 వరస బాంబు పేలుళ్లు జరిగాయి. 257 మంది అమాయకులు ప్రాణాలు విడిచారు. 700 నుంచి 1400 మంది వరకు గాయపడ్డారు. ఇదంతా దావూద్ ఇబ్రహీం అనే అండర్ వరల్డ్ డాన్ డీ కంపెనీ నిర్వాకం. ఆ కేసులోనే యాకూబ్ మెమన్ అనే నేరగాడికి ఉరిశిక్ష పడింది. జూలై 30, 2015న ఇతడిని నాగపూర్ కేంద్ర కారాగారంలో ఉరి తీశారు కూడా. దావూద్ ముఠాలోని వాడు యాకూబ్ మెమన్, టైగర్ మెమన్ అనే వాడితో కలసి ఈ ఘోరకలిని సృష్టించాడు. కేసు చాలాకాలం పాటు అగమ్య గోచరంగా ఉండిపోయింది. ఇందుకు కారణం శరద్ పవార్ ఇచ్చిన ఒక తప్పుడు ప్రకటన అని చెబుతారు.**

అదంతా ఒకటి. ఇప్పుడు యాకూబ్ మెమన్ అనేవాడి సమాధికి హఠాత్తుగా అలంకరణలు చేయడం ఒకటి. ఈ రెండో అంశమే దేశాన్ని క్షోభ పెడుతున్నది. ఈ అంశం హఠాత్తుగా తెర మీదకు వచ్చింది. సెప్టెంబర్ 8వ తేదీన మహారాష్ట్ర బీజేపీ శాఖ ఒక నరహంతకుడి సమాధికి అలంకరణలు చేసిన విషయాన్ని బయటపెట్టింది. పాకిస్తాన్ అండతో, దావూద్ పథకంతో, ముస్లిం మతోన్మాదం తలకెక్కిన ఈ మహా హంతకుడి సమాధికి అలంకారాలు చేసే అవకాశం ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే, ఆయన ప్రభుత్వానికి కొమ్ము కాసిన ఎన్‌సీపీ నేత శరద్ పవార్, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ జాతికి క్షమాపణలు చెప్పాలని బీజేపీ కోరుతోంది.

ఉరిశిక్ష పడిన యాకూబ్ మెమన్ సమాధిని పాలరాతి పలకలతో తాపడం చేయించారు. పూలు పెట్టి, ఎల్ఇడి దీపాలు కూడా అమర్చారు. ఆ సమాధిని ఒక మజార్ (గుమ్మటం)గా మార్చాలన్న ఆలోచనతోనే ఇవన్నీ జరిగాయని, అప్పుడు మహా వికాస్ ఆగాడి అధికారంలో ఉన్నదని బీజేపీ ఆరోపిస్తున్నది. ఉద్ధవ్ ఠాక్రే నాయకత్వంలో శివసేన ప్రభుత్వం ఉండగా ఇదంతా జరిగిందంటే వాళ్ల దేశభక్తి ఏపాటిది? ముంబై మీద వారికి ఉన్న ప్రేమ ఎలాంటిది అంటూ బీజేపీ సహజంగానే ప్రశ్నలు కురిపించింది. ఆదరాబాదరా పోలీసులు రంగ ప్రవేశం చేసి బడి రాత్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆ దీపాలంకరణను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఇంతకీ పాలరాతి పలకల అంకరణ కొన్నేళ్ల క్రితమే జరిగింది. ఆ సమాధి ఉన్న చోట ఒక చెట్టు కూలడంతో, దానిని ఆసరా చేసుకుని పాలరాళ్లు పరిపించారు. ఇందుకు శ్మశానవాటిక ట్రస్టీలు అనుమతి ఇచ్చిన మాట నిజమేననీ, అలా చేయకపోతే సమాధి కింద ఉన్న ఎముకలు బయట పడతాయని పోలీసులు వివరణ ఇవ్వడం విశేషం.




అసలు సంగతేమిటిని ఆరా తీస్తే–దక్షిణ ముంబైలో ఉన్న బడా ఖబర్‌స్తాన్‌లో యాకూబ్ సమాధిని అలంకరించకుంటే చావు తప్పదంటూ 2019, 2020లలో ఏఆర్ మెమన్ లేదా రవూఫ్ మెమన్ లేదా మర్చంట్ బెదిరించాడని ఆ శ్మశానవాటిక మాజీ ట్రస్టీలు చెప్పారు. తాజాగా దానిని విద్యుత్ దీప తోరణాలతో అలంకరించారు. ఈ ఏఆర్ మెమన్ యాకూబ్ మెమన్ కుటుంబీకుడే. ఇతడు మహా వికాస్ అగాడి ప్రభుత్వ మంత్రులతో కలసి ఉన్న ఫొటోలను రిపబ్లిక్ టీవీ చానల్ బయట పెట్టింది. అందులో ప్రధానంగా కనిపిస్తున్నవాడు నవాబ్ మాలిక్. ఇతడు ఎన్‌సీపీ సభ్యుడు. పైగా ఇతడి శాఖ మైనారిటీ వ్యవహారాలు. మరొక మంత్రి అస్లామ్ షేక్ (కాంగ్రెస్)తోను మెమన్ కుటుంబీకుల ఫొటోలు ఉన్నాయి. బడా ఖబర్‌స్తాన్‌లో మెమన్ కుటుంబీకులకు ప్రత్యేక స్థలం కేటాయించి ఉంచకపోతే చావు తప్పదని అతడు హెచ్చరించాడని మాజీ ట్రస్టీలు జజీల్ నవరంగే, పర్వేజ్ సర్కారే చెప్పారు. యాకూబ్ చనిపోయినా, టైగర్ మెమన్ బతికే ఉన్నట్లు గుర్తుంచుకోవాలని కూడా అతడు బెదిరించాడు. తమ కుటుంబానికి శాశ్వతంగా స్థలం కేటాయిస్తున్నట్టు ఒక ప్రకటన కూడా చేయాలని మర్చంట్ ఆదేశించినా, ఆ ఇద్దరు ట్రస్టీలు అందుకు ఒప్పుకోలేదు. పైగా మర్చంట్ నుంచి తమకు బెదిరింపులు వచ్చాయని జనవరి 6, 2020న ఆ ఇద్దరు ట్రస్టీలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంతయినా అండర్‌వరల్డ్ మనుషులు కదా! వెంటనే మర్చంట్ మరొక చోట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బడా ఖబర్‌స్తాన్‌లో స్థలం కేటాయిస్తామని, అందుకు రూ. 3 లక్షలు ఇవ్వాలని అడిగారని దాని సారాంశం.

ఒక కరడుగట్టిన మతోన్మాదికి, నేరగాడికి, రక్త పిపాసికి సుప్రీంకోర్టు ఉరిశిక్ష వేసింది. కానీ శివసేన అనే పార్టీ కాంగ్రెస్, ఎన్‌సీపీలతో కలిశాక అతడి సమాధికి అలంకరణలు చేయడానికి అవకాశం ఇచ్చింది. ఈ మహా హంతకుడి కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలు ఎంత ఘోషిస్తాయో తెలియదు గానీ, ఇదంతా చూస్తున్న దేశం మాత్రం తీవ్రంగా క్షోభిస్తున్నది. శివసేన వ్యవస్థాపకుడు బాల్ ఠాక్రే ఆత్మ మాత్రం నిస్సందేహంగా ఆక్రోశిస్తుంది. శివసేన అనే హిందుత్వ పార్టీ చివరికి అధికారం కోసం దేశద్రోహులను అంటకాగే, హిందూ వ్యతిరేకులకు అండగా నిలిచే కాంగ్రెస్, ఎన్‌సీపీలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ★

# మన కోహినూర్ మాటేమిటి?

బ్రిటిష్ సింహాసనంతో ఆమె అనుబంధం ఏడు దశాబ్దాలు. ఆమె రెండో ఎలిజబెత్ (ఏప్రిల్ 21,1926–సెప్టెంబర్ 8,2022). రవి అస్తమించని అన్న కీర్తి ఉన్న బ్రిటిష్ సామ్రాజ్యం ఒక్కొక్కటిగా వలస రాజ్యాలను వదిలిన తరువాత ఆమె రాణిగా పట్టాభిషిక్తురాలయ్యారు. కానీ రెండవ ప్రపంచ యుద్ధానంతర ఘట్టాలకు ఆమె ప్రత్యక్ష సాక్షి. రెండవ ప్రపంచ యుద్ధం ఇంగ్లండ్‌ను సాధారణ దేశంగా మార్చివేసింది. అమెరికా, రష్యా అగ్ర రాజ్యాలయ్యాయి. ప్రచ్ఛన్నయుద్ధంలో ప్రపంచం మునిగిపోయింది. బ్రిటన్ అమెరికా వెనక నడవవలసి వచ్చింది. 1950 దశకం నుంచి 1990 వరకు సాగిన ఆ ప్రచ్ఛన్నయుద్ధానికి ఎలిజబెత్ ప్రత్యక్ష సాక్షి. అదే ఆమె ఘనత.



రాణి ఎలిజబెత్



కొత్త రాజు చార్లెస్

ఇంగ్లండ్ రాజధాని లండన్‌లో పుట్టిన ఎలిజబెత్ పూర్తి పేరు ఎలిజబెత్ అలెగ్జాండ్రా మేరీ. ఆరో జార్జి, రాణి ఎలిజబెత్‌ల తొలి సంతానం. రెండో ప్రపంచ యుద్ధంలో అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేశారు. రెండు ప్రపంచ యుద్ధాలలో కూడా ఆనాటి రాచ కుటుంబీకులు, కులీనులు కూడా సైనికులకు పరోక్షంగా సేవలు అందించారు. నవంబర్ 20,1947న గ్రీస్–డెన్మార్క్ రాకుమారుడు ఫిలిప్‌తో ఆమె వివాహం జరిగింది. 6 ఫిబ్రవరి, 1952న ఆమె బ్రిటిష్ రాణిగా పదవిని అలంకరించారు. వారి పెద్ద కుమారుడు చార్లెస్ ఇప్పుడు మూడవ జార్జి పేరుతో పట్టాభిషిక్తులయ్యారు. రాజు లేదా రాణి మరణించిన 24 గంటలలోనే ఈ ప్రక్రియ పూర్తి చేయడం అక్కడి సంప్రదాయం. వేసవి విరామం కోసం స్కాట్లాండ్‌లోని బల్మోరల్ కోటకు వచ్చిన రాణి అక్కడే తుది శ్వాస విడిచారు. బ్రిటన్ కొత్త ప్రధాని లిజ్ ట్రస్‌ను నియమించిన కొద్ది గంటలలోనే ఆమె మరణించారు. రాణి భర్త ఫిలిప్ కొద్దికాలం క్రితమే కన్నుమూశారు.

భారత్‌తో ఎలిజబెత్‌కు ప్రత్యేక అనుబంధం ఉందని చెబుతారు. దాదాపు రెండు వందల సంవత్సరాలు తాము పాలించిన భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తరువాతనే ఎలిజబెత్ రాణి అయ్యారు. 1961,1983,1997 సంవత్సరాలలో ఎలిజబెత్ భారత్‌లో పర్యటించారు. అయితే భారత 50వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఆమె భర్తతో సహా వచ్చినప్పుడు జలియన్‌వాలా బాగ్‌ను సందర్శించి, స్మారక స్తూపం ఎదుట మృతులకు నివాళి ఘటించారు. ఆ దుర్ఘటన అత్యంత బాధాకరమని మాత్రం వ్యాఖ్యానించారు.

రాచకుటుంబంపై ఎన్నో వివాదాలను ఆమె ఎదుర్కొన్నారు. ఆ వివాదాలు ఇప్పటికీ ఉన్నాయి. ఎలిజబెత్ చెల్లెలు మొదలు కుమారులు, కోడళ్లు అంతా వివాదాలలో ఉన్నవారే. ఆఖరికి ఎలిజబెత్ మూలాల మీద కూడా ప్రశ్నలు వచ్చాయి. అలాగే కొత్త రాజు మూడో జార్జి రహస్యంగా ఇస్లాం స్వీకరించాడన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

ఎలిజబెత్ మరణం తరువాత అయినా భారత్ నుంచి దోచుకు వెళ్లిన సొత్తును, అపురూప కళాఖండాలను తిరిగి అప్పగించాలన్న నినాదం ఊపందుకుంటుందన్న అభిప్రాయం వినిపిస్తున్నది. కోహినూర్ వజ్రం భారత్‌లో అది కూడా మన కృష్ణాతీరంలో దొరికిన సంగతి తెలిసిందే. దీనినే బ్రిటిష్ రాణి కిరీటంలో పొదిగారు. ఇప్పుడు ఈ కిరీటం చార్లెస్ భార్య కామిల్లా శిరస్సుకు చేరుతుంది. ప్రపంచంలోనే అత్యంత విలువైన వస్తువులలో ఒకటి కోహినూర్‌ను భారత్‌కు తిరిగి అప్పగించడానికి ఎలాంటి చట్టబద్ధమైన నిబంధనలు లేకపోయినా, భారత ప్రభుత్వం దానిని తిరిగి దేశానికి తేవాలన్న తలంపులో ఉంది. మహారాజా దులీప్ సింగ్ ఈ వజ్రాన్ని ఇంగ్లండ్‌కు ఇచ్చాడు. కాంగ్రెస్ లోక్‌సభ సభ్యుడు శశి థరూర్ కూడా తన పుస్తకం యాన్ ఇరా ఆఫ్ డార్క్‌నెస్‌లో బ్రిటన్ కొన్ని చర్యలు తీసుకోవాలని, అందులో ఒకటి దోచుకున్న దానిని తిరిగి ఇవ్వడమని అభిప్రాయపడ్డారు. రాణికి ఈ వజ్రాన్ని దులీప్ సింగ్ బాల్యంలో ఇచ్చిన సంగతిని కూడా గుర్తు చేశారు.

కోహినూర్ వజ్రం గుంటూరు దగ్గర ఖనిజ నిక్షేపాలను తవ్వుతుండగా బయటపడింది. ఇది కాకతీయుల కాలంలో జరిగింది. 1310లో కాకతీయులపై దాడి తరువాత అల్లా ఉద్దీన్ ఖిల్జీ ఆ వజ్రాన్ని తన సొంతం చేసుకున్నాడని అంటారు. 1526 నాటి తొలి పానిపట్టు యుద్ధం తరువాత ఇది బాబర్ వశమైంది. ఆయన జీవిత చరిత్ర బాబర్‌నామాలో ఈ వజ్రం ప్రస్తావన కూడా ఉంది. తరువాత షాజహాన్ ఈ వజ్రాన్ని నెమలి సింహాసనంలో పొదిగించాడు. ఇది ఎర్రకోటలోని దివాన్ ఇ ఖాస్‌లో ఉండేది. 1732లో నాదిర్షా దండయాత్రకు వచ్చినప్పుడు సంపదతో పాటు ఈ వజ్రాన్ని కూడా పట్టుకెళ్లాడు. నాదిర్షాను అతడి అంగ రక్షకులే హత్య చేసిన తరువాత కోహినూర్ అహ్మద్ షా అబ్దాలి దురానీ వశమైంది. 1813లో రంజిత్ సింగ్ చేతికి చిక్కింది. పంజాబ్‌రాజ్యాన్ని ఈస్టిండియా కంపెనీ ఆక్రమించిన తరువాత ఈ వజ్రం దులీప్ సింగ్ చేజారింది. ఆఖరికి 1849లో విక్టోరియా మహారాణికి స్వాధీనమైంది. 1851లో ఇంగ్లండ్‌లోని హైడ్‌పార్క్‌లో ఏర్పాటయిన ఒక ప్రదర్శనలో ఈ వజ్రాన్ని పెట్టినప్పుడు జనం వెల్లువెత్తారు. ★

# కార్టూన్ కళ వర్ధిల్లాలి!





'ఇంకా సంతకాలు కావాలంటే కొంచెం సేపు వేచి ఉండు' ఇంత చిన్న వ్యాఖ్య. అది కూడా స్నానం చేసే నీళ్ల తొట్టి నుంచే సంతకం చేసిన కాగితాలు తెరకు అవతల ఉన్న వ్యక్తికి అందిస్తూ అంటారు. ఆ నీళ్ల తొట్టిలో ఉన్నవారు  ఎవరో కాదు, నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్. అత్యవసర పరిస్థితి (1975) కమ్ముకొస్తున్న వేళ అబూ అబ్రహాం అనే గొప్ప కార్టూనిస్ట్ అందించిన కార్టూన్ ఇది. అత్యవసర పరిస్థితి భారత సామాజిక, రాజకీయ ఆత్మను ఛిద్రం చేసిన సంగతి మొదట తెలిస్తే, ఈ కార్టూన్ లోతుపాతులు తెలుస్తాయి. అది కార్టూన్ లక్షణం. రాజకీయ వ్యంగ్య చిత్రం, లేదా ఎడిటోరియల్ కార్టూన్ బలమైన మాధ్యమ ప్రక్రియ. అరపేజీ వ్యాసం, లేదా పేజీ వార్త వ్యక్తీకరించలేని లోతైన భావనను మూడు కాలాల కార్టూన్ వ్యక్తీకరిస్తుందని అంటారు నండూరి రామమోహనరావు.

వ్యంగ్య చిత్రానికి ఉన్న శక్తి అపరిమితమైనది. ఇప్పుడు దిన పత్రికలలో ఎడమవైపు కింది భాగంలో పాకెట్ కార్టూన్లు మాత్రం కనిపిస్తున్నాయి. కొద్దికాలం క్రితం వరకు మూడు కాలాల కార్టూన్లు, మొదటి పేజీని అలంకరించి ఉండేవి. కార్టూన్ చిన్నదైనా పెద్దదైనా.. ఏదైనా కావచ్చు. కొందరు కన్నెర్ర చేస్తారు. తప్పదు. ఒక్కొక్కసారి కాలాన్ని బట్టి కూడా అలాంటి కార్టూన్‌ను సృష్టించిన వాడి శిరస్సు మీద నాయకులు మోజు పడే అవకాశం కూడా ఉంది. తన మీద వరస పెట్టి వస్తున్న కార్టూన్‌లను చూసి ఆ కార్టూనిస్టు తల కావాలని అడిగాడు హిట్లర్. నాజీజం అనే రైలింజన్ కొలిమిలోకి జర్మనేతరులు, యూదుల సమూహాలను బొగ్గు మాదిరిగా పార పెట్టి విసిరివేస్తున్నట్టు చిత్రించిన కార్టూన్ హిట్లర్ ఆగ్రహానికి కారణాలైన వాటిలో ఒకటి. కార్టూన్ రాజకీయాలకే పరిమితం కాదు. సామాజిక జీవనం, సాంస్కృతిక జీవనం, ప్రజా జీవనంలో వస్తున్న వక్రధోరణులను వెక్కిరించగలుగుతుంది. కార్టూన్ లక్ష్యమే అది. ఏ సమాజమైనా పూర్తిగా ధ్వంసం కాకుండా ఉండాలంటే తనను తాను ఆత్మవిమర్శ చేసుకునే తత్త్వం కలిగి ఉండాలి. వ్యంగ్య రచనలు, వ్యంగ్య చిత్రాలు అందుకు దోహదం చేస్తాయి. ఇంతటి ప్రాధాన్యం కలిగి ఉంది కార్టూన్. కార్టూన్ కళకు విశ్వవ్యాప్తంగా ఉన్న ఆదరణకు, గౌరవానికి నిదర్శనంగా మే 5వ తేదీని అంతర్జాతీయ కార్టూనిస్టుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

కానీ విషాదం ఏమిటంటే, మన దినపత్రికలు, వార, మాస పత్రికల నుంచి రాజకీయ వ్యంగ్య చిత్రాలు దాదాపు, దాదాపు ఏమిటి పూర్తిగా కనుమరుగైపోయాయి అని ది టెలిగ్రాఫ్‌కు రాసిన ఒక వ్యాసంలో మంజుల్ అనే ప్రముఖ కార్టూనిస్ట్ వ్యాఖ్యానించారు. పుణే విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్టూన్ ప్రదర్శన కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ వచ్చిన సందర్భంగా రాసిన వ్యాసంలో అన్నమాటలివి. ఆయనతో విభేదించడానికి పెద్దగా అవకాశాలు లేవు మరి. కానీ గుర్తించవలసిన పెద్ద వాస్తవం ఒకటి ఉంది. ప్రజాస్వామ్యం సజీవంగా ఉన్నదీ అనడానికి నిదర్శనం పత్రికలలో కనిపించే కార్టూన్లే. మరి, మనది ప్రజాస్వామిక దేశం. కార్టూన్లు సమకాలీన సమాజాన్ని చిత్రించడమే కాదు, అందులోని వక్రతను కొంటె రేఖలతో ఆవిష్కరిస్తాయని సందీప్ అధ్వార్యు అనే మరొక కార్టూనిస్ట్ చెప్పారు. ఇంతకీ ఒక మంచి రాజకీయ వ్యంగ్య చిత్రకారుడికి ఉండవలసిన లక్షణం ఏమిటి? ఒక మంచి కార్టూన్ ఎలా వస్తుంది? ఇందుకు మొదట కావలసినది రాజకీయాల మీద మంచి అవగాహన. దానికి సమపాళ్లలో హాస్య చతురత. రాజకీయాల మీద బాగా దృష్టి పెడితే హాస్య చతురత దానికదే వస్తుందంటే అది వేరే విషయం. దీనితో పాటు అదుపుతో కూడిన వ్యంగ్యాన్ని చిందించే నేర్పు కూడా కావాలి. ఒక కార్టూనిస్టుకి కేవలం రాజకీయ స్పృహ ఉండి, హాస్య చతురత, వ్యంగ్యం లేకుంటే కాస్త ప్రమాదమే. చిత్రకళలో నేర్పు ఉంటే కార్టూనింగ్‌కు శోభ చేకూరుతుంది. అలా అని చిత్రకళలో నేర్పు ఉండి, హాస్య చతురత వ్యంగ్యం లేని కార్టూన్



## ప్రథమ బహుమతి పొందిన కార్టూన్




## ద్వితీయ బహుమతి




## తృతీయ బహుమతి




ప్రజలను నవ్వించలేదు. పైగా కార్టూనిస్టును ఏడిపించే సందర్భం దాపురించే అవకాశం కూడా ఉంది.

నిజం చెప్పాలంటే ప్రపంచ వ్యాప్తంగానే రాజకీయ వ్యంగ్య చిత్రాలకు కాలం చెల్లిపోతున్న తీరు కనిపిస్తున్నదని చాలామంది ఆవేదన పడుతున్నారు. ఒకప్పుడు కార్టూనింగ్ పట్ల ఎంతో అభిరుచి కనపరచిన ఇంగ్లండ్‌లో రెండో ప్రపంచ యుద్ధం తరువాత అది మెల్లగా పతనం కావడం మొదలైంది. ఫలితమే 'పంచ్', 'టిట్‌బిట్' వంటి పత్రికల మూత. భారత్‌లో కూడా అత్యవసర పరిస్థితి పుణ్యమా అని 1975లో పంచ్ తరహాలోనే నడిచిన కార్టూన్ల పత్రిక 'శంకర్స్ వీక్లీ' ప్రచురణ నిలిచిపోయింది.

పంచ్, ఫన్, పాల్ మాన్ గజెట్ వంటి బ్రిటిష్ కార్టూన్ పత్రికలే భారతదేశంలో రాజకీయ కార్టూన్లకి ప్రేరణ అని ఒప్పుకోవచ్చు. అసలు పత్రికలనే మనం ఇంగ్లండ్ నుంచి తెచ్చుకున్నాం. కానీ వ్యంగ్య చిత్ర అభిరుచినీ, కళనీ విదేశాల నుంచి తెచ్చుకున్నా దానిని భారతీయమైన శైలిలోకి తేవడంలో మనవారు మిక్కిలి విజయం సాధించారు. 'పంచ్' 1841లో అక్కడ ప్రారంభమైంది. మన దేశంలో 1850లో బెంగాల్ హర్కారు, ఇండియా గజెట్ పత్రికలు కార్టూన్లకు చోటు కల్పించాయి. కాబట్టి మన కార్టూన్ చరిత్ర కూడా చిన్నదేమీ కాదు. ఢిల్లీ స్కెచ్ బుక్ కూడా భారతీయమైన కార్టూన్‌లతో 1850–57 మధ్య అలరారింది. ఇవన్నీ ఇంగ్లిష్ పత్రికలు, ఇంగ్లిష్ వాళ్లే స్థాపించుకున్న పత్రికలని మరచిపోరాదు. భారతీయ భాషా పత్రికలలో తొలిసారి కార్టూన్ దర్శనం చేయించింది బెంగాల్ వారి 'అమృత్ బజార్ పత్రిక'.

మరీ తొలితరం కార్టూనిస్టుల సంగతి ఏమో కానీ, ఆ తరువాతి తరం మాత్రం కార్టూన్ కళను సుసంపన్నం చేసింది. శంకర్ పిళ్లై అందులో అగ్రగణ్యులు. ఎందుకంటే ఎడిటోరియల్ కార్టూన్ అంటే, రాజకీయ వ్యంగ్య చిత్రానికి ఆయన అంకురార్పణ చేశారు. ఖ్యాతి తెచ్చారు. అబూ అబ్రహాం, రంగ, కుట్టి, లచ్చె, విజయన్ ఇందులోకి వస్తారు. తరువాత వచ్చిన తరం తమ ముందుతరం ప్రతిభకు మెరుగులు పెట్టింది. ఆర్‌కె లక్ష్మణ్ అందులో ఒకరు. ఇంకా మారియో మరిండా, అజిత్ నైనన్, జీజే యశుదాసన్, సుధీర్ ధర్, ఈయూ ఉన్ని, పీకేఎస్ కుట్టి, ఓవీ విజయన్, రాజిందర్ పురి, జి. అరవిందన్, పీకే మంత్రి, బాల్ ఠాక్రే, బీవీ రమణమూర్తి, మయా కామత్, కాక్ వీళ్లంతా మన కార్టూన్ కళకి వన్నె



ఫలితాల వివరాలు పక్క పేజీలో..

తెచ్చారు. వీరంతా ప్రధానంగా రాజకీయ వ్యంగ్య చిత్రకారులే. పెద్ద పెద్ద పత్రికలలో పని చేసిన వారే. కానీ రాజకీయేతర కార్టూన్లకు పరిమితమైన వారికి ఇంత ఖ్యాతి రాలేదు. బహుశా బలమైన వివాదాలు చుట్టుముట్టడానికి రాజకీయ వ్యంగ్య చిత్రకారులకు ఉన్న అవకాశం వీరికి లేకపోవడమే అందుకు ఒక కారణమని అనుకోవచ్చునేమో! తెలుగు నాట తలిశెట్టి రామారావు, బాపు, పాపా, శ్రీధర్, జయదేవ్, సరసీ వంటి వారి కృషి మరువలేనిది.

కార్టూనిస్టులతో వేగడం కష్టమని దాదాపు అన్ని పత్రికలు నాడు ఏదో ఒక క్షణంలో భావించాయంటే అతిశయోక్తి కాదు. కానీ కొన్ని పత్రికలు కార్టూనిస్టు కారణంగా ఖ్యాతిగాంచాయన్న మాట కూడా యదార్థం. కేశవ్ శంకర్ పిళ్లై 'హిందూస్తాన్ టైమ్స్' పత్రికలో కార్టూనిస్టు ఉద్యోగానికి రాజీనామా ఇచ్చారు. తరువాత ఎప్పుడో గాంధీజీని కలుసుకున్నారు. అప్పుడు గాంధీజీ అడిగారట, 'హిందూస్తాన్ టైమ్స్ కారణంగా నువ్వు ప్రసిద్ధుడవయ్యావా? లేకపోతే నీ కారణంగా హిందుస్తాన్ టైమ్స్ ప్రసిద్ధమయిందా?' అని.

అయితే కుట్టీ అనే కార్టూనిస్టు అంటారు, 'నిజమే, హిందుస్తాన్ టైమ్స్ అంత ప్రసిద్ధి చెందడానికి కారణం శంకర్' అని. అలాగే నాటి నేతలలో రాజకీయ వ్యంగ్య చిత్రాల పట్ల ఒక గౌరవం కనిపించే మాట నిజం. శంకర్ పిళ్లైతో ఒకసారి నెహ్రూ అన్నారట. నన్ను కూడా ఉపేక్షించనక్కరలేదు. నన్ను కూడా కార్టూనించు అని. ఇలాంటి కోరిక నాడు చాలామంది నేతలకు ఉండేది. శంకర్ వేల కార్టూన్లు వేశారు. అందులో నాలుగు వేల కార్టూన్లలో నెహ్రూ కనిపిస్తారు. కానీ ఆయన కుమార్తె ఇందిర హయాంలో పత్రికలు స్వతంత్ర భారతదేశంలో మొదటిసారి స్వేచ్ఛను కోల్పోయాయి. అంతకుముందు వరకు అవి అనుభవించిన రాజకీయ స్వేచ్ఛ తరువాత సాధ్యం కాలేదు కూడా. కారణాలు అనేకం.

దానిని సాధ్యం చేయవలసిన అవసరం ఇప్పుడు మరింత పెరిగింది. కార్టూనిస్టులకు స్వేచ్ఛను ఇవ్వవలసిన సమయం వచ్చింది. ప్రతి పత్రిక ఇందుకు సిద్ధం కావాలి. రాజకీయ నాయకులు కూడా తమను కార్టూనించే అవకాశం వారికి ఇవ్వాలి. కానీ ఇవాళ్టి చాలామంది రాజకీయ నేతలలో, ప్రధానంగా ప్రాంతీయ పార్టీల వారిలో ఈ అభిరుచి మృగ్యం. దాని వలన జరిగే నష్టాన్ని వారు గుర్తిస్తే మంచిది. అలాగే కార్టూనిస్టులు కూడా తమ బాధ్యత, ప్రతిభల ఆధారంగా అందుకు తగిన వాతావరణాన్ని సృష్టించుకోవాలి. కార్టూన్ కళ ఇవాళ్టి అవసరం. మారిన పరిస్థితులలో అన్ని వ్యవస్థలు తమలో తాము కుమిలిపోతున్నాయి. ఆ లోపాలను చతురతతో చూపించి, ఆ బాధ నుంచి నవ్వుకుంటూనే అవి బయటపడవేసే అవకాశం కార్టూన్‌కి ఉంది అది నిరూపించాలి. నిజానికి ఇప్పుడున్న వాతావరణం కార్టూన్ కళకు పెద్ద వనరు. ఎటొచ్చీ దానిని కార్టూనిస్టులు ఉపయోగించుకుంటే కన్నెర్ర చేయకుండా స్వాగతించే సహృదయత అందరికీ ఉండాలి. ★

**జొన్నలగడ్డ లక్ష్మీనారాయణ ఆర్థిక సహకారంతో**
**జాగృతి నిర్వహించిన - 2022**

## కార్టూన్ పోటీ ఫలితాలు

1. **మొదటి బహుమతి రూ.5000 - పైడి శ్రీనివాస్, వరంగల్**
2. **రెండవ బహుమతి రూ.3000 - గోపాలకృష్ణ, హైదరాబాద్**
3. **మూడవ బహుమతి రూ.2000 - కృష్ణ, హైదరాబాద్**

### ప్రోత్సాహక బహుమతి రూ.500 పొందినవి

1. వడ్డేపల్లి వెంకటేశ్
2. ఓంప్రకాశ్ నారాయణ్
3. ఎస్వీ రమణ
4. వి. బాలకృష్ణ
5. తోపల్లి ఆనంద్
6. సుధాకర్
7. బీవీఎస్
8. జె. శేఖర్‌బాబు

### సాధారణ ప్రచురణకు ఎంపికైనవి

1. పుష్ప
2. భాను
3. డి. శంకర్
4. సంతోష్ కొటం
5. శర్మ
6. సౌమ్య
7. క్రిప్
8. ఎన్. ధీరజ

సి ని మా

**అరుణ**

ఇటీవల సినిమా నిర్మాతలు బడ్జెట్ అపరిమితంగా పెరిగిపోతున్న కారణంగా స్వీయ నిర్ణయంతో నెల రోజుల పాటు షూటింగ్స్‌ను ఆపేశారు. అందులో ఓ ప్రధాన కారణం హీరో హీరోయిన్లతో పాటు క్యారెక్టర్ ఆర్టిస్టుల వ్యక్తిగత సిబ్బంది ఖర్చులను సైతం నిర్మాతలే భరించాల్సి రావడం. దాదాపు ఐదు దశాబ్దాల క్రితమే ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు కృష్ణంరాజు. ఓ కథానాయకుడిగా తన వ్యక్తిగత సిబ్బందికే కాదు తన కారుకు పెట్రోల్ పోయించడానికి సిద్ధపడిన నిర్మాతలను వారించారు. 'నాకు రెమ్యూనరేషన్ చెల్లిస్తున్న మీరు నా సిబ్బందికి డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదు. వారి అవసరాలు తీర్చడం నా బాధ్యత' అంటూ నిక్కచ్చిగా చెప్పేశారు. అందుకే ఆయన చిత్రసీమలో రారాజుగా పేరు తెచ్చుకున్నారు. కృష్ణంరాజు బాటలోనే తోటి నటీనటులు, నిర్మాతలు నడిచి ఉంటే.. ఇవాళ సినిమా రంగానికి ఇలాంటి పరిస్థితి దాపురించేది కాదు. రాజకీయ రంగం విషయానికి వస్తే కాంగ్రెస్ పార్టీ తరపున 1992లో నర్సాపురం నుండి పోటీ చేసి ఓడిపోయిన ఆయన ఆరేళ్ల తర్వాత భారతీయ జనతాపార్టీ నుండి కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గంలో నిలబడి జయకేతనం ఎగరేశారు.
ఆ తర్వాత యేడాదే వచ్చిన మధ్యంతర ఎన్నికలలో నర్సాపురం నుండి పార్లమెంట్‌కు పోటీ చేయాల్సి వచ్చింది. కాకినాడ ప్రజలు సజల నేత్రాలతో వీడ్కోలు ఇవ్వగా, నర్సాపురం జనాలు హర్షాతిరేకంతో స్వాగతం పలికారు. ఈసారి ఆయన నర్సాపురం నుండి విజయం అందుకుని కేంద్రమంత్రిగానూ సేవలు అందించి ప్రజాబంధుగా పేరు పొందారు.



# సినీ రారాజు... ప్రజాబంధు కృష్ణంరాజు

మొగల్తూరులో ఉన్నత కుటుంబంలో జన్మించిన కృష్ణంరాజు జీవితం తిరిగిన మలుపులను తలుచుకుంటే ఓ పెద్ద సినిమా కథే తలపుకొస్తుంది. కుటుంబానికి సమాజంలో ఉన్న గౌరవం కారణంగా తెలియని వయసులో తలకెక్కిన పొగరును దించుకుని, ఆ స్థానంలో స్వాభిమానాన్ని, స్వయంకృషిని నింపుకుని, ధీరోదాత్తుడిగా ఎదిగిన వ్యక్తి కృష్ణంరాజు. ప్రాథమిక విద్యాభ్యాస సమయంలో అడుగులు తడబడినా, ఆ పైన హైదరాబాద్ బద్రుకా కాలేజీ నుండి డిగ్రీ పట్టాను అందుకుని రకరకాల వ్యాపారాలు చేశారు. కొంతకాలం ఆంధ్రరత్న పత్రికలో పాత్రికేయాన్ని చేపట్టారు. ఫోటోస్టూడియో నెలకొల్పారు. వాటితో సంతృప్తి పడలేక సినిమా నిర్మాణం కోసం చెన్నయ్ చేరి, అక్కడ నాటకాలు వేసి సినీ ప్రముఖుల మెప్పు పొంది చివరకు 1966లో ప్రత్యగాత్మ తెరకెక్కించిన 'చిలకా గోరింక'తో హీరో అయ్యారు కృష్ణంరాజు. తొలి చిత్ర పరాజయంతో కెరీర్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మారిపోయింది. నిర్మాత దూండీ ప్రోత్సాహంతో 'నేనంటే నేనే'లో స్టైలిష్ విలన్‌గా నటించి తన కంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. అక్కడ నుండి పలు చిత్రాలలో వైవిధ్యమైన ప్రతినాయకుడి పాత్రలు పోషించి మెప్పించారు. 'ఇంటి దొంగలు' చిత్రంతో హీరోగా మరోసారి ప్రయత్నించి ఈసారి విజయాన్ని అందుకున్నారు. అక్కడ నుండి కృష్ణంరాజు తిరుగులేని నటుడిగా చిత్రసీమలో నిలిచిపోయారు.

తెలుగు సినిమా రంగంలోని అగ్ర కథానాయకులంతా సొంత బ్యానర్స్‌లో చిత్రాలు నిర్మిస్తున్న సమయమది. కృష్ణంరాజు సైతం అందుకు సై అనేశారు. తన కోసం కాకుండా ఉత్తమ కథా చిత్రాలను నిర్మించాలని భావిస్తున్న తన స్నేహితులకు చేదోడు వాదోడుగా ఉండాలనే ఆయన మొదట నిర్మాతగా మారారు. అలా చేగొండి హరి రామ జోగయ్య, చలసాని గోపితో కలిసి 'కృష్ణవేణి' సినిమా నిర్మించారు. అది మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. హైదరాబాద్ శాంతి థియేటర్‌లో జరిగిన శత దినోత్సవ సభకు చెన్నయ్ నుండి ఎన్టీ రామారావు దంపతులు ఈ వేడుకకు హాజరు కావడం విశేషం. ఆ తర్వాత నిర్మించిన 'అమరదీపం' సినిమా నటుడిగా కృష్ణంరాజును మరో మెట్టు పైకి తీసుకెళ్లింది. అదే సంవత్సరం ప్రారంభించిన నంది అవార్డులలోని ఉత్తమ నటుడు కేటగిరికి కృష్ణంరాజు ఎంపికయ్యారు. ఆ రకంగా ఉత్తమ నటుడిగా తొలి నందిని అందుకున్న వ్యక్తిగా కృష్ణంరాజు పేరు రికార్డులలో చేరిపోయింది. సొంత బ్యానర్‌లో వైవిధ్యమైన చిత్రాలనే కాదు భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించారు. ఆయన నిర్మించిన 'బొబ్బిలి బ్రహ్మన్న' ఆ యేడాది బ్లాక్ బస్టర్ మూవీగా నిలిచిపోయింది. ఇదే సినిమాను హిందీలోనూ పునర్ నిర్మించారు కృష్ణంరాజు.

'రంగూన్ రౌడీ, కటకటాల రుద్రయ్య, శివమెత్తిన సత్యం' వంటి చిత్రాలలో ఫెరోషియస్ హీరోగా నటించి 'రెబల్ స్టార్' అనిపించుకున్న ఆయన, 'మనవూరి పాండవులు, సీతారాములు, త్రిశూలం, గువ్వల జంట' వంటి చిత్రాలలో సాత్వికాభినయం కనబరిచారు. అదే సమయంలో 'భక్త కన్నప్ప'లో కరుణరసాన్ని అత్యద్భుతంగా పండించారు. ఐదున్నర దశాబ్దాల సినీ ప్రయాణంలో పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక చిత్రాలలో నటుడిగా తనదైన ముద్రను వేశారు. వివిధ కారణాలతో కొంతకాలం నటనకు దూరంగా ఉన్నా ఆ మధ్య 'ఎవడే సుబ్రహ్మణ్యం'లోనూ, ఈ యేడాది విడుదలైన 'రాధేశ్యామ్'లోనూ అతిథి పాత్రల్లో మెరిశారు. వయోభారాన్ని లెక్కచేయకుండా నిర్మాతగా భిన్నమైన చిత్రాలను నిర్మించాలనే కోరిక మాత్రం నెరవేరలేదు. నట జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ, రాజకీయ రంగంలోనూ ఎదురైన ఆటుపోటులను గుండె నిబ్బరంతో ఎదుర్కొన్న ధీశాలి కృష్ణంరాజు. నిజానికి ఆయన పట్టుకున్నదల్లా బంగారం కాలేదు. వ్యాపార రంగంలోనూ లాభనష్టాలను చవిచూశారు. గోపీకృష్ణ గ్రానైట్స్‌ను సమర్థవంతంగా నిర్వహించలేకపోయారు. కానీ ఎప్పుడూ, ఎక్కడా రాజీ పడకుండా ముందుకు సాగడం అలవర్చుకున్న కృష్ణంరాజు ఓ రారాజుగానే చిత్రసీమ నుండి, నిజజీవితం నుండి 83 సంవత్సరాల వయసులో 2022 సెప్టెంబర్ 11న నిష్క్రమించారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# బాల జాగృతి

## తెలుసుకుందాం

# జీడికంటి సీతారామచంద్రస్వామి ఆలయం



తెలంగాణలోని జనగామ జిల్లా, లింగాల ఘన్‌పూర్ మండలం, జీడికల్ గ్రామంలో ఈ ఆలయం ఉంది. శ్రీరాముడి వీరత్వానికి ప్రతీకగా, రెండో భద్రాద్రిగా పేరొందిన ఈ ఆలయం త్రేతాయుగం నాటిదని చెబుతారు. ఈ ఆలయం వద్ద జీడిగుండం, పాలగుండం అనే రెండు కోనేర్లు ఉన్నాయి. వీటిలో స్నానం చేస్తే పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ప్రతి ఏటా శ్రీరామనవమితో పాటు, కార్తికమాసం పునర్వసు నక్షత్రంలో సీతారాముల కల్యాణం నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. అందుకే కార్తికమాసంలో వచ్చే పౌర్ణమికి జీడికల్ పున్నమిగా పేరొచ్చిందని చెబుతారు.

## కథ | పిసినారితనంతో తిప్పలు!

ఒక ఊరిలో రాజమ్మ, రంగయ్య అనే భార్యాభర్తలుండేవారు.

ఇద్దరూ మహా పిసినారులు. సంపాదించిన డబ్బును దాచుకోవడమే తప్ప ఖర్చు చేయాలంటే గిలగిల్లాడి పోయేవారు.

ముఖ్యంగా ఇంటికి చుట్టాలు (బంధువులు) రావడం ఆ దంపతులకు అస్సలు నచ్చేది కాదు.

'చుట్టాలు ఎందుకు దండగ. ఊరికే వచ్చి తినిపోతారు' అని విసుక్కునేవాళ్లు.

ఒకరోజు రంగయ్య వాకిట్లో చెట్లకు నీళ్లు పెడుతుండగా దూరం నుంచి తన బంధువులు చేతుల్లో సంచులతో రావడం గమనించాడు.

'అమ్మో! బంధువులు వస్తే కొంప గుల్లయిపోతుంది' అని గబగబా లోపలికి పరుగెత్తి 'ఇదుగో! నిన్నే.. మా చుట్టాలు వస్తున్నారు. వాళ్లు ఇక్కడ ఉండకుండా చెయ్యాలంటే ఏదో ఒక ఉపాయం ఆలోచించాలి' అన్నాడు.

రాజమ్మ 'అయితే ఏం చేద్దాం?' అని ప్రశ్నించగా 'నీకు అనారోగ్యం చేసినట్లు నటించు' అని చెప్పాడు రంగయ్య.

చుట్టాలు వాకిట్లోకి వచ్చేటప్పటికి రాజమ్మ కిందపడి దొర్లుతూ 'అమ్మో! కడుపునొప్పి..." అంటూ గిలగిల్లాడసాగింది. 'నేనేం చెయ్యనే! వైద్యుడిని పిలుచుకొద్దామంటే చేతిలో చిల్లిగవ్వలేదు' అంటున్నాడు రంగయ్య.

చుట్టాలు ఇది విని 'పాపం వీళ్లు కష్టంలో ఉన్నట్టున్నారు' అనుకుని వెనుదిరిగి వెళ్లిపోయారు.

తమ ఎత్తుగడ ఫలించినందుకు రాజమ్మ, రంగయ్య పొంగిపోయారు.

అప్పటి నుంచి భర్త తరఫు బంధువులు

## పద్యము

**అల్పుడెపుడుఁబల్కు నాడంబరముగాను**
**సజ్జనుండు బల్కు చల్లగాను**
**కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?**
**విశ్వదాభిరామ, వినుర వేమ**

**భావం :** తక్కువ బుద్ధి గలవాడు ఎప్పుడూ గొప్పలు చెప్పుచుండును. మంచి బుద్ధి గలవాడు తగినంత మాత్రమునే మాటలాడును. కంచు మ్రోగినంత పెద్దగా బంగారం మ్రోగదు కదా! అని భావం.

## సూక్తిరత్నాలు

'కృషితో నాస్తి దుర్భిక్షం'

**'కృషితో నాస్తి దుర్భిక్షం జపతో నాస్తి పాతకః ।**
**మౌనేన కలహోనాస్తి నాస్తి జాగరత భయం ॥**

**భావం:** కష్టపడితే కరవు ఉండదు. జపం చేస్తే పాత కాలు తొలగిపోతాయి. మౌనంగా ఉంటే కలహాలు రావు. జాగరూకతతో (అప్రమత్తంగా) వ్యవహరిస్తే భయం ఉండదు. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అంటే కేవలం సేద్యానికి సంబంధించినది కాదు. ఏ రంగం లోని వారైనా శ్రద్ధపెడితే ఫలితం ఉంటుందని భావం.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఆగ్రా | మూసీ |
| అహ్మదాబాద్ | కృష్ణా |
| అయోధ్య | యమున |
| హైదరాబాద్ | సరయు |
| విజయవాడ | సబర్మతి |

జవాబులు : ఆగ్రా–యమున; అహ్మదాబాద్–సబర్మతి; అయోధ్య–సరయు; హైదరాబాద్–మూసీ; విజయవాడ–కృష్ణా

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### యార్లగడ్డ వెంకన్న చౌదరి (1911-1986)



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. ప్రకాశం జిల్లా కారంచేడు గ్రామంలో జన్మించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించారు. వెంకన్న చౌదరి మహాదాత. పలు పాఠశాలలకు, కళాశాలలకు భూరి విరాళాలిచ్చారు. తిరుపతి, తిరుత్తణి, శ్రీశైలం వంటి దేవస్థానాల్లో కాటేజీలు, సత్రాలు నిర్మించారు. గుంటూరు జిల్లా మంగళగిరి వద్ద నెలకొల్పిన క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌కు రూ. 30 లక్షలు విరాళమిచ్చారు. మద్రాసులోని ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కి అధ్యక్షునిగా కూడా పనిచేశారు.

## జనరల్ నాలెడ్జ్

1. ఇటీవల బ్రిటన్ ప్రధానిగా ఎవరు ఎన్నికయ్యారు?
2. ఆక్సిజన్ కనుగొన్న శాస్త్రవేత్త పేరు?
3. భారతదేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు ఏది?

సమాధానాలు : 1. లిజ్ ట్రస్; 2. ప్రీస్ట్లీ; 3. వందేభారత్ ఎక్స్‌ప్రెస్.



వస్తే భార్య, భార్య తరపు బంధువులు వస్తే భర్త అనారోగ్యం ఉన్నట్లు నటించే వాళ్లు.

వాళ్ల ఒక్కగానొక్క కూతురును చూసుకోవడానికి పెళ్లి వాళ్లు వచ్చి ఊర్లో వాళ్లను విచారించగా 'ఏమిటో పాపం! పిల్ల మంచిదే. అమ్మాయి తల్లిదండ్రులకు ఎప్పుడూ అనారోగ్యమే' అని చెప్పారు. దాంతో ఆ సంబంధం మాకొద్దు అని పెళ్లి వాళ్లు వెళ్లిపోయారు.

విషయం తెలిసి రంగయ్య, రాజమ్మలు పశ్చాత్తాపం చెందారు. అప్పటి నుంచి తమ డబ్బును దానధర్మాలకు, బంధువులు వస్తే మర్యాదలకు వెచ్చించసాగారు. ★

## మెదడుకు మేత

పచ్చపచ్చని తోటలో,
ఎర్రఎర్రని
సిపాయిలు?

జవాబు : మిరపకాయలు.

## మంచిమాట

**ఇతరుల కంటే మెరుగ్గా ఉండాలనుకోవడమే కాదు, ఎప్పుడూ నీ కంటే నువ్వు మెరుగ్గా ఉండటానికి ప్రయత్నించాలి!**



# వారఫలాలు

19-25 సెప్టెంబర్ 2022



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఇంతకాలం పడిన శ్రమ కొలిక్కి వస్తుంది. ఉద్యోగ, విద్యావకాశాలు దక్కుతాయి. రావలసిన సొమ్ము అందుతుంది. దీర్ఘకాలిక రుణాలు తీరతాయి. ఆరోగ్యపరంగా చికాకులు తొలగుతాయి. ఉద్యోగులకు విశేష గుర్తింపు లభిస్తుంది. పారిశ్రామిక వేత్తలకు సంతోషకరమైన సమాచారం. కళాకారులు, రచయితలు గుర్తింపు పొందుతారు. 22, 23 తేదీల్లో స్నేహితులతో వివాదాలు. శ్రమాధిక్యం. గణపతిని పూజించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువుల నుంచి ఒత్తిడులు తప్పవు. వ్యాపారులు ఆచితూచి ముందుకు సాగడం మంచిది. ఉద్యోగస్తులకు విధుల్లో అవాంతరాలు ఎదురైనా అధిగమిస్తారు. పారిశ్రామిక, వైద్యరంగాల వారికి విదేశీ పర్యటనలు వాయిదా. రచయితలు, కళాకారులకు శ్రమాధిక్యం. 21, 22 తేదీల్లో శుభవర్తమానాలు. ధన, వస్తులాభాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

పట్టింది బంగారమే అన్నట్లుంటుంది. కార్యజయం. నిరుద్యోగులు, విద్యార్థుల యత్నాలు సఫలం. వాహనాలు, ఇళ్ల కొనుగోలు కలిసివస్తాయి. బాకీలు సైతం వసూలవుతాయి. కుటుంబంలో శుభకార్యాల నిర్వహణ. కొన్ని రుగ్మతలు తీరతాయి. ఉద్యోగులకు విధి నిర్వహణలో అవాంతరాలు తొలగుతాయి. 24,25 తేదీల్లో దూరప్రయాణాలు. మానసిక అశాంతి. లక్ష్మీ స్తోత్రం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

వాహనాలు కొంటారు. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. అప్పులు తీరతాయి. ఆకస్మిక ధనలబ్ధి. శారీరక రుగ్మతలు చాలావరకూ తీరతాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులు బాధ్యతలు సకాలంలో పూర్తి చేసి ప్రశంసలు అందుకుంటారు. కళాకారులకు నూతన అవకాశాలు. రచయితలు, పరిశోధకులకు విజయాలు. 19,20 తేదీలలో ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. శివపంచాక్షరి పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

విద్యార్థుల ఆశలు ఫలించే సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. రుణబాధల నుంచి కొంత విముక్తి లభిస్తుంది. ఆరోగ్య సమస్యల నుంచి గట్టెక్కుతారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో పైస్థాయి నుంచి ప్రశంసలు అందుతాయి. రాజకీయ వేత్తలకు విశేష ప్రజాదరణ. రచయితలు, సాంకేతిక నిపుణులకు అనుకూలం. 23, 24 తేదీల్లో వృథా ఖర్చులు. హనుమాన్ చాలీసా పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఇంతకాలం ఎదుర్కొన్న సమస్యలు తీరతాయి. గృహం, వాహనాలు కొంటారు. శుభకార్యాలు నిర్వహిస్తారు. కొద్దిపాటి రుగ్మతలు బాధించినా ఉపశమనం పొందుతారు. సహోద్యోగులతో ఆనందంగా గడుపుతారు. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు విదేశీ పర్యటనలు ఉంటాయి. కళాకారులకు సన్మాన యోగం. 22,23 తేదీల్లో బంధువిరోధాలు. దూర ప్రయాణాలు. శివాష్టకం పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఆస్తులపై అగ్రిమెంట్లు చేసుకుంటారు. రావలసిన డబ్బు అందుతుంది. అప్పులు తీరతాయి. అనారోగ్యం, ఔషధసేవనం. వ్యాపారాల విస్తరణలో ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగులు అదనపు విధులు సమర్థవంతంగా నిర్వహిస్తారు. కళాకారులు, రాజకీయవేత్తలకు గుర్తింపు. రచయితలు, క్రీడాకారులకు పురస్కారాలు. 20,21 తేదీల్లో బంధువిరోధాలు. అనారోగ్యం. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఇళ్లు, వాహనాలు సమకూర్చుకుంటారు. విద్యార్థులు ప్రతిభను చాటుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉండి అప్పులు తీరతాయి. వ్యాపారులకు క్రమేపీ అనుకూల పరిస్థితులు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఆటంకాలు తొలగుతాయి. పారిశ్రామిక వర్గాలకు విదేశీ యానం. సాంకేతిక నిపుణులు విదేశీ పర్యటనలు. 22, 23 తేదీలలో అనారోగ్యం. ఆకస్మిక ప్రయాణాలు. దేవీఖడ్గమాల పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

శుభవార్తా శ్రవణం. మీ ఆశయాలు, లక్ష్యాలు సాధిస్తారు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత. వాహనాలు, భూముల కొనుగోలులో ప్రతిబంధకాలు తొలగుతాయి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు! రాజకీయ వర్గాలకు నూతనోత్సాహం. రచయితలు, పరిశోధకులు అందరిలోనూ ప్రత్యేకతను నిలుపుకుంటారు. 23,24 తేదీలలో వృథా ఖర్చులు. నవగ్రహ స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కొత్త ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. మీ ఆశయాలు నెరవేరే సమయం. కుటుంబంలో శుభ కార్యాలపై సంప్రదింపులు. వ్యాపారులకు కొత్త పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు విధి నిర్వహణలో చికాకులు తొలగి, ముందుకు సాగుతారు. కళాకారులకు సన్మానాలు. పరిశోధకులు, క్రీడాకారులకు అరుదైన పురస్కారాలు. 23,24 తేదీలలో వివాదాలు. సుబ్రహ్మణ్యేశ్వరుని పూజించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

యత్నకార్యసిద్ధి. ఆదాయం పెరిగి సంతృప్తినిస్తుంది. దీర్ఘకాలిక రుణబాధలు తొలగుతాయి. నిరుద్యోగులకు ఉద్యోగయోగం. సంఘంలో విశేష గౌరవం పొందుతారు. వాహనయోగం. వ్యాపారులకు లాభాలు. రాజకీయ వర్గాలకు పదవీయోగం. క్రీడాకారులు, సాంకేతిక నిపుణులకు విశేష గుర్తింపు దక్కుతుంది. 24, 25 తేదీల్లో ఖర్చులు. శారీరక రుగ్మతలు. లక్ష్మీస్తుతి మంచిది.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

కష్టానికి తగిన ఫలితం పొందుతారు. ఆర్థిక ఇబ్బందులు తీరి ఊరట చెందుతారు. కుటుంబంలో మీ మాటంటే శిలాశాసనంగా ఉంటుంది. ఎంతటి వారినైనా వాక్పటిమతో ఆకట్టుకుంటారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు అరుదైన అవకాశాలు. క్రీడాకారులు నైపుణ్యాన్ని చాటుకుంటారు. 20, 21 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక అశాంతి. విష్ణుసహస్రనామ పారాయణం పఠించండి. ★

# పదరసం-384

## ఆధారాలు

**అడ్డం**

1. చివరకు మిగిలేది రచయిత (4)
3. ముత్యాలసరాలు సృష్టికర్త (4)
6. అమృతం (2)
8. తిన్న ఇంటివి ఇవి లెక్కపెట్టే వారుంటారు (3)
9. మృదువు, సమక్షము (3)
11. యవనిక (2)
12. హైదరాబాద్ నగరంలో ఓ ప్రసిద్ధ ఆసుపత్రి ఆద్యంతాలు కాని (4)
13. కాకుల సముదాయం (2)
14. నిరంతర వర్షము (3)
16. యుద్ధం (2)
19. పార్వతి (2)
21. నవనవోన్మేషశాలిని ఇది (3)
22. ముండ్ల మండ (2)
24. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం క్లుప్తంగా (2)
25. ఊరు (2)
26. నాలుక (3)
27. అటుగా నిన్నటి రోజున జరిగినది అని! (3)
29. అధికాసక్తి, చాపల్యము (2)
31. వదనము ఆద్యంతాలు (2)
32. వీణా విద్వాంసులు ఈమని... (5)

**నిలువు :**

1. మంగళ వారము తర్వాత (5)
2. నిజానికి ఎవరికీ ఎవరూ దేనికే ఇది కారుట! (5)
4. రచయిత చేసేది (3)
5. శివుని చేతిలో వాద్యం (4)
7. చలనచిత్రరంగంలో నందమూరి వలనే ఈ వంశస్థులూ ప్రముఖులు (4)
10. అంగడి (3)
15. సులువుగా తెలుసుకోగలిగినది గ్రాంధికంగా (6)
16. లక్ష్మి (2)
17. ముఖ్యము కాని, తక్కువైన (4)
18. బురద (2)
20. ఒయ్యారము, ఎటైనా శృంగార చేష్ట (3)
23. తన్మయము, పరాధీనము (4)
28. స్తోత్రము (2)
30. మేడికోల, ఓ దిక్కు చివరకు లేదు (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 | | 2 | | ✠ | 3 | 4 | | 5 |
| 6 | | ✠ | | ✠ | 7 | ✠ | | ✠ | |
| ✠ | 8 | | | ✠ | | ✠ | 9 | 10 | |
| 11 | | ✠ | 12 | | | | ✠ | 13 | |
| ✠ | 14 | 15 | | ✠ | | ✠ | 16 | | ✠ |
| 17 | ✠ | | ✠ | 18 | ✠ | 19 | | ✠ | 20 |
| 21 | | | ✠ | 22 | 23 | ✠ | ✠ | 24 | |
| | ✠ | 25 | | ✠ | 26 | | | ✠ | |
| 27 | 28 | | ✠ | 29 | | ✠ | ✠ | 30 | ✠ |
| ✠ | 31 | | ✠ | ✠ | 32 | | | | |

**పదరసం – 384**

పేరు : ......................................................................................

చిరునామా:.....................................................................................

......................................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 అక్టోబర్ 03 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 380 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 చి | రం | 2 జీ | వి | ✠ | 3 టం | 4 గు | టూ | 5 రి |
| 6 గో | రు | ✠ | వ | ✠ | 7 సూ | ✠ | రిం | ✠ | వ |
| ✠ | 8 జ | వ | స | ✠ | ర్యా | ✠ | 9 చి | 10 మ | ట |
| 11 ము | ల్లు | ✠ | 12 గీ | టు | రా | యి | ✠ | 13 సా | లా |
| ✠ | 14 లు | 15 చిం | త | ✠ | వృ | ✠ | 16 కో | లా | ✠ |
| 17 సా | ✠ | తా | ✠ | 18 అ | ✠ | 19 నా | తి | ✠ | 20 ఆ |
| 21 మె | హం | టీ | ✠ | 22 హి | 23 మం | ✠ | ✠ | 24 నీ | రు |
| త | ✠ | 25 క్షి | తి | ✠ | 26 ద | వ | డ | ✠ | త్ర |
| 27 లు | 28 వా | తు | ✠ | 29 ఆ | హా | ✠ | ✠ | 30 వం | ✠ |
| ✠ | 31 ఛీ | లు | మ | ✠ | 32 సం | జీ | వ | దే | వ్ |

**విజేతలు:** పి.రాజేశ్వర్‌రావు, ఎం.విజయలక్ష్మి, జి.ఆనంద్–హైదరాబాద్, బి.అలివేల, వి.రామలింగాచారి–యాదాద్రి, వి.పద్మారంగనాథ్–నిజామాబాద్, సి.హెచ్.అన్విత–జగిత్యాల, బి.రాజేశ్వర్, సి.హెచ్.దేవలక్ష్మి–నిర్మల్, కె.అల్లీరాణి–చిత్తూరు, వై.సోమేశ్వరరావు–శ్రీకాకుళం, టి.ఎస్.ఆర్.ఆంజనేయులు–కోనసీమ, ఎ.శాంతి ప్రభాకర్–తణుకు, వి.ఉమామహేశ్వరశర్మ–అనంతపురం, ఎస్.రాజు–కర్నూలు, డి.స్వాతి–విజయవాడ, జి.ఆదినారాయణరెడ్డి–కడప, డా॥బి.ధన్వంతరి–మచిలీపట్నం, ఎన్.సుభాష్‌చంద్రబోస్, కె.సత్యనారాయణ–విశాఖపట్నం, టి.రామలింగయ్య–ఒంగోలు, కె.ఎన్.స్వామి–భువనేశ్వర్.

**విజేత: బి.రాజేశ్వర్-నిర్మల్**


తెలంగాణ విమోచన దినోత్సవ
(సెప్టెంబర్ 17)
&
గౌ॥ ప్రధాని నరేంద్ర మోదీ గారికి
72వ జన్మదిన
(సెప్టెంబర్ 17)
శుభాకాంక్షలు
డి.కె. అరుణ
భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు, తెలంగాణ.


తెలంగాణ విమోచన దినోత్సవ
(సెప్టెంబర్ 17)
&
గౌ॥ ప్రధాని నరేంద్ర మోదీ గారికి
72వ జన్మదిన
(సెప్టెంబర్ 17)
శుభాకాంక్షలు
రేవూరి ప్రకాశ్ రెడ్డి
మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర భాజపా నాయకులు, వరంగల్, తెలంగాణ.



జై శ్రీరాం
జై తెలంగాణా
ముఖ్య అతిథి
శ్రీ సునీల్ బన్సాల్ గారు
జాతీయ బిజెపి ప్రధాన కార్యదర్శి
నియంతృత్వ, అవినీతి, కుటుంబ పాలన విముక్తి కోసం
ప్రజా సంగ్రామ యాత్ర
4వ విడత ప్రారంభం
రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రజాస్వామ్యక పాలనపై
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ, శ్రీ బండి సంజయ్ కుమార్ చేస్తున్న పోరాటం
ఆటంకాలను అధిగమిస్తూ, సవాళ్ళను ధీటుగా ఎదుర్కొంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, భరోసా కల్పిస్తూ,
విరామం ఎరుగక చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్ర మూడు విడతలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని
నాలుగవ విడత పాదయాత్ర కుత్బుల్లాపూర్ నుండి మొదలై ఎల్బీనగర్ దాకా 10 రోజుల పాటు సాగుతుంది.
4
నాలుగవ విడత
కాషాయ దళపతి అడుగులో అడుగేద్దాం... బిజెపిని బలపరుద్దాం.
భారత్ మాతాకీ జై

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 74 Issue : 47

# G. PULLA REDDY
## DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

**MEHDIPATNAM,** HYDERABAD - 28

**Ph : 23513154**

**English Medium** Estd 1994 **Co-Education**

**(A College Striving for Excellence in Quality Education)**

## COURSES OFFERED

**B.Sc** (M.S.Cs) (M.P.Cs) (M.E.Cs)

**B.B.A**

**B.Com** (Computers Applications) (General)

**M.Sc** (Mathematics) (Physics)

**WE HAVE :** ✦ Well Equipped Labs & Library ✦ Qualified & Experienced Faculty ✦ Well Furnished Classrooms ✦ Campus Placements

**For Details contact office between *10.00 A.M. & 5.00 P.M***

**PRINCIPAL**